रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221 [Price Rs. 5.00 Paise.
రిజిస్ట్రీ సంఖ్య డి - 221 మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది


| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १३ मार्च, १९९५ / २२ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 2 | New Delhi | Monday | 13th March, 1995 / 22nd Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 13 మార్చి, 1995 / 22 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |


## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Stamp Act, 1899 (Act 2 of 1899); (2) The Revenue Recovery Act, 1890, (Act 1 of 1890); (3) The All India Services Act, 1951 (Act 61 of 1951) and (4) The Press Council Act, 1978 (Act 37 of 1978) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :---

(1) ది ఇండియన్ స్టాంప్ యాక్టు, 1899 (1899లోని 2వ చట్టము); (2) ది రివెన్యూ రికవరీ యాక్టు, 1890 (1890లోని 1వ చట్టము); (3) ది ఆల్ ఇండియా సర్వీసెస్ యాక్టు, 1951 (1951లోని 61వ చట్టము) మరియు (4) ది ప్రెస్ కౌన్సిల్ యాక్టు, 1978 (1978లోని 37వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత స్టాంపు చట్టము, 1899

(1899 లోని 2వ చట్టము)

(27, జనవరి 1899)

స్టాంపులకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకైన చట్టము.

స్టాంపులకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది.

## అధ్యాయము - I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును భారత స్టాంపు చట్టము, 1899 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ, మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

అయితే, సంవిధానము యొక్క ఏడవ అనుసూచిలోని సూచి I యొక్క 91వ నమోదులో నిర్దిష్టపరచిన దస్తావేజుల విషయమున స్టాంపు సుంకము రేట్లకు సంబంధించినట్టి ఈ చట్టపు నిబంధనల మేరకు తప్ప ఇది, 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము (జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా) భాగము "బీ" రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములకు వర్తించదు;

(3) ఇది 1899 జూలై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో విషయగతమైన, లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(1) "బ్యాంకరు" అను పదపరిధియందు ఏదేని బ్యాంకు మరియు బ్యాంకరుగా వ్యవహరించు ఎవరేని వ్యక్తి చేరియుండును. బ్యాంకరు.

(2) "వినిమయ పత్రము" అనగా పరక్రామ్య పత్రముల చట్టము, 1881 ద్వారా నిర్వచించినట్లు వినిమయ పత్రము అని అర్థము; ఈ పదపరిధియందు, హుండీ, మరియు ఎవరేని వ్యక్తికి - అతనిని అందు పేర్కొనినను, పేర్కొనకున్నను - ఏదేని పైకమును ఎవరేని వ్యక్తి నుండి చెల్లింపు పొందుటకు లేక ఏదేని పైకము చెల్లింపునకై ఎవరేని ఇతర వ్యక్తిపై వ్రాయుటకు హక్కు కలిగించు లేక హక్కు కలిగించునదిగా తాత్పర్యమగు ఏదేని ఇతర దస్తావేజు కూడ చేరియుండును; వినిమయపత్రము. 1881 లోని 26.

(3) "అడిగిన వెంటనే చెల్లించవలసిన వినిమయ పత్రము" అను పదబంధ పరిధిలో ఈ క్రిందివి చేరియుండును:- అడిగిన వెంటనే చెల్లించవలసిన వినిమయపత్రము.

(ఏ) వినిమయ పత్రము ద్వారా గాని ప్రామిసరీ నోటు ద్వారా గాని ఏదేని పైకమును చెల్లించుటకైన లేక ఏదేని పైకమును తీర్చుటకు ఏదేని

వినిమయపత్రమును గాని ప్రామిసరీ నోటును గాని ఇచ్చివేయుటకైన, లేక లభ్య మగునదైనను లభ్యముకానిదైనను ఏదేని ప్రత్యేక నిధి నుండి, లేక ఏదేని షరతును నిర్వర్తించిన మీదట గాని నిర్వర్తించకుండిన మీదటగాని లేక ఏదైన అనిశ్చిత సంఘటన జరిగిన మీదట గాని జరగకుండిన మీదట గాని ఏదేని పైకమును చెల్లించుటకైన ఆదేశము;

(బి) ఏదైన పైకమును ప్రతి వారము, ప్రతి మాసము లేక తెలిపిన ఏదేని ఇతర కాలావధిలో చెల్లించుటకైన ఆదేశము; మరియు

(సి) పరపతి పత్రము, అనగా, పత్రము ఎవరికి చెల్లించవలసినట్లు వ్రాయబడినదో ఆ వ్యక్తికి పరపతి ఇచ్చుటకు ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ప్రాధికారము నొసగు పత్రము.

వహనపత్రము.

(4) "వహనపత్రము" అను పదపరిధిలో "పారగామి వహనపత్రము" చేరి యుండును కాని మేటు రసీదు చేరియుండదు.

బాండు.

(5) "బాండు" అను పదపరిధిలో ఈ క్రిందివి చేరియుండును, అవేవనగా:

(ఏ) ఏ పత్రము ద్వారా ఒక వ్యక్తి మరొక వ్యక్తికి డబ్బు చెల్లించు బాధ్యతవహించి, ఒక నిర్దిష్ట కార్యమును నిర్వర్తించునెడల, లేక సందర్భానుసారముగ నిర్వర్తించనియెడల తాను వహించిన బాధ్యత తనకు ఉండదను షరతును విధించునో అట్టి ఏదేని పత్రము;

(బి) ఒక సాక్షి సాక్ష్యాంకనము చేసినదియు ఆదేశానుసారము గాని బేరరుకు గాని చెల్లింపరానిదియు అయినట్టి ఏ పత్రము ద్వారా ఒక వ్యక్తి మరొక వ్యక్తికి డబ్బు చెల్లించు బాధ్యతవహించునో ఆ పత్రము; మరియు

(సి) అట్లు సాక్ష్యాంకనము చేసిన ఏ పత్రము ద్వారా ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ధాన్యము లేక ఇతర వ్యవసాయ ఫలసాయమును ఇచ్చుటకు బాధ్యత వహించునో ఆ పత్రము.

విధించదగిన.

(6) "విధించదగిన" అనగా, ఈ చట్టము ప్రారంభమైన తరువాత నిష్పాదించబడిన లేక మొట్టమొదట నిష్పాదించబడిన పత్రమునకు వర్తించినపుడు, ఈ చట్టము క్రింద విధింపదగినదనియు, ఏదేని ఇతర పత్రమునకు వర్తించినపుడు అట్టి పత్రమును నిష్పాదించినపుడు, లేక ఆ పత్రమును అనేక మంది వ్యక్తులు వేరువేరు సమయములలో నిష్పాదించినయెడల మొట్టమొదట నిష్పాదించబడినపుడు భారత దేశములో అమలునందున్న శాసనము క్రింద విధింపదగినదనియు అర్థము;

చెక్కు.

(7) "చెక్కు" అనగా ఒక నిర్దిష్ట బ్యాంకరుపై వ్రాయబడి, అడిగిన వెంటనే చెల్లింపవలసియుండునని గాక అన్యథా చెల్లింపవలసియుండునని వ్యక్తము చేయబడనట్టి వినిమయపత్రము అని అర్థము.

(8) x x x x x x x

కలెక్టరు.

(9) "కలెక్టరు" అనగా--

(ఏ) కలకత్తా, మదరాసు మరియు బొంబాయి పట్టణముల హద్దుల లోపల వరుసగా కలకత్తా, మదరాసు మరియు బొంబాయి యొక్క కలెక్టరు అనియు ఆ హద్దుల వెలుపల జిల్లా కలెక్టరు అనియు అర్థము; మరియు

(బీ) ఈ పదపరిధియందు డిప్యూటీ కమీషనరు, మరియు రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున నియమించు ఎవరేని అధికారి చేరియుండును.

(10) "హస్తాంతరణ పత్రము" అను పదబంధపరిధిలో విక్రయముపై చేయు హస్తాంతరణ పత్రము మరియు స్థిరాస్తియైనను చరాస్తియైనను ఏ పత్రము ద్వారా సజీవ వ్యక్తుల మధ్య అంతరణ చేయబడినదో మరియు అనుసూచి I ద్వారా అందుకై అన్యథా నిర్దిష్టముగా నిబంధన చేయబడలేదో అట్టి ప్రతియొక పత్రము చేరియుండును; హస్తాంతరణ పత్రము.

(11) ఒక పత్రమునకు వర్తించునపుడు "తగురీతి స్టాంపుగల" అనగా ఆ పత్రము సరియైన మొత్తమునకు తక్కువ కాకుండ అంటించిన లేక నిముద్రిత మైన స్టాంపు కలిగియున్నదనియు అట్టి స్టాంపు భారతదేశములో తత్సమయమున అమలునందున్న శాసనానుసారము పెట్టబడినదియు లేక ఉపయోగించబడినదనియు అర్థము. తగురీతి స్టాంపుగల.

(12) పత్రముల సంబంధమున "నిష్పాదిత" మరియు "నిష్పాదన" అనగా "సంతకము చేసిన" మరియు "సంతకము" అని అర్థము. నిష్పాదిత మరియు నిష్పాదన.

(13) "నిముద్రిత స్టాంపు" అను పదపరిధిలో ఈ క్రిందివి చేరి యుండును:- నిముద్రిత స్టాంపు.

(ఏ) సముచిత అధికారిచే పెట్టబడిన మరియు నిముద్రితమైన లేబుళ్ళు, మరియు

(బీ) స్టాంపు కాగితముపై ఉబ్బెత్తుగా అచ్చువేసిన లేక ఉత్కీరణము చేసిన స్టాంపులు;

(13-ఏ) "భారతదేశము" అనగా జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా భారతదేశ రాజ్యక్షేత్రమని అర్థము; భారతదేశము.

(14) "పత్రము" అను పదపరిధిలో ఏదేని హక్కును లేక దాయిత్వమును సృష్టించిన, అంతరణ చేసిన, పరిమితపరిచిన లేక విస్తృతపరచిన, అంతరింపజేసిన లేక రికార్డు చేసిన లేక అట్లు చేసినట్లు తాత్పర్యమగు ప్రతియొక దస్తావేజు చేరి యుండును. పత్రము.

(15) "పంపకపు పత్రము" అనగా ఏ పత్రము ద్వారా ఏదేని ఆస్తి యొక్క తోటి సొంతదారులు అట్టి ఆస్తిని వేరువేరు భాగములుగా విభజించు కొందురో, లేక విభజించుకొనుటకు కరారు చేసికొందురో, ఆ పత్రము అని అర్థము, ఈ పదపరిధియందు, పంపకము చేయుటకు ఎవరేని రెవెన్యూ ప్రాధికారి గాని సివిలు న్యాయస్థానము గాని చేసిన అంతిమ ఉత్తరువు మరియు పంపకము చేయబడవలెనని ఆదేశించుచు ఎవరేని మధ్యవర్తి చేసిన అధినిర్ణయము కూడ చేరి యుండును. పంపకపు పత్రము.

లీజు.

(16) "లీజు" అనగా స్థిరాస్తి లీజు అని అర్థము; ఈ పదపరిధియందు ఈ క్రిందివి కూడ చేరియుండును:-

(ఏ) పట్టా;

(బీ) స్థిరాస్తిని సేద్యము చేయుటకు, ఆక్రమించుకొనుటకు లేక స్థిరాస్తిపైన భాటకము (రెంటు) చెల్లించుటకు లేక ఇచ్చుటకు చేసికొనిన వ్రాత మూలకమైన కబూలియతు లేక లీజు యొక్క ఎదురు-ప్రతికానట్టి ఇతర వచన బంధము;

(సీ) ఏ పత్రము ద్వారా రహదారి పన్నులు అవి ఎంటువంటివైనను లీజు కీయబడినవో అట్టి పత్రము;

(డీ) లీజు కొరకు పెట్టుకొనిన దరఖాస్తుపై ఆ దరఖాస్తును మంజూరు చేసినట్లు తెలుపుటకు ఉద్దేశించిన ఏదైన వ్రాత;

విక్రయ యోగ్య ప్రతిభూతి.

(16-ఏ) "విక్రయ యోగ్య ప్రతిభూతి" అనగా భారతదేశములో గాని యున్నైటెడ్ కింగ్డమ్‌లోగాని ఏదేని స్టాకు మార్కెటులో (షేర్ బజారు) విక్రయించు టకు వేలున్నటువంటి ప్రతిభూతి అని అర్థము;

తాకట్టుపత్రము.

(17) "తాకట్టు పత్రము" అను పదబంధ పరధియందు అప్పుగా ఇచ్చిన లేక ఈయనున్న డబ్బుకు, లేక ప్రస్తుత, లేక భావి ఋణమునకు లేక ఏదేని ఒప్పందపు నిర్వర్తనకు ప్రతిభూతినిచ్చు నిమిత్తము ఏ పత్రము ద్వారా ఒక వ్యక్తి నిర్దిష్ట ఆస్తిపై గాని లేక దాని విషయమున గాని ఏదేని హక్కును మరొక వ్యక్తికి బదిలీ చేయునో లేక మరొక వ్యక్తికి చెందునట్లు ఆ వ్యక్తి పేర సృష్టించునో అట్టి ప్రతియొక పత్రము చేరియుండును;

కాగితము.

(18) "కాగితము" అను పదపరిధియందు ఏదైన పత్రము వ్రాయదగు నకిలీ తోలు లేక తోలు కాగితము లేక ఇతర పదార్థము చేరియుండును.

భీమా పాలసీ.

(19) "భీమా పాలసీ" అను పదబంధపరిధియందు ఈ క్రిందివి చేరి యుండును;

(ఏ) ఏదైన తెలియని లేక అనిశ్చిత సంఘటన వలన కలుగు నష్టము, చెరుపు లేక దాయిత్వమునకుగాను, ఎవరేని వ్యక్తి ఒక వ్యక్తి ప్రీమియమునకు ప్రతిఫలముగా మరొక వ్యక్తికి నష్టపూర్తి చేయుటకు ఏ పత్రము ద్వారా ఒప్పందము చేసికొనునో అట్టి ఏదేని పత్రము;

(బీ) జీవిత భీమా పాలసీ, మరియు దుర్ఘటన, లేక అనారోగ్యమునకు గాను ఎవరేని వ్యక్తిని భీమాచేయు ఏదేని పాలసీ, మరియు ఏదేని ఇతర వ్యక్తిగత మైన భీమా;

సాముదాయిక భీమా పాలసీ.

(19-ఏ) "సాముదాయిక భీమా పాలసీ" అనగా ఏబది కంటె తక్కువ కానంతమందికి, లేక సాధారణముగా గాని ఏదేని ప్రత్యేక కేసులోగాని ఏబదిలోపున కేంద్ర ప్రభుత్వము ఆమోదించు సంఖ్య కంటె తక్కువ కానంతమందికి వర్తించునదై యజమాని లేక సంయుక్తముగా యాజమాని మరియు అతని ఉద్యోగులు చెల్లించిన

ప్రీమియమునకు ప్రతిఫలముగా ఆ ఉద్యోగులందరి లేక ఆ ఉద్యోగమునకు సంబంధించిన పరిస్థితులనుబట్టి నిర్ధారణ చేయబడునట్టి ఏదేని వర్గపు ఉద్యోగుల జీవితములను వైద్య పరీక్షచేసిగాని వైద్య పరీక్ష లేకుండ గాని, యజమాని మినహా ఇతర వ్యక్తుల మేలు కొరకు మాత్రమే, వ్యక్తులను ఒక్కొక్కరిని విడివిడిగా భీమా చేయుటకు వీలులేని ఏదేని పథకము ఆధారముగ చేసిన భీమా మొత్తములకు భీమా చేసికొనుటకు భీమాకర్త ఏ పత్రము ద్వారా ఒప్పందము చేసుకొనునో ఆ పత్రము అని అర్థము;

(20) "సముద్ర భీమా పాలసీ" లేక "సముద్ర పాలసీ"-- సముద్ర భీమా పాలసీ లేక సముద్ర పాలసీ.

(ఏ) అనగా, (సముద్ర నౌకా పరివహనమునకైనద్పైనను లేక దేశీ నౌకా పరివహనమునకైనద్పైనను) ఏదేని ఓడ లేక జలయానముపై లేక ఏదేని ఓడ లేక జలయానము యొక్క మెషినరీపై గల ట్యాకల్ లేక ఫర్నిచరుపై లేక ఏదేని ఓడలో లేక జలయానములోగల ఏదేని రకపు సరుకులపై, వాణిజ్య వస్తువులపై లేక ఆస్తిపై లేక ఏదేని ఓడ లేక జలయానము లోని రవాణా సరుకులపై గాని, ఏదేని ఓడ లేక జలయానము నందు లేక దాని సంబంధమున గల శాసనసమ్మతముగా భీమా చేయదగు ఏదేని ఇతర హితముపై గాని చేయబడిన ఏదేని భీమా అని అర్థము; మరియు

(బీ) ఈ పదపరిధియందు, ఖండము (ఏ) యొక్క అర్థములో ఒక సముద్రముపై కలుగగల ముప్పు మాత్రమే కాక, రవాణా ప్రారంభము నుండి భీమా వర్తించు అంతిమ గమ్యస్థానము చేరువరకు భీమా చేయబడిన రవాణాకు ఆనుషంగికమైన ఏదేని ఇతర ముప్పుతో సహా, ఏదేని రవాణా కొరకైన సరుకుల వాణిజ్య వస్తువుల లేక ఆస్తి యొక్క ఏదేని భీమా చేరియుండును.

ఎవరేని వ్యక్తి సరుకుల రవాణాకై అదనపు ఛార్జిగాగాని అన్యధాగాని చెల్లించిన లేక చెల్లించవలసిన ఏదేని పైకమునకు ప్రతిఫలముగా, ఏదేని ఓడలో గాని జలయానములో గాని ఉన్నపుడు ఏ రకపువైనను సరకుకు, వాణిజ్య వస్తువులకు లేక ఆస్తికి కలుగు ఏదేని ముప్పు వలన జరుగు నష్టమును తానే భరించుటకు కరారు చేసికొనినయెడల లేక అట్టి సరుకులకు, వాణిజ్య వస్తువులకు లేక ఆస్తికి కలుగు ఏదేని ముప్పు, నష్టము లేక చెరుపుకుగాను సొంతదారుకు నష్టపూర్తి చేయుటకు ఒప్పందము చేసుకొనినయెడల, అట్టి కరారును లేక ఒప్పందమును సముద్ర భీమా కొరకైన కాంట్రాక్టుగా భావించవలెను;

(21) "ముక్త్యార్‌నామా" అను పదపరిధియందు (తత్సమయమున అమలునందున్న న్యాయస్థానపు ఫీజుకు సంబంధించిన శాసనము క్రింద ఫీజు విధించబడదగినదై) దానిని నిష్పాదించు వ్యక్తి కొరకును అతని పేరను వ్యవహరించుటకు ఎవరేని నిర్దిష్ట వ్యక్తికి అధికారము నొసగు ఏదేని పత్రము చేరియుండును; ముక్త్యార్‌నామా.

(22) "ప్రామిసరీ నోటు" అనగా పరక్రామ్య పత్రముల చట్టము, 1881 ద్వారా నిర్వచింపబడినట్లు ప్రామిసరీ నోటు అని అర్థము; ప్రామిసరీనోటు. 1881 లోని 26.

ఈ పదపరిధియందు లభ్యమగునదైనను లభ్యము కానిదైనను - ఏదేని ప్రత్యేక నిధి నుండి, లేక ఏదేని షరతును నిర్వర్తించిన మీదట గాని

నిర్వర్తించకుండిన మీదట గాని లేక ఏదైన అనిశ్చిత సంఘటన జరిగిన మీదట గాని జరగకుండిన మీదట గాని ఏదేని ప్రైకమును చెల్లింతునని వాగ్ధానముచేయు నోటు చేరియుండును;

రసీదు. (23) "రసీదు" అను పదపరిధియందు;

(ఏ) ఏదేని డబ్బు, లేక వినిమయపత్రము, చెక్కు, లేక ప్రామిసరీ నోటు ముట్టినట్లు దేని ద్వారా తెలుపడమైనదో, లేక

(బీ) ఏదేని ఋణము తీరుదలగా ఏదేని ఇతర చరాస్తి ముట్టినట్లు దేని ద్వారా తెలుపడమైనదో, లేక

(సీ) ఏదేని ఋణము లేక అధ్యర్థన లేక ఏదేని ఋణము లోని లేక అధ్యర్థనలోని ఏదేని భాగము తీరినట్లు లేక ఉన్మోచన అయినట్లు దేని ద్వారా తెలుపడమైనదో, లేక

(డీ) ఏది అట్లు ముట్టినట్లు సూచించునో లేక ముట్టినట్లు తెలుపునో–

ఎవరేని వ్యక్తి పేరుతో సంతకము చేయబడినదైనను కాకున్నను – అట్టి ఏదేని నోటు, జ్ఞాపన లేక లిఖితము చేరియుండును;

వ్యవస్థాపన (సెటిల్మెంటు) (24) "వ్యవస్థాపన" (సెటిల్మెంటు) అనగా––

(ఏ) వివాహమునకు ప్రతిఫలముగా,

(బీ) వ్యవస్థాపకుని (సెట్లరు) ఆస్తిని అతని కుటుంబములోని వారి మధ్య లేక ఎవరికై ఏర్పాటు చేయగోరునో వారి మధ్య పంపిణీ చేయుటకొరకు, లేక అతనిపై ఆధారపడియున్న ఎవరేని వ్యక్తికి ఏర్పాటు చేయుట కొరకు, లేక

(సీ) ఏదేని మత, లేక ధార్మిక ప్రయోజనము కొరకు,–

వ్రాతమూలకముగా చేసినట్టి స్థిరచరాస్తుల యొక్క మరణశాసనేతర వ్యయనము అని అర్థము; మరియు ఈ పదపరిధియందు అట్టి వ్యయనము చేయుటకు వ్రాతమూలకముగా చేసికొనిన కరారు, మరియు ఏదేని అట్టి వ్యయనము వ్రాత మూలకముగా జరుగనియెడల, ట్రస్టును ప్రఖ్యానించుట ద్వారా గాని అన్యథా గాని అట్టి వ్యయనమును గూర్చిన నిబంధనలను, వ్రాసియుంచు ఏదేని పత్రము చేరియుండును;

సైనికుడు. 1911 లోని 8. (25) "సైనికుడు" అను పదపరిధియుందు ఇండియన్ ఆర్మీ చట్టము, 1911 క్రింద సైన్యములో చేర్చుకొనబడిన నాన్ కమీషన్డు ఆఫీసరు కంటె తక్కువ హోదాగల ఎవరేని వ్యక్తి చేరియుండును.

## అధ్యాయము - 2

## స్టాంపు సుంకములు.

### ఏ. పత్రములు సుంకమునకు గురి అగుటను గురించి

3. ఈ చట్టపు నిబంధనలకును, అనుసూచి I లో గల మినహాయింపులకును లోబడి, ఈ క్రింది పత్రములన్నై ఆ అనుసూచిలో అయా పత్రములకు సరియైన సుంకముగా తెలుపబడిన మొత్తము సుంకము విధింపదగియుండును, అనగా:- సుంకము విధింపదగు పత్రములు.

(ఏ) అంతకుపూర్వము ఏ వ్యక్తియు నిష్పాదించియుండక, 1899 జూలై మొదటి దినమున లేక ఆ దినము తరువాత భారతదేశములో నిష్పాదించియుండి, ఆ అనుసూచిలో పేర్కొనబడిన ప్రతియొక పత్రము;

(బీ) ఆ తేదీనగాని ఆ తేదీ తరువాతగాని భారతదేశము వెలుపల వ్రాయబడి లేక రూపొందించబడి, భారతదేశములో స్వీకరించబడిన లేక చెల్లించబడిన లేక స్వీకరణకై, లేక చెల్లింపునకై సమర్పించబడిన, లేక పృష్ఠాంకనము చేయబడిన, అంతరణ చేయబడిన లేక అన్యధా పరక్రామణము చేయబడి, అడిగిన వెంటనే కాకుండ అన్యధా చెల్లించవలసిన ప్రతియొక వినిమయ పత్రము, లేక ప్రామిసరీ నోటు; మరియు

(సీ) అంతకుపూర్వము ఏ వ్యక్తియు నిష్పాదించక, ఆ దినమున గాని ఆ తరువాత గాని భారతదేశము వెలుపల నిష్పాదించబడినదియు, భారతదేశములో ఉన్నట్టి ఏదేని ఆస్తికి లేక భారతదేశములో చేయబడిన లేక చేయబడవలసిన ఏదేని విషయమునకు లేక పనికి సంబంధించినదైయుండి భారతదేశములో పొందబడినదైనట్టి, ఆ అనుసూచిలో పేర్కొనబడిన (వినిమయ పత్రము, లేక ప్రామిసరీ నోటు మినహా) ప్రతియొక పత్రము;

అయితే, ఈ క్రింది పత్రముల విషయములో ఎట్టి సుంకము విధించరాదు:-

(1) ఏ పత్రము విషయమున విధింపదగు సుంకమును ఈ మినహాయింపు లేకుండినచో ప్రభుత్వము చెల్లించవలసియుండునో ఆ సందర్భములలో, ప్రభుత్వముచే లేక ప్రభుత్వము తరఫున, లేక ప్రభుత్వము పేర నిష్పాదించబడినట్టి ఏదేని పత్రము;

(2) వాణిజ్య నౌకా పరివహన చట్టము, 1894 క్రింద, లేక 1838 లోని 19వ చట్టము క్రింద లేక భారత ఓడల రిజిస్ట్రీకరణ చట్టము, 1841 క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని ఓడ లేక జలయానమును లేక అట్టి ఓడ లేక జలయానము యొక్క లేక దానిలోని ఏదేని భాగమును, హితమును, వాటాను లేక స్వామ్యమును విక్రయించుటకైన, అంతరణ చేయుటకైన, లేక సంపూర్ణముగా గాని తాకట్టు రూపమున గాని అన్యధా గాని ఇతర వ్యయనమునకైన ఏదేని పత్రము. 57 మరియు 58 విక్టో. సీ. 60. 1841 లోని 10.

3ఎ. x x x x x x x x x x x

విక్రయము తాకట్టు, లేక వ్యవస్థాపన (సెటిల్మెంటు)ను గూర్చిన ఒకే వ్యవహారములో ఉపయోగించబడిన అనేక పత్రములు.

4. (1) ఏదేని విక్రయము, తాకట్టు, లేక వ్యవస్థాపన (సెటిల్మెంటు) విషయములో ఆ వ్యవహారమును పూర్తిచేయుటకు అనేక పత్రములు ఉపయోగించ బడినయెడల, ప్రధాన పత్రముపై మాత్రమే, హస్తాంతరణము, తాకట్టు లేక వ్యవస్థాపన (సెటిల్మెంటు) కొరకు అనుసూచి-I లో విహితము చేయబడిన సుంకము మాత్రమే విధించదగియుండును, మరియు ఇతర పత్రములలో ఒక్కొక్క దానిపై ఆ అనుసూచిలో దాని కొరకు ఏదైన సుంకము విహితము చేయబడినచో అట్టి సుంకము నకు బదులు ఒక రూపాయి విధించదగియుండును.

(2) అట్లు ఉపయోగించబడిన పత్రములలో ఏ పత్రమును ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము ప్రధాన పత్రముగా భావించవలెనో పక్షకారులే నిర్ధారణ చేయవచ్చును:

అయితే, అట్లు నిర్ధారణ చేయబడిన పత్రముపై విధించదగిన సుంకము, ఉపయోగింపబడిన సదరు పత్రములలో దేని విషయముననైనను విధించ దగిన అధికతమ సుంకమైయుండును.

అనేకమైన విభిన్న విషయములకు సంబంధించిన పత్రములు.

5. అనేకమైన విభిన్న విషయములను కలిగియున్న లేక అట్టి విషయము లకు సంబంధించిన ఏదేని పత్రముపై, అట్టి విషయములలో ఒక్కొక్కటి కలిగి యున్న లేక ఒక దానికి సంబంధించియున్న వేరువేరు పత్రములపై ఈ చట్టము క్రింద విధించదగిన సుంకముల వెరశి మొత్తము విధించదగియుండును.

అనుసూచి I లో అనేక రకముల క్రిందకి వచ్చు పత్రములు.

6. పై కడపటి పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి అనుసూచి-I లోని రకము లలో రెండు లేక అంతకెక్కువ రకముల క్రిందికి వచ్చునట్లు రూపొందింపబడిన పత్రముపై, దాని క్రింద విధించదగిన సుంకములు వేరువేరుగా ఉన్నయెడల, అట్టి సుంకములలో అధికతమమైన సుంకము మాత్రమే విధించదగియుండును:

అయితే, ఈ చట్టములో నున్నదేదియు, సుంకము విధించదగినదైయుండి దాని విషయమున సరియైన సుంకము చెల్లింపబడినట్టి ఏదేని పత్రము యొక్క ఎదురు ప్రతిని లేక ద్వితీయక ప్రతిని ఒక రూపాయకు మించిన సుంకము విధింపు నకు గురిచేయదు.

సముద్ర భీమా పాలసీలు.

7. x x x x x x x x x

(4) ఏదైన సముద్ర భీమా, ఒక సముద్ర ప్రయాణము కొరకు లేక ఆ ప్రయాణమునైనను గడువు కొరకును కూడ చేయబడినయెడల లేక ఓడ తన గమ్య స్థానమునకు వచ్చి లంగరు వేయబడిన తరువాత ముప్పది దినములకు మించిన ఏదేని కాలావధికి విస్తరించునదైనయెడల లేక అట్టి కాలావధి కూడ చేరియున్నదైన యెడల, ఆ పాలసీపై, ఒక సముద్ర ప్రయాణము కొరకు లేక ఆ ప్రయాణముపై పాలసీగాను మరియు గడువు కొరకైన పాలసీగాను కూడ సుంకము విధించవలెను.

1879 లోని 11వ చట్టము క్రింద అప్పులకై జారీ చేయబడిన బాండ్లు, డిబెంచర్లు, లేక ఇతర ప్రతిభూతులు.

8. (1) ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, స్థానిక ప్రాధికార సంస్థల అప్పు చట్టము, 1879 (1879 లోని 11వ చట్టము) యొక్క లేక తత్సమయ మున అమలునందున్న ఏదేని శాసనపు నిబంధనల క్రింద బాండ్లను, డిబెంచర్లను లేక ఇతర ప్రతిభూతులను జారీచేయుట ద్వారా అప్పు సేకరించు ఏదేని స్థానిక ప్రాధికార సంస్థపై, అట్టి అప్పు విషయమున, అవి జారీచేసిన బాండ్లు, డిబెంచర్ల

లేక ఇతర ప్రతిభూతుల మొత్తము డబ్బుపై ఒక శాతము సుంకము విధించదగి యుండును మరియు అట్టి బాండ్లు, డిబెంచర్లు లేక ఇతర ప్రతిభూతులకు స్టాంపు పెట్టనక్కరలేదు మరియు వాటి నవీకరణ, ఏకీకరణ, ఉపవిభజనకైగాని అన్యథాగాని వాటి మీద మరెట్టి అదనపు సుంకము విధించదగియుండదు.

(2) కొన్ని బాండ్లను, డిబెంచర్లను లేక ఇతర ప్రతిభూతులను స్టాంపు పెట్టుట నుండి మరియు ఏదేని అదనపు సుంకము విధించుట నుండి మినహాయించు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు, అందు పేర్కొని, చెల్లింపబడని అప్పు లన్నింటి యొక్క బాండ్లకు, డిబెంచర్లకు లేక ఇతర ప్రతిభూతులకు వర్తించును మరియు అట్టి బాండ్లు, డిబెంచర్లు లేక ఇతర ప్రతిభూతులన్నియు స్టాంపు పెట్టిన వైనను కాకున్నను, శాసనమాన్యమైయుండును:

అయితే, ఇందులో ఉన్నదేదియు అట్టి బాండ్లను, డిబెంచర్లను లేక ఇతర ప్రతిభూతులను జారీచేసిన స్థానిక ప్రాధికార సంస్థను 1897 మార్చి ఇరువది ఆరవ దినమునకు పూర్వము వాటి విషయమున విధించదగిన సుంకము చెల్లించ బడనపుడు లేక కేంద్ర ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువు ద్వారా మాఫీ చేయబడ నపుడు, అట్టి సుంకము నుండి మినహాయించదు.

(3) ఈ పరిచ్ఛేదము ననుసరించి చెల్లించవలసిన సుంకమును చెల్లించు టను బుద్ధిపూర్వకముగా ఉపేక్షించిన సందర్భములో, స్థానిక ప్రాధికార సంస్థ, చెల్లించదగు సుంకపు మొత్తముపై పది శాతమునకు సమానమైన మొత్తమును, ప్రభుత్వమునకు చెందునట్లు కోల్పోవుటకును ఆ ఉపేక్ష కొనసాగు కాలావధిలో మొదటి మాసము తరువాత ప్రతి మాసమునకు అంతే శాస్తికి లోనైయుండును.

9. (1) ప్రభుత్వము, రాజపత్రములో ప్రచురించిన నియమము లేక ఉత్తరువు ద్వారా-- సుంకములను తగ్గించుటకు, మాఫీచేయుటకు లేక రాజీ చేయు టకు అధికారము.

(ఏ) ఏవేని పత్రములపై లేక ఏవైన ప్రత్యేక వర్గపు పత్రములపై లేక అట్టి వర్గమునకు చెందిన పత్రములలో వేటిపైనైనను, లేక ఏదేని ప్రత్యేక వర్గపు వ్యక్తులచే లేక అట్టి వ్యక్తుల పేర, లేక అట్టి వర్గములోని ఎవరేని సభ్యులచే లేక అట్టి సభ్యుల పేర నిష్పాదించబడిన ఏవేని పత్రములపై విధింపదగిన సుంకములను తన పరిపాలన క్రిందగల మొత్తము రాజ్యక్షేత్రములలో గాని అట్టి రాజ్యక్షేత్రముల యందలి ఏదేని భాగములో గాని భావికాలిక ప్రభావముతో లేక గతకాలిక ప్రభా వముతో తగ్గించవచ్చును లేక మాఫీ చేయవచ్చును, మరియు

(బీ) ఏదేని నిగమితమైన కంపెనీ గాని ఇతర నిగమనికాయముగాని జారీ చేయు డిబెంచర్లు, బాండ్లు, లేక ఇతర విక్రయయోగ్య ప్రతిభూతుల విషయములో సుంకములను రాజీచేసికొనుటకు లేక అట్టి సుంకములను ఏకీకరించుటకు నిబంధన చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదములో "ప్రభుత్వము" అనగా--

(ఏ) వినిమయ పత్రములు, చెక్కులు, ప్రామిసరీనోట్లు, వహన పత్రములు, పరపతి పత్రములు, భీమాపాలసీలు, వాటాల అంతరణ, డిబెంచర్లు,

ప్రాక్సీలు మరియు రసీదులను గూర్చిన స్టాంపు సుంకము విషయమునను, ఈ చట్టము క్రింద విధించదగినదై సంవిధానము యొక్క ఏడవ అనుసూచిలోని సూచి I లోని 96వ నమోదు క్రిందికి వచ్చు ఏదేని ఇతర స్టాంపు సుంకము విషయమునను కేంద్ర ప్రభుత్వము అని అర్థము;

(బీ) పైన చెప్పినవికానపుడు రాజ్య ప్రభుత్వము అని అర్థము.

## బీ. స్టాంపులు మరియు వాటిని ఉపయోగించు పద్ధతిని గూర్చి

సుంకములను ఎట్లు చెల్లించవలెను.

10. (1) ఈ చట్టములోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఏవేని పత్రములపై విధించదగిన సుంకములన్నియు—

(ఏ) ఇందుగల నిబంధనల ననుసరించి; లేక

(బీ) వాటికి అట్టి నిబంధన ఏదియు వర్తింపచదగియుండనపుడు, రాజ్య ప్రభుత్వము నియమము ద్వారా ఆదేశించునట్లు

స్టాంపుల ద్వారా చెల్లించవలెను మరియు అట్టి చెల్లింపును ఆ పత్రములపై సూచించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన నియమములు, ఇతర విషయములతోపాటు ఈ క్రింది విషయములను క్రమబద్ధము చేయవచ్చును:—

(ఏ) ప్రతియొక రకపు పత్రము విషయములో ఉపయోగించదగు స్టాంపుల వివరణ.

(బీ) నిముద్రిత స్టాంపులుగల పత్రముల విషయములో — ఉపయోగించదగు స్టాంపుల సంఖ్య.

(సీ) వినిమయ పత్రములు లేక ప్రామిసరీనోట్ల విషయములో — అవి వ్రాయవలసిన కాగితపు కొలతలు (సైజు).

అంటించు స్టాంపులను ఉపయోగించుట.

11. ఈ క్రింది పత్రములపై అంటించు స్టాంపులు అంటించవచ్చును, అవేవనగా:—

(ఏ) అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లించవలసినవై సెట్లుగా వ్రాయబడిన వినిమయ పత్రముల భాగములు తప్ప, పది పైసలకు మించని సుంకము విధించదగిన పత్రములు;

(బీ) భారతదేశము వెలుపల వ్రాయబడిన లేక రూపొందించబడిన వినిమయ పత్రములు మరియు ప్రామిసరీనోట్లు;

(సీ) ఒక ఉన్నత న్యాయస్థానపు పట్టికలో ఒక అడ్వకేటుగా, వకీలుగా లేక అటార్నీగా నమోదు;

(డీ) నోటరీ కార్యములు; మరియు

(ఈ) నిగమితమ్మైన ఏదేని కంపెనీలోని లేక ఇతర నిగమ నికాయము లోని వాటాల (షేర్ల)ను పృష్ఠాంకనము ద్వారా చేయు అంతరణలు.

అంటించు స్టాంపులను రద్దుచేయుట.

12. (1) (ఏ) ఎవరేని వ్యక్తి నిష్పాదించియుండి, సుంకము విధింపదగిన ఏదేని పత్రమునకు ఏదేని అంటించు స్టాంపు పెట్టువారెవరైనను, అట్టి స్టాంపు పెట్టినపుడు, తిరిగి ఉపయోగించకుండునట్లు దానిని రద్దు చేయవలెను.

(బీ) ఏదేని అంటించు స్టాంపు గల ఏదేని కాగితముపై ఏదేని పత్రమును నిష్పాదించు వారెవరైనను ఆ పత్రమును నిష్పాదించు సమయమున అట్టి స్టాంపు, పైన చెప్పినట్లు అదివరకే రద్దు చేయబడియున్ననే తప్ప, తిరిగి ఉపయోగించకుండునట్లు దానిని రద్దు చేయవలెను.

(2) తిరిగి ఉపయోగించకుండునట్లు రద్దుచేయని అంటించిన స్టాంపుగల ఏ పత్రమునైనను, అట్టి స్టాంపుకు సంబంధించినంతవరకు, స్టాంపు లేనిదిగా భావించవలెను.

(3) అంటించిన స్టాంపును ఉపపరిచ్ఛేదము (1) ననుసరించి రద్దు చేయవలసిన వ్యక్తి, ఆ స్టాంపుపై లేక ఆ స్టాంపుకు అడ్డముగా తన పేరు వ్రాసి లేక పొడి సంతకముచేసి లేక తన ఫర్మ పేరు వ్రాసి లేక పొడి సంతకముచేసి అతడు అట్లు వాస్తవముగా వ్రాసిన తేదీని వేయుట ద్వారా గాని మరేదైన ఇతర కట్టుదిట్టమైన రీతిగాగాని దానిని రద్దు చేయవచ్చును.

నిముద్రిత స్టాంపులుగల పత్రములు వ్రాయు పద్ధతి.

13. నిముద్రిత స్టాంపులుగల కాగితముపై వ్రాయు ప్రతియొక పత్రమును, ఆ స్టాంపు ఆ పత్రము ముందరి భాగముపై కనుపించు రీతిగాను ఏదేని ఇతర పత్రమునకు ఉపయోగించజాలకుండునట్లు లేక వినియోగించకుండునట్లు వ్రాయవలెను.

ఒక స్టాంపుపై ఒక పత్రము మాత్రమే ఉండుట.

14. సుంకము విధింపదగిన ఏదేని పత్రము అదివరకే వ్రాయబడినట్టి ఏదేని స్టాంపు కాగితముపై సుంకము విధింపదగిన రెండవ పత్రమేదియు వ్రాయబడరాదు:

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఏదేని పత్రము ద్వారా సృష్టించబడిన, లేక వ్యక్తీకరింపబడిన ఏదేని హక్కును బదిలీ చేయుటకు, లేక ఏ డబ్బు చెల్లింపునకు లేక ఏ సరుకులు అందజేయుటకు తద్వారా ప్రతిభూతి కల్పించబడినదో అట్టి ఏదేని డబ్బు లేక సరుకులు ముట్టినట్లు ఒప్పుకొనుటకు, తగు రీతి స్టాంపుగల లేక సుంకము విధింపదగని ఏదేని పృష్ఠాంకనము ఆ పత్రముపై చేయబడుటను నివారించదు.

13వ లేక 14వ పరిచ్ఛేదమునకు విరుద్ధముగా వ్రాయబడిన పత్రమును స్టాంపులేనిదిగా భావించుట.

15. 13వ లేక 14వ పరిచ్ఛేదమును ఉల్లంఘించుచు వ్రాయబడిన ప్రతియొక పత్రమును స్టాంపు లేనిదిగా భావించవలెను.

సుంకమును సూచించుట.

16. ఏదేని పత్రముపై విధింపదగిన సుంకము, లేక ఏదేని పత్రమును సుంకము నుండి మినహాయించుట, వేరొక పత్రము విషయమున వాస్తవముగా

చెల్లించబడిన సుంకముపై ఏరీతిగానైనను ఆధారపడియుండునెడల, అందుకై కలెక్టరుకు లిఖితపూర్వకముగా దరఖాస్తు పెట్టుకొనబడినచో మరియు ఆ రెండు పత్రములు దాఖలు చేయబడిన మీదట, ఆ వేరొక పత్రముపై సుంకము చెల్లించ బడినదని, మొదట తెలిపిన పత్రముపై, కలెక్టరు చేవ్రాలుతో గాని, రాజ్య ప్రభుత్వము నియమము ద్వారా ఏదైన ఇతర రీతిని విహితము చేయుచో అట్టి రీతిగా గాని పృష్ఠాంకనము ద్వారా, సూచించవలెను.

## సి. పత్రములకు స్టాంపు వేయు సమయమును గూర్చి

భారతదేశములో నిష్పాదించబడిన పత్రములు.

17. సుంకము విధింపదగినవై భారతదేశములో ఏ వ్యక్తిచేనైనను నిష్పాదించ బడిన పత్రములన్నింటికి అట్టి నిష్పాదనకు పూర్వము గాని నిష్పాదన సమయమున గాని స్టాంపు వేయవలెను.

వినిమయ పత్రములు, ప్రామిసరీ నోట్లు కానట్టియు భారతదేశము వెలుపల నిష్పా దించబడినట్టియు పత్రములు.

18. (1) భారతదేశము వెలుపల మాత్రమే నిష్పాదించబడి, వినిమయ పత్రముగాని, ప్రామిసరీ నోటుగాని కానట్టి, సుంకము విధించదగిన ప్రతియొక పత్రమునకు, అది భారతదేశములో మొట్టమొదట అందిన పిమ్మట మూడు మాసముల లోపల స్టాంపు వేయవచ్చును.

(2) అట్టి ఏదేని పత్రమునకు అందుకై విహితము చేయబడిన స్టాంపు వివరణనుబట్టి, ఒక ప్రయివేటు వ్యక్తి తగురీతి స్టాంపు వేయజాలనియెడల, దానిని సదరు మూడు మాసముల కాలావధి లోపల కలెక్టరు వద్దకు తీసికొనిపోవచ్చును; ఆ కలెక్టరు దానికి, దానిని తీసికొనివచ్చిన వ్యక్తి కోరునట్టియు అందుకై అతడు చెల్లించునట్టియు విలువగల స్టాంపును రాజ్య ప్రభుత్వము నియమము ద్వారా విహితము చేయు రీతిగా వేయవలెను.

భారతదేశము వెలుపల వ్రాయబడిన వినిమయ పత్రములు మరియు ప్రామిసరీనోట్లు.

19. భారతదేశము వెలుపల వ్రాయబడి లేక రూపొందించబడి, అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లించవలసినట్టి ఏదేని వినిమయ పత్రము యొక్క, లేక ఏదేని ప్రామిసరీనోటు యొక్క భారతదేశములోని మొట్టమొదటి ధారకుడు, దానిని భారత దేశములో స్వీకరణ కొరకు గాని చెల్లింపు కొరకుగాని సమర్పించుటకు పూర్వము, లేక దానిని పృష్ఠాంకనము లేక అంతరణ చేయుటకు లేక అన్యథా పరక్రామితము చేయుటకు పూర్వము, దానిపై సరియైన స్టాంపు పెట్టి ఆ స్టాంపును రద్దు చేయవలెను:

అయితే—

(ఏ) అట్టి ఏదేని వినిమయ పత్రము లేక ప్రామిసరీ నోటు భారత దేశములో దాని ధారకుని చేతికి వచ్చినపుడు దానికి సరియైన అంటించు స్టాంపు పెట్టి 12వ పరిచ్ఛేదము ద్వారా విహితపరచబడిన రీతిగా రద్దు చేయబడియుండి, అట్టి స్టాంపు ఈ చట్టము ననుసరించి దానిని పెట్టవలసిన వ్యక్తిచే మరియు అట్టి సమయమున కాకుండ అన్యథా పెట్టబడెననిగాని రద్దు చేయబడెననిగాని అట్టి ధారకుడు విశ్వసించుటకు కారణమేదియు లేనిచో, అట్టి స్టాంపు, ఆ ధారకునికి సంబంధించినంత వరకు తగురీతిగా పెట్టబడి రద్దు చేయబడినదిగా భావించవలెను:

(బి) ఈ వినాయింపులో నున్నదేదియు ఏ వ్యక్తినిగాని ఏదేని స్టాంపు పెట్ట నందుకు లేక రద్దు చేయనందుకు అతడు గురియైన ఏదేని శాస్తి నుండి అతనిని విముక్తుని చేయదు.

## డీ. సుంకముపై విలువ కట్టుటను గురించి

20. (1) ఏదేని పత్రముపై, భారతదేశపు ముద్ర (కరెన్సీ)లో కాకుండ ఏదేని ఇతర ముద్ర (కరెన్సీ)లో తెలుపబడిన ఏదేని మొత్తము డబ్బును గూర్చి విలువనుబట్టి సుంకము విధింపదగినయెడల, ఆ పత్రపు తేదీనాటికి అమలులోనున్న మారకపు రేటు ప్రకారము భారతదేశపు ముద్ర (కరెన్సీ)లో అట్టి డబ్బు విలువపై ఆ సుంకమును, లెక్కకట్టవలెను. విదేశీ ముద్ర (కరెన్సీ)లలో తెలుపబడిన మొత్తము యొక్క మార్పిడి.

(2) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు రాజపత్రములో అధిసూచన ద్వారా, స్టాంపు సుంకమును లెక్కకట్టు నిమత్తము, బ్రిటీషు లేక ఏదేని ఇతర ముద్ర (కరెన్సీ)ను భారతదేశపు ముద్ర (కరెన్సీ)లోనికి మార్చుటకు మారకపు రేటును విహితపరచవచ్చును, అట్టి రేటును ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము అప్పుడు అమలునందున్న రేటు అని భావించవలెను.

21. ఏదేని స్టాకును గూర్చి లేక ఏదేని విక్రయయోగ్య లేక ఇతర ప్రతిభూతులను గూర్చి ఏదేని పత్రముపై, విలువనుబట్టి సుంకము విధింపదగినయెడల, ఆ పత్రపు తేదీనాటికి అట్టి స్టాకు లేక ప్రతిభూతుల యొక్క సగటు వెల లేక విలువ ననుసరించి దాని విలువపై అట్టి సుంకమును, లెక్కకట్టవలెను. స్టాకు మరియు విక్రయ యోగ్య ప్రతిభూతులను ఎట్లు విలువ కట్టవలెను.

22. ఏదేని పత్రములో, సందర్భమునుబట్టి అవసరమైనట్లు, అప్పటి మారకపు రేటు లేక సగటు వెల వివరించబడి ఆ పత్రమునకు ఆ వివరణ ప్రకారము స్టాంపు వేయబడినయెడల, అది అట్టి వివరణ యొక్క విషయ వస్తువును గూర్చి నంతమేరకు, తద్విరుద్ధముగ రుజువు చేయబడువరకు, ఆ పత్రమును తగురీతి స్టాంపు గలదిగా పురోభావన చేయవలెను. మారకపు రేటు లేక సగటు వెల వివరణ ప్రభావము.

23. ఏదేని పత్రపు నిబంధనలలో వడ్డీ చెల్లింపదగినదని తెలుపబడినయెడల, అట్టి పత్రముపై, అందు వడ్డీని గురించి పేర్కొనకుండినచో విధింపదగియుండెడి దాని కంటె ఎక్కువ సుంకమును విధింపరాదు. వడ్డీ చెల్లింపును గూర్చి తెలుపబడిన పత్రములు.

23-ఏ. (1) (ఒక ప్రామిసరీ నోటుగాని వినిమయ పత్రముగాని కానట్టి) ఏదేని పత్రము— విక్రయ యోగ్య ప్రతిభూతుల తాకట్టుకు సంబంధించిన కొన్ని పత్రములపై కరారులుగా విధింపదగి యుండుట.

(ఏ) అప్పుగా ఇచ్చిన లేక ఈయనున్న డబ్బుకొరకు లేక ఏదేని ప్రస్తుత లేక భావి ఋణము కొరకు ప్రతిభూతిగా ఏదేని విక్రయ యోగ్య ప్రతిభూతిని డిపాజిటు చేయు సందర్భమున ఈయబడినయెడల, లేక

(బీ) ప్రతిభూతిగా నుండుటకు ఉద్దేశింపబడి తగురీతిగా స్టాంపు పెట్టిన ఏదేని విక్రయ యోగ్య ప్రతిభూతి యొక్క అంతరణను విమోచనము చేయునెడల లేక పరిమితము చేయునెడల—

దానిపై, అది అనుసూచి I యొక్క అనుచ్ఛేదము సంఖ్య 5 (సి) క్రింద సుంకము విధింపదగిన ఒక కరారు లేక కరారు జ్ఞాపన అయియుండిన ఎట్లో అట్లే సుంకము విధింపదగియుండును.

(2) అట్టి ఏదేని పత్రము యొక్క విమోచన లేక ఉన్మోచనపై అటువంటి సుంకము మాత్రమే విధించదగియుండును.

ఋణమునకు ప్రతిఫలముగా లేక భావి చెల్లింపు షరతుకు లోబడి చేయు అంతరణ మొదలగు వాటిని ఎట్లు ప్రభావితము చేయనగును.

24. ఏదేని ఆస్తిని, ఎవరేని వ్యక్తికి అతనికి రావలసిన ఏదేని ఋణము పూర్తిగా గాని లేక అందు కొంత భాగము ప్రతిఫలముగా గాని, ఆ ఆస్తిపై ప్రభారము, లేక అభిభారము అయియున్నదైనను కానిదైనను, లేక ప్రభారము లేక అభిభారము అగునదైనను కాకున్నను, ఏదేని డబ్బును లేక స్టాకును నిశ్చితముగా లేక సమాశ్రితముగా చెల్లించుటకు లేక అంతరణ చేయుటకు లోబడి గాని, అంతరణ చేసినయెడల, అట్టి ఋణమును, డబ్బును లేక స్టాకును దేని విషయములో అట్టి అంతరణపై, విలువనుబట్టి సుంకము విధింపదగియున్నదో దానికి సందర్భాను సారముగ, పూర్తి ప్రతిఫలముగా, లేక ప్రతిఫలము యొక్క భాగముగా భావించ వలెను:

అయితే ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, అనుసూచి లోని అనుచ్ఛేదము 18లో పేర్కొనిన ఏదేని విక్రయ ధ్రువపత్రమునకు వర్తించదు.

<u>విశదీకరణము</u>:- ఏదేని తాకట్టుకు లేక ఇతర అభిభారమునకు లోనైయున్న ఆస్తి విక్రయము విషయములో, చెల్లింపబడని తాకట్టు డబ్బును, లేక ప్రభారము చేయబడిన డబ్బును, దానిపై రావలసిన వడ్డీ (ఏదేని ఉన్నచో) ఆ వడ్డీతోసహా, ఆ విక్రయపు ప్రతిఫలములో భాగముగా భావించవలెను:

అయితే, ఏదేని తాకట్టుకులోనైయున్న ఆస్తిని తాకట్టుదారుకు అంతరణ చేసినయెడల, ఆ తాకట్టు విషయమున అదివరకే చెల్లించిన ఏదేని సుంకపు మొత్తమును అంతరణపై చెల్లింపదగు సుంకములో నుండి పట్టుకొనుటకు అతనికి హక్కు ఉండును.

## <u>ఉదాహరణములు</u>

(1) ఏ. బీ.కి రూ. 1000/-లు బాకీ ఉన్నాడు. 'ఏ' ఒక ఆస్తిని రూ. 500/-లు మరియు పూర్వపు ఋణము రూ. 1000/-ల విమోచనకుగాను ప్రతిఫలమునకై బీ.కి విక్రయించును. స్టాంపు సుంకము రూ. 1500/-లపై చెల్లింపవలసియున్నది.

(2) ఒక ఆస్తిని "ఏ" రూ. 500/-లకు "బీ"కి విక్రయించును. ఆ ఆస్తి రూ. 1000/-లకు సీ.కి తాకట్టు పెట్టబడియున్నది. దానిపై రూ. 200/-ల వడ్డీ చెల్లించబడలేదు. స్టాంపు సుంకము రూ. 1700/-లపై చెల్లింపవలసియున్నది.

(3) రూ. 10,000/-ల విలువగల ఒక ఇంటిని "ఏ" రూ. 5000/-లకు 'బీ'కి తాకట్టు పెట్టును. అటు తరువాత "బీ" ఆ ఇల్లు ఏ నుండి కొనుగోలు చేయును. అదివరకే తాకట్టుపై చెల్లింపబడిన స్టాంపు సుంకపు మొత్తమును తగ్గించి రూ. 10,000/-లపై స్టాంపు సుంకము చెల్లింపవలసియున్నది.

వార్షికము మొదలైన వాటి విషయములో విలువకట్టుట.

25. ఏదేని వార్షికము లేక నియతకాలికముగా చెల్లించదగు ఇతర పైకము యొక్క చెల్లింపునకు ప్రతిభూతి కల్పించుటకై ఏదేని పత్రము నిష్పాదించబడిన యెడల, లేక హస్తాంతరణమునకు ప్రతిఫలము ఏదేని వార్షికము గాని నియత కాలికముగా చెల్లించదగు ఏదేని ఇతర పైకము గాని అయినయెడల, అట్టి పత్రము

ద్వారా ప్రతిభూతి కల్పించబడిన మొత్తము, లేక సందర్భానుసారముగ అట్టి హస్తాంతరణమునకు ప్రతిఫలము, ఈ చట్ట ప్రయోజనముల కొరకు--

(ఏ) ఆ పైకము, చెల్లింపబడవలసిన పూర్తి మొత్తమును ముందుగా నిశ్చయించుటకు వీలుండునట్లుగ నిశ్చితమైన కాలావధిపాటు చెల్లించదగినదైన యెడల అట్టి పూర్తి మొత్తముగా భావించవలెను.

(బీ) ఆ పైకము, శాశ్వతముగాగాని అట్టి పత్రము, లేక హస్తాంతరణము యొక్క తేదీన జీవించియున్న ఏదేని ప్రాణితో సమాప్తము కాకుండునట్టి అనిశ్చిత కాలముపాటు చెల్లించదగినదైనయెడల - మొట్టమొదట చెల్లింపు చేయబడవలసిన తేదీ నుండి లెక్కకట్టబడిన ఇరువది సంవత్సరముల కాలావధిలో, అట్టి పత్రపు లేక హస్తాంతరణ నిబంధనల ననుసరించి చెల్లించదగియుండు లేక చెల్లించదగిన పూర్తి మొత్తముగా భావించవలెను; మరియు

(సీ) ఆ పైకము, అట్టి పత్రము యొక్క లేక హస్తాంతరణము యొక్క తేదీన జీవించియున్న ప్రాణితో సమాప్తమగునట్టి అనిశ్చిత కాలముపాటు చెల్లించదగినదైనయెడల - మొట్టమొదట చెల్లింపు చేయబడవలసిన తేదీ నుండి లెక్కకట్టబడిన పండ్రెండు సంవత్సరముల కాలావధిలో పైన చెప్పినట్లు చెల్లించదగియుండు లేక చెల్లించదగిన గరిష్ఠ మొత్తముగా భావించవలెను.

26. విలువనుబట్టి సుంకము విధింపదగిన ఏదేని పత్రము యొక్క విషయ వస్తువు మొత్తము లేక విలువ ఆ పత్రమును నిష్పాదించిన లేక మొట్టమొదట నిష్పాదించిన తేదీన నిశ్చయించజాలనిదైనయెడల, లేక (ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము నిష్పాదించిన పత్రము విషయములో) నిశ్చయించజాలనిదైయుండిన యెడల, వాస్తవముగా ఉపయోగించిన స్టాంపు అట్టి నిష్పాదన తేదీన అదే రకపు ఏదేని పత్రములో తెలుపబడినదో అత్యధికముగా ఎంత మొత్తమునకు లేక విలువకు, సరిపోయియుండెడిదో అంత మొత్తమునకు లేక విలువకు మించి అట్టి పత్రము క్రింద క్లెయిము చేయదగియుండదు:

విషయవస్తువు విలువ నిర్ధారణ చేయుటకు వీలులేనపుడు స్టాంపు.

అయితే, భాటకము (రెంటు)గా లేక ఆ భాటకములో భాగముగా రాయల్టీ గాని ఉత్పత్తిలో వాటా గాని తీసికొనబడుచున్నట్టి ఏదేని గని లీజు విషయములో, స్టాంపు సుంకము నిమిత్తము అట్టి రాయల్టీని గాని అట్టి వాటా యొక్క విలువను గాని--

(ఏ) ఆ లీజు ప్రభుత్వముచే గాని ప్రభుత్వము తరఫున గాని ఇవ్వబడినపుడు కలెక్టరు ఆ కేసు పరిస్థితులన్నింటిని దృష్టియందుంచుకొని ఆ లీజు క్రింద రాయల్టీగా లేక వాటాగా ప్రభుత్వమునకు బహుశః చెల్లింపదగియుండునని అంచనా వేసినట్టి మొత్తమునకు లేక విలువకు, లేక

(బీ) ఆ లీజు ఎవరేని ఇతర వ్యక్తిచే ఇవ్వబడినపుడు, సంవత్సరమునకు ఇరువది వేల రూపాయలకు

అంచనా వేసిన సరిపోవును;

మరియు అట్టి రాయల్టీ లేక వాటాయొక్క పూర్తి మొత్తము అది ఏది యైనను అట్టి లీజు క్రింద క్లెయిము చేయదగియుండును:

అంతేకాక, ఒక పత్రము విషయములో పరిచ్ఛేదము 31 లేక 41 క్రింద చర్యలు జరుపబడినయెడల, కలెక్టరు ధ్రువీకరించిన మొత్తమును నిష్పాదన చేసిన తేదీన వాస్తవముగా ఉపయోగించిన స్టాంపుగా భావించవలెను.

సుంకమునకు సంబంధించిన సంగతులను పత్రములో ఉగ్గడించుట.

27. ప్రతిఫలము (ఏదేని ఉన్నచో) అది మరియు ఏదేని పత్రముపై సుంకము విధించుటకు లేక దానిపై విధించదగిన సుంకపు మొత్తమునకు సంబంధించిన ఇతర సంగతులను మరియు పరిస్థితులను అందు పూర్తిగాను యదార్థముగాను ఉగ్గడించవలెను.

కొన్ని హస్తాంతరణముల విషయములో సుంకమును గూర్చి ఆదేశము.

28. (1) ఏదేని ఆస్తి యావత్తు, ఒకే ప్రతిఫలమునకు విక్రయించుటకు కాంట్రాక్టు చేసికొని, వేరువేరు భాగములు వేరువేరు పత్రముల ద్వారా కొనుగోలుదారుకు హస్తాంతరణము చేసినయెడల, ఆ ప్రతిఫలపు భాగనిర్ణయమును పక్షకారులు సబబని తలచురీతిగా చేయవలెను; అయితే ఒక్కొక్క విడి భాగమునకు విభిన్న ప్రతిఫలమును అందుకు సంబంధించిన హస్తాంతరణ పత్రములో ఉగ్గడించవలెను; అట్టి హస్తాంతరణ పత్రముపై అట్టి విభిన్న ప్రతిఫలము విషయములో విలువనుబట్టి సుంకము విధింపదగియుండును.

(2) యావదాస్తిక్కై ఒకే ప్రతిఫలమునకు, ఇద్దరు, లేక అంతకెక్కువ మంది వ్యక్తులు సంయుక్తముగా లేక తన కొరకును ఇతరుల కొరకును లేక పూర్తిగా ఇతరుల కొరకే ఎవరేని వ్యక్తి కొనుగోలు చేయుటకు కాంట్రాక్టు చేసికొనిన ఆస్తిని, అది ఎవరిచే, లేక ఎవరి కొరకు కొనుగోలు చేయబడెనో ఆ వ్యక్తులకు ప్రతిఫలము యొక్క విభిన్న భాగములకు వేరువేరు పత్రముల ద్వారా హస్తాంతరణ చేసినయెడల, ఒక్కొక్క విడి భాగపు హస్తాంతరణ పత్రముపై అందు నిర్దిష్టపరచిన ప్రతిఫలపు విభిన్న భాగము విషయములో విలువనుబట్టి సుంకము విధింపదగియుండును.

(3) ఎవరేని వ్యక్తి ఏదేని ఆస్తిని కొనుగోలు చేయుటకు కాంట్రాక్టు చేసికొనియుండి దాని హస్తాంతరణ పత్రమును పొందియుండక దానిని ఎవరేని ఇతర వ్యక్తికి విక్రయించుటకు కాంట్రాక్టు చేసికొనుటయు తత్పరిణామముగా ఆ ఆస్తి వెంటనే ఆ ఉపకొనుగోలుదారుకు హస్తాంతరణము చేయబడుటయు జరుగునెడల, ఆ హస్తాంతరణ పత్రముపై, మొదటి కొనుగోలుదారుచే ఉపకొనుగోలుదారుకు చేయబడిన విక్రయపు ప్రతిఫలము విషయములో విలువనుబట్టి సుంకము విధించదగియుండును.

(4) ఎవరేని వ్యక్తి ఏదేని ఆస్తిని కొనుగోలు చేయుటకు కాంట్రాక్టు చేసికొనియుండి దాని హస్తాంతరణమును పొందియుండక, దానిని పూర్తిగాగాని అందు ఏదైన భాగమును గాని ఎవరేని ఇతర వ్యక్తికి లేక వ్యక్తులకు విక్రయించుటకు కాంట్రాక్టు చేసికొనుటయు తత్పరిణామముగా ఆ ఆస్తి మొదటి అమ్మకపుదారుచే వేరువేరు వ్యక్తులకు భాగములలో హస్తాంతరణము చేయబడుటయు జరుగునెడల, ఒక ఉపకొనుగోలుదారుకు విక్రయించబడిన ఒక్కొక్క భాగపు హస్తాంతరణ పత్రముపై, మొదటి ప్రతిఫలపు మొత్తము లేక విలువతో నిమిత్తము లేకుండ, ఉపకొనుగోలుదారు చెల్లించిన ప్రతిఫలము విషయమున మాత్రమే విలువనుబట్టి సుంకము విధించదగియుండును; అట్టి ఆస్తిలో మిగిలనదేదైన ఉన్నచో దానిని

మొదటి కొనుగోలుదారుకు హస్తాంతరణము చేయు పత్రముపై, ఉపకొనుగోలు దారులు చెల్లించిన వెరశి ప్రతిఫలముల కంటె మించియుండు మొదటి ప్రతిఫలము విషయమున మాత్రమే విలువనుబట్టి సుంకము విధించదగియుండును:

అయితే, కడపట పేర్కొనిన హస్తాంతరణ పత్రముపై సుంకము ఏ సందర్భములోను అయిదు రూపాయలకు తక్కువ ఉండరాదు.

(5) ఒక ఉపకొనుగోలుదారు తాను చెల్లించిన ప్రతిఫలము విషయములో విలువనుబట్టి సుంకము విధించదగినదైయుండి ఆ ప్రకారము తగురీతిగా స్టాంపు వేయబడినట్టి, తనకు నేరుగా విక్రయించు వ్యక్తి హితము యొక్క వాస్తవిక హస్తాంతరణమును పొందునెడల, మొదటి అమ్మకపుదారుచే ఆ తరువాత చేయబడు అదే ఆస్తియొక్క ఏదేని హస్తాంతరణ పత్రముపై, అట్టి మొదటి అమ్మకపుదారు పొందిన ప్రతిఫలమునకు చేయబడిన హస్తాంతరణ పత్రముపై విధింపదగియుండు సుంకమునకు సమానమైన సుంకము, లేక అట్టి సుంకము పదునైదు రూపాయ లకు మించునెడల పదునైదు రూపాయల సుంకము విధించదగియుండును.

ఈ. సుంకము ఎవరు చెల్లించవలసియుండును

29. తద్విరుద్ధమైన కరారు లేనపుడు, సరియైన స్టాంపు సమకూర్చుటకగు వ్యయమును ఈ క్రింది వారు భరించవలెను,— సుంకములు ఎవరు చెల్లించ వలసియుండును.

(ఏ) అనుసూచి I యొక్క ఈ క్రింది అనుచ్ఛేదములలో దేనిలోనైనను వివరించబడిన ఏదేని పత్రము విషయములో అట్టి పత్రమును వ్రాయు, రూపొం దించు లేక నిష్పాదించు వ్యక్తి, ఆ అనుచ్ఛేదము లేవనగా:—

సంఖ్య 2 (వ్యవహరణ బాండ్లు)
సంఖ్య 6 (హక్కుమూల పత్రములను డిపాజిటు చేయుటకు, కుదువకు, లేక గిర్వీకి సంబంధించిన కరారు)
సంఖ్య 13 (వినిమయ పత్రము)
సంఖ్య 15 (బాండ్లు)
సంఖ్య 16 (ఓడ తాకట్టు బాండు (బాటమరీ బాండు)
సంఖ్య 26 (కస్టమ్సు బాండు)
సంఖ్య 27 (డిబెంచరు)
సంఖ్య 32 (అదనపు ప్రతిభారము)
సంఖ్య 34 (నష్టపూర్తి బాండు)
సంఖ్య 40 (తాకట్టు పత్రము)
సంఖ్య 49 (ప్రామిసరీ నోటు)
సంఖ్య 55 (నిర్మోచన)
సంఖ్య 56 (ఓడ సరుకుల బాండు) (రెస్పాండెన్షియా బాండు)
సంఖ్య 57 (ప్రతిభూతి బాండు, లేక తాకట్టు పత్రము)
సంఖ్య 58 (వ్యవస్థాపన (సెటిల్మెంటు)
సంఖ్య 62 (ఏ) (ఒక నిగమిత కంపెనీలోగాని ఇతర నిగమనికాయములో గాని వాటాల (షేర్ల) అంతరణ).

సంఖ్య 62–బీ. (8వ పరిచ్ఛేదము ద్వారా నిబంధించబడిన డిబెంచర్లు తప్ప, డిబెంచరు సుంకమునకు లోనైనదైనను కాకున్నను, విక్రయ యోగ్య ప్రతిభూతులు అయిన డిబెంచర్ల అంతరణ).

సంఖ్య 62–సీ. (బాండు, తాకట్టు పత్రము లేక భీమా పాలసీ ద్వారా ప్రతిభూతి కల్పించబడిన ఏదేని హితము యొక్క అంతరణ).

(బీ) అగ్ని ప్రమాదపు భీమా మినహా భీమా పాలసీ విషయములో – భీమా చేయు వ్యక్తి;

(బీబీ) అగ్ని ప్రమాదపు భీమా విషయములో – పాలసీ జారీచేయు వ్యక్తి;

(సీ) (తాకట్టు ఆస్తిని తిరిగి హస్తాంతరణము చేయుటతోసహా) హస్తాంతరణము విషయములో – ప్రాప్తిదారు, లీజు లేక లీజు కరారు విషయములో లీజుదారు, లేక ఉద్దేశించిన లీజుదారు;

(డీ) లీజుయొక్క ఎదురు ప్రతి విషయములో లీజుదాత;

(ఈ) వినిమయము చేసికొను పత్రము విషయములో పక్షకారులు సమాన వాటాలలో

(ఎఫ్) విక్రయ ధ్రువపత్రము విషయములో – ఆ ధ్రువపత్రము ఏ ఆస్తికి సంబంధించినదో ఆ ఆస్తి కొనుగోలుదారు; మరియు

(జీ) పంపకపు పత్రము విషయములో – దాని పక్షకారులు, – పంచబడిన మొత్తము ఆస్తిలో వారి వారి వాటాల అనుపాతములో, లేక ఆ పంపకము ఒక రెవెన్యూ ప్రాధికారిచే, లేక సివిలు న్యాయస్థానముచే లేక మధ్యవర్తిచే చేయబడిన ఉత్తరువును అమలుపరచుటలో చేయబడినపుడు, అట్టి ప్రాధికారి, న్యాయస్థానము లేక మధ్యవర్తి ఆదేశించునట్టి అనుపాతములో.

కొన్ని సందర్భములలో రసీదు ఇచ్చు బాధ్యత.

30. ఇరువది రూపాయల మొత్తమునకు మించిన ఏదేని డబ్బును లేక ఇరువది రూపాయలకు మించిన మొత్తమునకు ఏదేని వినిమయపత్రమును, చెక్కును లేక ప్రామిసరీ నోటును తీసికొను, లేక ఏదైన ఋణము తీరుదలగా లేక అందు కొంత భాగము తీరుదలగా ఇరువై రూపాయలకు మించిన విలువగల ఏదేని చరాస్తిని తీసికొను ఏ వ్యక్తియైనను అట్టి డబ్బును వినిమయ పత్రమును, నోటును లేక ఆస్తిని చెల్లించు లేక ఇచ్చివేయు వ్యక్తి అడిగిన మీదట దానికై తగురీతి స్టాంపుగల రసీదు ఇవ్వవలెను.

ఏదేని అగ్ని ప్రమాదపు భీమా కాంట్రాక్టు నవీకరణకై ఏదేని ప్రీమియమును లేక ప్రతిఫలమును పొందు లేక ఖాతాలో లెక్క వ్రాసుకొను ఏ వ్యక్తియైనను, అట్టి ప్రీమియమును లేక ప్రతిఫలమును పొందిన, లేక దానికై ఖాతాలో లెక్క వ్రాసుకొనిన పిమ్మట ఒక మాసములోపల దానికై తగురీతి స్టాంపుగల రసీదు ఇవ్వవలెను.

## అధ్యాయము – 3

## స్టాంపులను గూర్చి న్యాయ నిర్ణయము

సరియైన స్టాంపును గూర్చి న్యాయ నిర్ణయము.

31. (1) నిష్పాదించబడినదైనను కాకున్నను మరియు ముందే స్టాంపు వేయబడినదైనను కాకున్నను, కలెక్టరు వద్దకు తీసికొనిరాబడి, దానిని తెచ్చు వ్యక్తి

దానిపై (ఏదైన సుంకము విధింపదగినచో) విధింపదగు సుంకమును గూర్చి ఆ అధికారి అభిప్రాయము కొరకై దరఖాస్తు పెట్టుకొని, (పదునైదు రూపాయలకు మించకుండను అయిదు రూపాయలకు తగ్గకుండను) ప్రతి కేసులోను కలెక్టరు ఆదేశించునట్టి ఫీజు చెల్లించినపుడు, కలెక్టరు, ఆ పత్రముపై (ఏదైన సుంకము విధింపదగినచో) తన వివేచనానుసారము విధింపదగిన సుంకమును నిర్ధారణ చేయ వలెను.

(2) ఇందు నిమిత్తము కలెక్టరు, ఆ పత్రపు సంక్షిప్తిని మరియు ఆ పత్రము సుంకము విధింపదగియుండుటకు లేక దానిపై విధించదగు సుంకపు మొత్తమునకు సంబంధించినట్టి అన్ని సంగతులు మరియు పరిస్థితులు అందు పూర్తిగాను యదార్థముగాను ఉగ్గడించబడినవని రుజువు చేయుటకు తాను అవశ్యక మని భావించు అఫిడవిట్టును లేక ఇతర సాక్ష్యమును కూడ తనకు అందజేయ వలెనని కోరవచ్చును; మరియు ఆ ప్రకారము అట్టి సంక్షిప్తి మరియు సాక్ష్యము అందజేయబడువరకు అట్టి దరఖాస్తుపై చర్య తీసికొనుటకు నిరాకరించవచ్చును:

అయితే--

(ఏ) ఈ పరిచ్ఛేదమునుబట్టి అందజేసిన ఏ సాక్ష్యమును గాని, సంబం ధించిన పత్రముపై విధింపదగు సుంకమును గూర్చిన పరిశీలనలో తప్ప, ఏ సివిలు చర్యలోను ఏ వ్యక్తికి విరుద్ధముగ గాని ఉపయోగించరాదు; మరియు

(బీ) అట్టి ఏదైన సాక్ష్యమును అందజేసిన ప్రతియొక వ్యక్తి, సంబం ధించిన పత్రముపై విధించదగిన పూర్తి సుంకము చెల్లించబడిన మీదట, అట్టి పత్రములో పైన తెలిపినట్టి ఏవైన సంగతులను, లేక పరిస్థితులను యదార్థముగా తెలుపని కారణమున ఈ చట్టము క్రింద అతడు గురియైయుండెడి ఏదేని శాస్తి నుండి విముక్తుడగును.

32. (1) 31వ పరిచ్ఛేదము క్రింద కలెక్టరు వద్దకు తేబడిన ఏదేని పత్రము అతని అభిప్రాయములో సుంకము విధించదగినదైయుండి-- కలెక్టరుచే ధ్రువపత్రము.

(ఏ) అదివరకే దానికి పూర్తి స్టాంపు వేయబడినదని కలెక్టరు నిర్ధారణ చేసినపుడు, లేక

(బీ) 31వ పరిచ్ఛేదము క్రింద కలెక్టరు నిర్ధారణ చేసిన సుంకము, లేక ఆ పత్రము విషయమున అదివరకే చెల్లించబడిన సుంకము కలుపుకొని అట్లు నిర్ధారణ చేయబడిన సుంకమునకు సమానమగు మొత్తము చెల్లించబడినపుడు,

కలెక్టరు, ఆ పత్రముపై విధింపదగిన పూర్తి సుంకము (ఆ మొత్త మును తెలుపుచు) చెల్లించబడినదని ఆ పత్రముపై పృష్ఠాంకనము చేయుట ద్వారా ధ్రువీకరించవలెను.

(2) అట్టి పత్రము తన అభిప్రాయములో సుంకము విధించదగినది కానపుడు కలెక్టరు, ఆ పత్రము అట్లు సుంకము విధింపదగినదికాదని పైన తెలిపిన రీతిగా ధ్రువీకరించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద పృష్ఠాంకితమైనట్టి పత్రమును తగురీతి స్టాంపుగలదిగా, లేక సందర్భానుసారముగ సుంకము విధింపదగినదికానిదిగా భావించ వలెను; మరియు సుంకము విధింపదగినదైనచో, సాక్ష్యములో గాని అన్యథాగాని తీసికొనదగినదైయుండును; అది మొదటే తగురీతి స్టాంపు కలదైయుండిన ఎట్లో అట్లే, దాని విషయములో వ్యవహరించి దానిని రిజిస్టరు చేయవచ్చును:

అయితే ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఈ క్రింద తెలిపిన ఏదేని పత్రముపై పృష్ఠాంకనము చేయుటకు కలెక్టరుకు ప్రాధికారము నొసగదు:—

(ఏ) భారతదేశములో నిష్పాదించబడి లేక మొట్టమొదట నిష్పాదించబడి, నిష్పాదించబడిన తేదీ నుండి లేక సందర్భానుసారముగా మొట్టమొదట నిష్పాదించ బడిన తేదీ నుండి ఒక మాసము గడచిన పిమ్మట అతని వద్దకు తేబడిన పత్రము;

(బీ) భారతదేశము వెలుపల నిష్పాదించబడి, లేక మొట్టమొదట నిష్పాదించబడి భారతదేశములో మొట్టమొదట అందిన తరువాత మూడు మాసములు గడచిన పిమ్మట అతని వద్దకు తేబడిన పత్రము; లేక

(సీ) తగురీతి స్టాంపులేని కాగితముపై వ్రాయబడిన లేక నిష్పాదించ బడిన పిమ్మట అతని వద్దకు తేబడినపుడు, ఏదేని పత్రము పదిపైసలకు మించని సుంకము విధించదగినది, లేక ఏదేని వినిమయ పత్రము, లేక ప్రామిసరీ నోటు.

## అధ్యాయము — 4

## తగురీతి స్టాంపువేయని పత్రములు

పత్రములను పరీక్షించుట, పరిబద్ధము చేయుట.

33. (1) శాసనము ద్వారా గాని, పక్షకారుల సమ్మతితో గాని సాక్ష్యము తీసికొనుటకు ప్రాధికారము గల ప్రతియొక వ్యక్తి, మరియు ఒక పోలీసు అధికారి తప్ప ఏదేని పబ్లికు కార్యాలయము బాధ్యతవహించిన ప్రతియొక వ్యక్తి, తన అభిప్రాయములో సుంకము విధింపదగు ఏదేని పత్రము తన సమక్షమున దాఖలు చేయబడినపుడు లేక తన కృత్యముల నిర్వర్తనలో తన సమక్షమునకు వచ్చినపుడు అట్టి పత్రమునకు తగురీతి స్టాంపు వేయలేదని తనకు కాన్పించినచో అతడు ఆ పత్రమును పరిబద్ధము చేయవలెను.

(2) అందు నిమిత్తము, అట్టి ప్రతి వ్యక్తియు అట్లు సుంకము విధింప దగినదై తన సమక్షమున దాఖలు చేయబడిన, లేక తన సమక్షమునకు వచ్చిన ప్రతియొక పత్రమును, ఆ పత్రమును నిష్పాదించినపుడు, లేక మొట్టమొదట నిష్పాదించినపుడు భారతదేశములో అమలునందున్న శాసనమునుబట్టి కావలసిన విలువగల మరియు ఆ రకపు స్టాంపు దానికి వేయబడినదా అని తెలిసికొనుటకై దానిని పరీక్షించవలెను:

అయితే,—

1898 లోని 5.

(ఏ) ఇందులో నున్నదేదియు, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 లోని అధ్యాయము 12 లేక అధ్యాయము 36 క్రింది చర్యకానట్టి ఏదేని చర్యాను క్రమములో ఎవరేని మేజిస్ట్రేటు సమక్షమునకు లేక క్రిమినలు న్యాయస్థానపు న్యాయాధీశుని సమక్షమునకు వచ్చు ఏదేని పత్రమును పరీక్షించుట లేక పరిబద్ధము

చేయుట సబబుకాదని అతడు తలచినచో ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు అట్టి పరీక్షించవలెనని లేక పరిబద్ధము చేయవలెనని అతనిని కోరునదిగా భావించరాదు;

(బి) ఒక ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుని విషయములో, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని పత్రమును పరీక్షించు మరియు పరిబద్ధము చేయు కర్తవ్యమును, ఈ విషయమున ఆ న్యాయస్థానము నియమించు అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేద ప్రయోజనముల కొరకు, సందేహము కలిగిన సందర్భములలో--

(ఏ) ఏ కార్యాలయములను పబ్లికు కార్యాలయములుగా భావించవలెనో రాజ్య ప్రభుత్వము నిర్ధారణ చేయవచ్చును, మరియు

(బి) ఏ వ్యక్తులను పబ్లికు కార్యాలయముల బాధ్యతవహించిన వ్యక్తులుగా భావించవలెనో రాజ్య ప్రభుత్వము నిర్ధారణ చేయవచ్చును.

34. పది పైసలకు మించని సుంకము విధింపదగిన ఏదేని రసీదు స్టాంపు లేకుండ ఏదేని ప్రభుత్వ ఖాతాను ఆడిటు చేయుటలో ఎవరేని అధికారికి ఇవ్వజూపబడిన యెడల లేక అట్టి సమక్షమున దాఖలు చేయబడినయెడల, అట్టి అధికారి తన వివేచనానుసారము, ఆ పత్రమును పరిబద్ధము చేయుటకు బదులు, దానిపై తగు రీతిగా స్టాంపుపెట్టిన రసీదు ఉంచమని కోరవచ్చును.

స్టాంపు లేని రసీదులను గూర్చి ప్రత్యేక నిబంధన.

35. సుంకము విధింపదగిన ఏ పత్రమును గాని అది తగురీతి స్టాంపుగల పత్రమైయున్ననే తప్ప, శాసనము ద్వారా గాని పక్షకారుల సమ్మతితో గాని సాక్ష్యము తీసికొనుటకు ప్రాధికారము గల ఏ వ్యక్తియైనను సాక్ష్యములో స్వీకరించరాదు లేక ఎవరేని అట్టి వ్యక్తి, లేక ఎవరేని పబ్లికు అధికారి దానిపై చర్య తీసికొనరాదు లేక దానిని రిజిస్టరు చేయరాదు లేక అధిప్రమాణీకరించరాదు:

తగురీతి స్టాంపు లేని పత్రములు సాక్ష్యము మొదలైన వాటిలో స్వీకారయోగ్యములు కావు.

అయితే--

(ఏ) పది పైసలకు మించని సుంకము మాత్రమే విధింపదగిన పత్రము కానట్టి ఏదైన పత్రమును, లేక ఏదైన వినిమయపత్రమును లేక ప్రామిసరీ నోటును, న్యాయమైన మినహాయింపులన్నిటికి లోబడి, దానిపై విధింపదగు సుంకము, లేక తక్కువ స్టాంపుగల పత్రము విషయములో, అట్టి సుంకము పూర్తి కావలసిన మొత్తము, మరియు పదునైదు రూపాయల శాస్తి, లేక సరియైన సుంకము లేక దానిలో తక్కువగా ఉన్న భాగము పదునైదు రూపాయలకు మించు నపుడు అట్టి సుంకమునకు లేక భాగమునకు పదిరెట్లకు సమానమైన మొత్తము చెల్లించబడిన మీదట, సాక్ష్యములో స్వీకరించవలెను;

(బి) ఎవరి నుండి స్టాంపు గల రసీదు అడుగుటకు వీలుండెడిదో అట్టి ఎవరేని వ్యక్తి స్టాంపులేని రసీదు నిచ్చినయెడల మరియు అట్టి రసీదు స్టాంపు గలదైనచో అతనికి విరుద్ధముగ సాక్ష్యములో స్వీకారయోగ్యమైయుండెడిదైన యెడల, అపుడు, అది, అతనికి విరుద్ధముగ సాక్ష్యములో, దానిని దాఖలుచేయు వ్యక్తి శాస్తిగ మూడు రూపాయలను చెల్లించిన మీదట, స్వీకారయోగ్యమైనదగును.

(సి) రెండు, లేక అంతకెక్కువ జాబులతో కూడియుండు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా ఏ రకపుదైనను కాంట్రాక్టు లేక కరారు చేసికొనబడియుండి ఆ జాబులలో ఏదేని ఒక దానిపై సరియైన స్టాంపు ఉన్నయెడల, ఆ కాంట్రాక్టును లేక కరారును తగురీతి స్టాంపుగల దానిగా భావించవలెను;

1898 లోని 5.

(డి) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 యొక్క అధ్యాయము 12 లేక అధ్యాయము 36 క్రింది చర్యకానట్టి, ఒక క్రిమినలు న్యాయస్థానములోని ఏదైన చర్యలో ఏదైన పత్రమును సాక్ష్యములో స్వీకరించుటను, దీనిలో నున్నదేదియు నివారించదు;

(ఈ) ఏదేని పత్రము, ప్రభుత్వము, లేక ప్రభుత్వము తరఫున నిష్పాదించినదైనపుడు, లేక అది ఈ చట్టము యొక్క 32వ పరిచ్ఛేదము ద్వారా గాని ఏదేని ఇతర నిబంధన ద్వారా గాని నిబంధించబడినట్లు కలెక్టరు ధృవపత్రము కలిగియున్నదైనయెడల, ఆ పత్రమును ఏ న్యాయస్థానములో గాని స్వీకరించుటను, దీనిలో నున్నదేదియు నివారించదు.

పత్రమును స్వీకరించుటను ప్రశ్నించకూడని సందర్భము.

36. ఏదైన పత్రమును సాక్ష్యములో స్వీకరించినయెడల, అట్టి స్వీకరణను, 61వ పరిచ్ఛేదములో నిబంధించినట్లు తప్ప, అదే దావా, లేక చర్యయొక్క ఏ దశయందైనను, ఆ పత్రమునకు తగురీతిగా స్టాంపు పెట్టలేదను కారణముపై ప్రశ్నించరాదు.

సరియైన స్టాంపుపెట్టని పత్రమును స్వీకరించుట.

37. ఏదైన పత్రము చాలినంత మొత్తమునకు స్టాంపు కలిగియున్నను అది సరియైన రకపు స్టాంపు కానియెడల, దానిపై ఏ సుంకము విధింపదగినదో ఆ సుంకము చెల్లించబడిన మీదట అది తగురీతి స్టాంపుకలదని ధ్రువీకరించవచ్చుననియు, అట్లు ధ్రువీకరించిన ఏ పత్రమునైనను దానిని నిష్పాదించిన తేదీ నుండి తగురీతి స్టాంపు కలదిగా భావించవలెననియు నిబంధన చేయుచు రాజ్య ప్రభుత్వము నియమములు చేయవచ్చును.

పరిబద్ధము చేసిన పత్రములపై స్టాంపు పెట్టుటకు కలెక్టరు అధికారము.

38. (1) 33వ పరిచ్ఛేదము క్రింద ఏదైన పత్రమును పరిబద్ధము చేయు వ్యక్తి శాసనము ద్వారా గాని పక్షకారుల సమ్మతితో గాని సాక్ష్యము తీసికొనుటకు ప్రాధికారము కలిగియుండి, 35వ పరిచ్ఛేదము ద్వారా నిబంధించబడినట్లు శాస్తి గాని 37వ పరిచ్ఛేదము ద్వారా నిబంధింపబడినట్లు సుంకముగాని చెల్లించబడిన మీదట అట్టి పత్రమును సాక్ష్యములో స్వీకరించినపుడు, అతడు అట్టి పత్రము యొక్క అధిప్రమాణీకృత నకలును, దాని విషయమున విధించిన సుంకమును మరియు శాస్తి మొత్తమును తెలుపుచు వ్రాతమూలకమైన ధ్రువపత్రమును కలెక్టరుకు పంప వలెను మరియు అట్టి మొత్తమును కలెక్టరుకు గాని ఈ విషయమున అతడు నియమించు ఇతర వ్యక్తికిగాని పంపవలెను.

(2) ప్రతియొక ఇతర సందర్భములోను, ఏదైన పత్రమును అట్లు పరిబద్ధముచేయు వ్యక్తి దాని మూలప్రతిని కలెక్టరుకు పంపవలెను.

38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద చెల్లించిన శాస్తిని వాపసు చేయుటకు కలెక్టరు అధికారము.

39. (1) ఏదేని పత్రపు నకలు 38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద కలెక్టరుకు పంపబడినపుడు, అతడు సబబని తలచినచో, అట్టి పత్రము విషయమున చెల్లించబడిన శాస్తిలో అయిదు రూపాయలకు మించియున్న భాగమును వాపసు చేయవచ్చును.

(2) అట్టి పత్రము 13వ పరిచ్ఛేదమును లేక 14వ పరిచ్ఛేదమును ఉల్లంఘించి వ్రాయబడినందున మాత్రమే పరిబద్ధము చేయబడినపుడు, అట్లు చెల్లింపబడిన మొత్తము శాస్తిని కలెక్టరు వాపసు చేయవచ్చును.

పరిబద్ధము చేసిన పత్రముల విషయములో చర్యతీసికొను పద్ధతి.

40. (1) కలెక్టరు పది పైసలకు మించని సుంకము మాత్రమే విధింపదగిన పత్రముగాని, ఒక వినిమయపత్రము గాని ప్రామిసరీ నోటుగాని కానట్టి ఏదైన పత్రమును 33వ పరిచ్ఛేదము క్రింద పరిబద్ధము చేసినపుడు లేక 38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద పంపబడిన ఏదైన పత్రము తనకు అందినపుడు అతడు, ఈ క్రింది ప్రక్రియను పాటించవలెను:-

(ఏ) అట్టి పత్రము తగురీతి స్టాంపుగలదని లేక సుంకము విధించ దగినదికాదని అతడు అభిప్రాయపడినచో, అతడు, అది తగురీతి స్టాంపుగలదని, లేక సందర్భానుసారముగ అది అట్లు సుంకము విధించదగినదికాదని దానిపై పృష్ఠాంక నము చేయుట ద్వారా ధ్రువీకరించవలెను;

(బి) అట్టి పత్రము సుంకము విధింపదగినదైయుండియు తగురీతి స్టాంపు పెట్టినదికాదని అతడు అభిప్రాయపడినచో, అతడు, సరియైన సుంకము లేక సరియైన సుంకము పూర్తియగుటకు కావలసిన మొత్తము, మరియు అయిదు రూపాయల శాస్తి, లేక అతడు సబబని తలచినచో, సరియైన సుంకపు మొత్తమునకు లేక దానిలో తక్కువగానున్న భాగమునకు పదిరెట్లకు మించని మొత్తమును, అట్టి మొత్తము అయిదు రూపాయలకు మించునదైనను తక్కువగునదైనను సరే, చెల్లించవలెనని కోరవలెను:

అయితే, అట్టి పత్రమును 13వ పరిచ్ఛేదమును లేక 14వ పరిచ్ఛేదమును ఉల్లంఘించి వ్రాయబడినందున మాత్రమే పరిబద్ధము చేసినపుడు, కలెక్టరు, సబబని తలచినచో, ఈ పరిచ్ఛేదము క్రింద విహితము చేయబడిన మొత్తము శాస్తిని మాఫీ చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) క్రింది ప్రతియొక ధ్రువపత్రము ఈ చట్టము నిమిత్తము అందు తెలిపిన విషయములకు నిశ్చాయక సాక్ష్యమైయుండును.

(3) ఏదేని పత్రమును 38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద కలెక్టరుకు పంపినయెడల, కలెక్టరు దానిని గూర్చి ఈ పరిచ్ఛేదము ద్వారా నిబంధించినట్లు చర్యతీసికొనిన మీదట, దానిని పరిబద్ధము చేయు అధికారికి వాపసు పంపవలెను.

తగురీతి స్టాంపు లేకుండుట ఉద్దేశపూర్వకముగా జరుగనట్టి పత్రములు.

41. పది పైసలకు మించని సుంకము మాత్రమే విధింపదగిన ఏదేని పత్రము గాని, వినిమయపత్రము, లేక ప్రామిసరీ నోటుగాని కానట్టిదియు సుంకము విధింప దగినదియు అయియుండి తగురీతి స్టాంపులేని ఏదైన పత్రమును దానిని నిష్పాదించిన లేక మొట్టమొదట నిష్పాదించిన తేదీ నుండి ఒక సంవత్సరము లోపల ఏ వ్యక్తి యైనను తనంతతానే కలెక్టరు సమక్షమున దాఖలు చేయుటయు, అట్టి పత్రము నకు తగురీతి స్టాంపు పెట్టలేదను విషయమును అట్టి వ్యక్తి కలెక్టరు దృష్టికి తీసికొనివచ్చి సరియైన సుంకమును లేక ఆ సుంకము పూర్తియగుటకు కావలసిన మొత్తమును కలెక్టరుకు చెల్లింపజూపుటయు అట్టి పత్రమునకు తగురీతి స్టాంపు పెట్టకుండుట ఉద్దేశపూర్వకముగా చేసినదికాదని, పొరపాటువలన లేక అత్యావశ్యకత

వలన జరిగినదని కలెక్టరు అభిప్రాయపడుటయు జరిగినచో కలెక్టరు, 33వ మరియు 40వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనుటకు బదులు అట్టి మొత్తమును తీసికొని ఇందు ఇటు పిమ్మట విహితము చేయబడినట్లు చర్యతీసికొనవలెను.

35వ, 40వ లేక 41వ పరిచ్ఛేదము క్రింద సుంకము చెల్లించబడిన పత్రములపై పృష్ఠాంకనము.

42. (1) ఏదేని పత్రము విషయమున విధించదగు సుంకము మరియు శాస్తి ఏదేని ఉన్నచో అది 35వ, 40వ లేక 41వ పరిచ్ఛేదము క్రింద చెల్లించబడినపుడు, అట్టి పత్రమును సాక్ష్యములో స్వీకరించు వ్యక్తి, లేక సందర్భానుసారముగ కలెక్టరు, ఆ పత్రము విషయమున సరియైన సుంకమును, లేక సందర్భానుసారముగ సరియైన సుంకము మరియు శాస్తి ఒక్కొక్కదాని మొత్తమును తెలుపుచు విధించబడినదనియు మరియు వాటిని చెల్లించు వ్యక్తి పేరు మరియు నివాసమును ఆ పత్రముపై పృష్ఠాంకనముచేసి ధ్రువీకరించవలెను.

(2) అట్లు పృష్ఠాంకనము చేయబడిన ప్రతియొక పత్రము, అటుపై, సాక్ష్యములో స్వీకారయోగ్యమైయుండును మరియు అది తగురీతి స్టాంపుగలదై యుండిన ఎట్లో అట్లే దానిని రిజిస్టరుచేసి దానిపై చర్యతీసికొని దానిని అధిప్రమాణీకరించవలెను మరియు దానిని పరిబద్ధము చేయు అధికారి చేతికి అది ఎవరి స్వాధీనము నుండి వచ్చినదో ఆ వ్యక్తికి, లేక అతడు ఆదేశించునట్టి వ్యక్తికి అతడు ఈ విషయమున దరఖాస్తు పెట్టుకొనిన మీదట ఇచ్చివేయవలెను:

అయితే,--

(ఏ) 35వ పరిచ్ఛేదము క్రింద సుంకమును మరియు శాస్తిని చెల్లించిన మీదట సాక్ష్యములో స్వీకరించిన పత్రమేదియు, అట్లు పరిబద్ధము చేయు తేదీ నుండి ఒక మాసము గడవకముందు, లేక దానిని ఇంకను ఆపియుంచుకొనుట ఆవశ్యకమని కలెక్టరు ధ్రువీకరించి అట్టి ధ్రువీకరణను రద్దు చేయకున్నచో, అట్లు ఇచ్చివేయరాదు;

1882 లోని 14.

(బీ) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు సివిలు ప్రక్రియా స్మృతిలోని 144వ పరిచ్ఛేదపు ఖండము 3కు భంగము కలిగించదు.

స్టాంపు శాసనమునకు విరుద్ధమైన అపరాధములకు అభియోగము తెచ్చుట.

43. ఏదేని పత్రము విషయమున ఈ అధ్యాయము క్రింద చర్యలు జరిపినందున లేక శాస్తి చెల్లించినందున, అట్టి పత్రము విషయమున స్టాంపు శాసనమునకు విరుద్ధమైన అపరాధము చేసినట్లు కాన్పించిన ఏ వ్యక్తిపైనైనను అభియోగము తెచ్చుటకు అడ్డంకి కాదు:

అయితే, అట్టి శాస్తి చెల్లించబడినట్టి పత్రము విషయములో అట్టి అభియోగమేదియు, ఆ అపరాధము సరియైన సుంకము చెల్లించుటను తప్పించుకొను ఉద్దేశముతో చేయబడినదని కలెక్టరుకు కాన్పించిననే తప్ప, తేబడరాదు.

సుంకమును, లేక శాస్తిని చెల్లించు వ్యక్తులు దానిని కొన్ని సందర్భములలో వసూలు చేసికొనవచ్చును.

44. (1) ఏదేని పత్రము విషయములో ఎవరేని వ్యక్తి, ఏదేని సుంకమును లేక శాస్తిని 35వ, 37వ, 40వ లేక 41వ పరిచ్ఛేదము క్రింద చెల్లించియుండి, కరారు ననుసరించి గాని 29వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద గాని లేక అట్టి పత్రమును నిష్పాదించిన సమయమున అమలులో నుండు ఏదైన ఇతర అనుశాసనపు నిబంధనల క్రింద గాని అట్టి పత్రమునకు సరియైన స్టాంపు సమకూర్చుటకైన వ్యయమును భరించవలసిన బాధ్యత వేరొక వ్యక్తిదైయుండినపుడు, అట్లు చెల్లించిన సుంకమును లేక శాస్తి మొత్తమును అట్టి వేరొక వ్యక్తి నుండి వసూలు చేసికొనుటకు మొదట తెలిపిన వ్యక్తికి హక్కు ఉండును.

(2) అట్టి వసూలు నిమిత్తము, ఈ చట్టము క్రింద అట్టి పత్రము విషయమున ఇవ్వబడిన ఏదేని ధ్రువపత్రము, అందు ధ్రువీకరించిన విషయములకు నిశ్చాయక సాక్ష్యమైయుండును.

(3) అట్టి వ్యక్తులు పక్షకారులైయున్నట్టి మరియు అట్టి పత్రము సాక్ష్యములో ఇవ్వబడియున్నట్టి ఏదేని దావా లేక చర్యలో ఖర్చులను గూర్చిన ఏదేని ఉత్తరువులో ఆ మొత్తమును, న్యాయస్థానము సబబని తలచినచో, చేర్చవచ్చును, న్యాయస్థానము ఆ మొత్తమును అట్టి ఉత్తరువులో చేర్చినచో ఆ మొత్తమును వసూలు చేయుటకు మరెట్టి చర్యలు జరుపుటకు వీలులేదు.

45. (1) 35వ పరిచ్ఛేదము లేక 40వ పరిచ్ఛేదము క్రింద ఏదేని శాస్తి చెల్లించబడినయెడల, ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి, ఆ చెల్లింపు తేదీ నుండి ఒక సంవత్సరము లోపల వ్రాతమూలకముగ దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, అట్టి శాస్తిని పూర్తిగాగాని అందు కొంత భాగముగాని వాపసు చేయ వచ్చును.

కొన్ని సందర్భము లలో శాస్తిని లేక మించియున్న సుంకమును వాపసు చేయుటకు రెవెన్యూ ప్రాధికారికి అధికారము.

(2) ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి అభిప్రాయములో శాసన సమ్మతముగా విధింపదగిన దానికి మించి స్టాంపు సుంకము విధించబడి 35వ పరిచ్ఛేదము లేక 40వ పరిచ్ఛేదము క్రింద చెల్లించబడియుండినయెడల, అట్టి ప్రాధికారి, దానిని విధించుచు ఉత్తరువు చేసిన మూడు మాసములలోపల వ్రాత మూలకముగా దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, ఆ మించిన మొత్తమును వాపసు చేయవచ్చును.

46. (1) 38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద కలెక్టరుకు పంపిన ఏదేని పత్రము రవాణాలో పోయినచో, నాశమైనచో లేక పాడైపోయినచో, దానిని పంపు వ్యక్తి అది అట్లు పోయినందుకు, నాశమైనందుకు లేక పాడైపోయినందుకు బాధ్యుడుకాడు.

38వ పరిచ్ఛేదము క్రింద పంపిన పత్రములు పోయినపుడు బాధ్యత లేకుండుట.

(2) ఏదేని పత్రమును అట్లు పంపనున్నపుడు, దానిని పరిబద్ధముచేయు వ్యక్తి చేతికి అది ఎవరి నుండి వచ్చినదో ఆ వ్యక్తి ఆ పత్రము నకలు నొకదానిని తన ఖర్చుపై తయారు చేయవలెననియు అట్టి పత్రమును పరిబద్ధము చేయు వ్యక్తి ఆ నకలును అధిప్రమాణీకరించవలెననియు కోరవచ్చును.

47. పది పైసలకు మించని సుంకము విధింపదగిన ఏదేని వినిమయ పత్రమును లేక ప్రామిసరీ నోటును స్టాంపు లేకుండ చెల్లింపు కొరకు దాఖలు చేసినపుడు, అది అట్లు ఎవరికి దాఖలు చేయబడినదో ఆ వ్యక్తి దానికి అవసరమైన అంటించు స్టాంపును పెట్టవలెను, మరియు దానిని ఇందు ఇంతకు పూర్వము నిబంధించబడిన రీతిగా రద్దు చేసిన మీదట, అట్టి వినిమయ పత్రముపై లేక ప్రామిసరీ నోటుపై చెల్లించవలసిన పైకమును చెల్లించవచ్చును, మరియు ఆ సుంకమును ఎవరు చెల్లించవలసియుండెనో ఆ వ్యక్తిపై ఆ సుంకమును ప్రభారము చేయవచ్చును, లేక దానిని పైన చెప్పినట్లు చెల్లించదగు పైకము నుండి పట్టు కొనవచ్చును; అట్టి పత్రమును, లేక నోటును, ఆ సుంకమునకు సంబంధించినంత వరకు సరియైనదిగను శాసనమాన్యమైనదిగను భావించవలెను:

తనకు అందినట్టి స్టాంపు లేని వినిమయ పత్రములకును ప్రామిసరీ నోట్లకును స్టాంపు వేయుటకు దానిని చెల్లించు వ్యక్తి అధికారము.

అయితే, దీనిలో నున్నదేదియు, ఏ వ్యక్తినైనను అతడు అట్టి పత్రము లేక నోటు విషయమున పాత్రుడగునట్టి ఏదేని శాస్తి లేక చర్య నుండి విముక్తుని చేయదు.

సుంకముల మరియు శాస్తుల వసూలు.

48. ఈ అధ్యాయము క్రింద చెల్లించవలసిన అన్ని సుంకములను, శాస్తులను మరియు ఇతర మొత్తములను అవి ఎవరి నుండి రావలసియున్నవో ఆ వ్యక్తి చరాస్తిని జప్తుచేసి విక్రయించుట ద్వారా గాని భూమి శిస్తు బకాయిల వసూలు కొరకు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర ప్రక్రియ ద్వారా గాని కలెక్టరు వసూలు చేయవచ్చును.

## అధ్యాయము 5

## కొన్ని సందర్భములలో స్టాంపులకై రాయితీలు

చెడిపోయిన స్టాంపులకై రాయితీ.

49. కావలసిన సాక్ష్యమును గూర్చి గాని చేయవలసిన పరిశీలనను గూర్చి గాని రాజ్య ప్రభుత్వము చేయు నియమములకు లోబడి కలెక్టరు, 50వ పరిచ్ఛేదములో విహితము చేసిన కాలావధిలోపల దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, మరియు ఆ సంగతులను గూర్చి తాను తృప్తిచెందినచో, ఇందు ఇటు పిమ్మట పేర్కొనిన సందర్భములలో చెడిపోయిన నిముద్రిత స్టాంపులకై రాయితీ ఇవ్వవచ్చును; ఆ కేసు లేవనగా:-

(ఏ) ఏదేని కాగితముపై గల స్టాంపు, ఆ కాగితముపై వ్రాసిన ఏదేని పత్రమును ఎవరేని వ్యక్తి నిష్పాదించుటకు పూర్వము, ఏమరుపాటువలనను అనుద్దిష్టముగాను చెడిపోయినపుడు తుడిచి వేయబడినపుడు లేక వ్రాత పొరపాటు వలన గాని మరేదేని ఇతర విధముగా గాని ఉద్దేశించిన ప్రయోజనమునకు పనికి రాకుండపోయినపుడు;

(బీ) పూర్తిగాగాని కొంత భాగముగాని వ్రాయబడినను దాని పక్షకారు ఎవరును సంతకము చేయనట్టి, లేక నిష్పాదించనట్టి ఏదేని దస్తావేజుపై గల స్టాంపు;

(సీ) అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లింపవలసిన వినిమయ పత్రముల లేక ప్రామిసరీనోట్ల విషయములో--

(1) డ్రాయరుచే లేక అతని తరఫున సంతకము చేయబడినను స్వీకరించబడని లేక ఏ రీతిగాను ఉపయోగించబడని, లేక స్వీకరణకై ఇవ్వజూపుట కొరకు కానట్టి ఏదేని ఇతర ప్రయోజనముల కొరకు అతని చేతిలో లేకుండునట్లు ఇచ్చివేయబడని ఏదేని వినిమయపత్రముపై గల స్టాంపు:

అయితే, అట్టి ఏదేని స్టాంపు నిముద్రితమైయున్నట్టి కాగితముపై ఆ తరువాత వ్రాయబడు ఏదేని వినిమయపత్రము యొక్క స్వీకరణగా లేక స్వీకరణ కొరకు ఉద్దేశింపబడిన ఏదేని సంతకము ఆ కాగితముపై ఉండకూడదు.

(2) పత్ర రచయితచే గాని అతని తరఫున గాని సంతకము చేయబడినను ఏ రీతిగాను ఉపయోగించబడని లేక అతని వద్ద లేకుండునట్లు ఇచ్చివేయబడని ఏదేని ప్రామిసరీ నోటుపై గల స్టాంపు;

(3) అట్టి ఏదేని వినిమయ పత్రము యొక్క లేక ప్రామిసరీ నోటు యొక్క డ్రాయరుచే లేక అతని తరఫున సంతకము చేయబడి, ఒక వినిమయ పత్రమైయున్నందున స్వీకరణకై సమర్పించినప్పటికిని లేక స్వీకరించబడినప్పటికిని లేక పృష్ఠాంకనము చేయబడినప్పటికిని, లేక ఒక ప్రామిసరీ నోటు అయి యున్నందున చెల్లింపుదారుకు (పేయీకి) ఇచ్చి వేయబడినప్పటికిని, ఏదేని వదలివేత లేక పొరపాటు వలన చెడిపోయిన, లేక నిరుపయోగమైపోయిన అట్టి ఏదేని వినిమయ పత్రము కొరకు లేక ప్రామిసరీనోటు కొరకు ఉపయోగించిన, లేక ఉపయోగించుటకు ఉద్దేశించిన స్టాంపు. అయితే పైన చెప్పబడినట్టి వదలివేత లేక పొరపాటు యొక్క దిద్దుబాటు తప్ప ఇతర వివరములన్నియు అవే అయియున్నట్టియు పూర్తిచేయబడి తగురీతి స్టాంపు గలదైనట్టియు వినిమయ పత్రమును లేక ప్రామిసరీనోటును, ఆ చెడిపోయిన ఆ పత్రము లేక నోటుతోపాటు దాఖలు చేయవలెను.

(డి) ఈ క్రింద సందర్భములలో, పత్రము యొక్క ఏ పక్షకారునైనను నిష్పాదించిన పత్రమునకు ఉపయోగించిన స్టాంపు:–

(1) ఆ పత్రము మొదటి నుండియు శాసనరీత్యా పూర్తిగా ప్రభావ శూన్యమైనదని ఆ తరువాత కనుగొనబడినది;

(2) ఆ పత్రము, అందుగల ఏదేని పొరపాటు లేక తప్పు కారణముగ, అది మొదట ఉద్దేశించిన ప్రయోజనము కొరకు పనికిరాదని ఆ తరువాత కనుగొన బడినది;

(3) ఆ పత్రమును నిష్పాదించవలసిన వ్యక్తి, దానిని నిష్పాదించకుండ మరణించిన కారణముగ లేక ఆ వ్యక్తి దానిని నిష్పాదించుటకు నిరాకరించిన కారణముగ అది, ఉద్దేశించిన వ్యవహారము ప్రతిపాదిత ప్రరూపములో జరుగు నట్లుగా, పూర్తి చేయబడజాలదు;

(4) ఆ పత్రమును ఒక ప్రధాన పక్షకారు నిష్పాదించనందునను అతడు దానిపై సంతకము చేయుటకు అయోగ్యుడైనందునను లేక నిరాకరించినందునను, అది ఏ ప్రయోజనము కొరకు ఉద్దేశింపబడినదో అందు కొరకు అసంపూర్ణము మరియు చాలనిది అయియున్నది.

(5) ఆ పత్రము క్రింద వ్యవహరించుటకు గాని తద్వారా ప్రతిభూతి కల్పించుటకు ఉద్దేశించిన డబ్బును అప్పిచ్చుటకు గాని ఎవరేని వ్యక్తి నిరాకరించిన కారణమున, లేక తద్వారా ఇచ్చిన ఏదేని పదవిని నిరాకరించిన లేక స్వీకరించని కారణమున అది ఉద్దేశించిన ప్రయోజనమును నెరవేర్చుటకు పూర్తిగా ప్రభావము లేనిదైపోయినది.

(6) ఆ పత్రము ద్వారా జరుపుటకు ఉద్దేశించిన వ్యవహారము, అదే పక్షకారుల మధ్య మరియు విలువలో అంతకు తక్కువకాని స్టాంపు కలిగియున్న ఏదేని ఇతర పత్రము ద్వారా జరుపబడిన పర్యవసానముగా అది నిరుపయోగమై పోయినది;

(7) అది తక్కువ విలువద్యైయున్నది, మరియు తద్వారా జరుపుటకు ఉద్దేశించిన వ్యవహారము అదే పక్షకారుల మధ్య మరియు విలువలో అంతకు తక్కువ కాని స్టాంపు కలిగియున్న ఏదేని ఇతర పత్రము ద్వారా జరుపబడినది;

(8) అది ఏమరపాటువలనను అనుద్దిష్టముగాను చెడిపోయినది మరియు దానికి బదులు వేరొక పత్రము అదే పక్షకారుల మధ్య రూపొందించబడి అదే ప్రయోజనము కొరకు నిష్పాదించబడి తగురీతి స్టాంపు వేయబడినది:

అయితే, నిష్పాదించిన పత్రము విషయములో, ఆ పత్రము సాక్ష్యములో ఇవ్వగలిగియుండెడి, లేక దాఖలు చేయగలిగియుండెడి లేక ఇవ్వబడిన లేక దాఖలు చేయబడిన శాసనబద్ధ చర్య ఏదియు ప్రారంభించబడి యుండరాదు, మరియు ఆ పత్రము రద్దుకొరకై దాఖలు చేయబడియుండవలెను.

<u>విశదీకరణము</u>:- ఏదేని పత్రముపై విధింపదగు పూర్తి సుంకము చెల్లించబడినదని 32వ పరిచ్ఛేదము క్రింద కలెక్టరు ఇచ్చిన ధ్రువపత్రము, ఈ పరిచ్ఛేదపు అర్థములో నిముద్రిత స్టాంపు అయియుండును.

40వ పరిచ్ఛేదము క్రింద రాయితీ కొరకు దరఖాస్తు ఎప్పుడు పెట్టుకొనవలెను.

50. 49వ పరిచ్ఛేదము క్రింద ఈ క్రింది కాలావధులలోపల రాయితీ కొరకు దరఖాస్తు పెట్టుకొనవలెను, అనగా,--

(1) ఖండము (డి) (5)లో పేర్కొనిన విషయములలో, పత్రపు తేదీ నుండి రెండు మాసముల లోపల;

(2) ఏ పత్రముగాని దాని పక్షకారులెవరిచేతను నిష్పాదించబడి యుండనట్టి స్టాంపు కాగితము విషయములో, ఆ స్టాంపు చెడిపోయిన పిమ్మట ఆరు మాసములలోపల;

(3) ఏ పత్రము గాని దాని పక్షకారులెవరిచేనైనను నిష్పాదింపబడిన స్టాంపు కాగితము విషయములో, ఆ పత్రపు తేదీకి పిమ్మట ఆరు మాసముల లోపల, లేక దానికి తేదీ వేయనిచో దానిని మొట్టమొదట నిష్పాదించిన వ్యక్తిచే లేక దానిని అతడు మాత్రమే నిష్పాదించిన వ్యక్తిచే అది నిష్పాదించబడిన పిమ్మట ఆరు మాసముల లోపల:

అయితే;--

(ఏ) చెడిపోయిన పత్రము చాలిన కారణములనుబట్టి భారతదేశము వెలుపలకు పంపబడినపుడు అది భారతదేశము లోనికి వాపసు వచ్చిన పిమ్మట ఆరు మాసముల లోపల ఆ దరఖాస్తు చేయవచ్చును:

(బి) ఏ పత్రమునకు బదులు వేరొక పత్రము నిష్పాదించబడినదో ఆ పత్రము, అనివార్య కారణములనుబట్టి పైన తెలిపిన కాలావధి లోపల రద్దు కొరకై దాఖలు చేయబడజాలనపుడు, అట్లు బదులుగా నిష్పాదించబడిన పత్రమును నిష్పాదించిన తేదీకి పిమ్మట ఆరు మాసములలోపల ఆ దరఖాస్తు చేయవచ్చును.

**నిగమములకు ఇక అక్కరలేని అచ్చు ప్రరూపముల విషయములో రాయితీ.**

51. ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి, లేక ఈ విషయమున ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారిచే అధికారము పొందినచో కలెక్టరు, ఎవరేని బ్యాంకరుచే లేక ఏదేని నిగమిత కంపెనీచే లేక ఇతర నిగమనికాయముచే ఉపయోగించబడెడి పత్రముల అచ్చు ప్రరూపములు ఏదేని చాలిన కారణమునుబట్టి సదరు బ్యాంకరుకు, కంపెనీకి లేక నికాయమునకు ఇక అక్కరలేకుండ పోయినచో, అట్టి ప్రరూపములకు ఉపయోగించబడెడి స్టాంపు కాగితముల కొరకు కాలపరిమితి ఏదియు లేకుండ రాయితీ ఇవ్వవచ్చును: అయితే అట్టి స్టాంపు కాగితముల విషయమున సుంకము తగురీతిగా చెల్లించబడినదని తృప్తిచెందవలెను.

**తప్పుగా ఉపయోగించిన స్టాంపులకు రాయితీ.**

52. (ఏ) ఎవరేని వ్యక్తి, సుంకము విధించదగు ఏదేని పత్రమునకు, ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా అట్టి పత్రము కొరకు విహితపరచిన రకపుదికానట్టి స్టాంపును లేక అవసరమైన దాని కంటె ఎక్కువ విలువగల స్టాంపును ఏమరపాటున ఉపయోగించినపుడు, లేక ఎట్టి సుంకము గాని విధింపదగియుండని పత్రమునకు ఏమరపాటున ఏదేని స్టాంపును ఉపయోగించినపుడు, లేక

(బీ) ఒక పత్రము కొరకు ఉపయోగించిన ఏదేని స్టాంపు, ఆ పత్రము 13వ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘించి వ్రాయబడినందున 15వ పరిచ్ఛేదము క్రింద ఏమరపాటు వలన నిరుపయోగమైపోయినపుడు

ఆ పత్రపు తేదీకి పిమ్మట ఆరు మాసముల లోపల, లేక దానికి తేదీ వేయనిచో దానిని నిష్పాదించిన పిమ్మట ఆరు మాసముల లోపల, దానిని మొట్టమొదట నిష్పాదించిన వ్యక్తిచే లేక దానిని అతడు మాత్రమే నిష్పాదించిన వ్యక్తిచే దరఖాస్తు చేయబడిన మీదట మరియు ఆ పత్రము, సుంకము విధింపదగినదైనచో, సరియైన సుంకముతో తిరిగి స్టాంపు వేయడిన మీదట కలెక్టరు అట్లు దురుపయోగము చేయబడిన, లేక పనికిరానిదైపోయిన స్టాంపును రద్దుచేసి చెడిపోయిన దాని వలె దానికి రాయితీ ఇవ్వవచ్చును.

**చెడిపోయిన, లేక తప్పుగా ఉపయోగించిన స్టాంపులకు రాయితీ ఇచ్చు పద్ధతి.**

53. చెడిపోయిన లేక తప్పుగా ఉపయోగించిన స్టాంపులకు రాయితీ ఇచ్చిన సందర్భములో కలెక్టరు, వాటికి బదులు--

(ఏ) అదే రకపు మరియు అంతే విలువగల ఇతర స్టాంపులను ఇవ్వవచ్చును; లేక

(బీ) కోరబడినచో మరియు తాను సబబని తలచినచో అంతే విలువ మొత్తమునకు ఏదేని ఇతర రకపు స్టాంపులను ఇవ్వవచ్చును; లేక

(సీ) తన వివేచనానుసారము, రూపాయి ఒక్కింటికి లేక రూపాయిలోని భిన్నమునకు పది పైసల చొప్పున పట్టుకొని అంతే విలువకు డబ్బు ఇవ్వవచ్చును.

**ఉపయోగమునకు అక్కర లేని స్టాంపులకు రాయితీ.**

54. ఏ వ్యక్తియైనను, చెడిపోనట్టి లేక ఉద్దేశించిన ప్రయోజనము కొరకు పనికిరానిదైపోనట్టి లేక నిరుపయోగము కానిదైనను దానితో తనకు వెంటనే ఎట్టి ఉపయోగము లేని స్టాంపును లేక స్టాంపులను తన స్వాధీనమునందు కలిగియున్నపుడు రద్దుకొరకు దానిని అట్టి వ్యక్తి అప్పగించిన మీదట మరియు--

(ఏ) అట్టి స్టాంపును లేక స్టాంపులను ఉపయోగించుటకు అట్టి వ్యక్తి సద్భావపూర్వకమైన ఉద్దేశముతో కొనుగోలు చేసినాడని, మరియు

(బీ) అతడు వాటికై పూర్తి వెల చెల్లించినాడని, మరియు

(సీ) అవి అట్లు అప్పగింపబడిన తేదీకి అవ్యవహిత పూర్వపు ఆరు మాసముల కాలావధి లోపల అట్లు కొనుగోలు చేయబడినవని కలెక్టరు తృప్తి చెందునట్లు రుజువు చేసినమీదట కలెక్టరు, రూపాయ ఒక్కింటికి, లేక రూపాయలో భిన్నమునకు పదిపైసల చొప్పున పట్టుకొని, అట్టి స్టాంపు లేక స్టాంపుల విలువకు డబ్బును ఆ వ్యక్తికి వాపసు చెల్లించవలెను:

అయితే, ఆ వ్యక్తి లైసెన్సు పొందిన స్టాంపుల అమ్మకందారు అయిన యెడల కలెక్టరు, తాను సబబని తలచినచో, పైన చెప్పినదేదియు పట్టుకొనకుండ, ఆ అమ్మకందారుచే వాస్తవముగ చెల్లించబడిన పైకమును తిరిగి చెల్లించవచ్చును.

అణాల విలువలో నున్న స్టాంపులకు రాయితీలు.

1858 లోని 19.

1906 లోని 3.

54-ఏ. 54వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, ఏ వ్యక్తియైనను తన స్వాధీనమునందు, నాలుగు అణాల లేక దాని గుణిజముల విలువగలవికానట్టి స్టాంపు లేక స్టాంపులను కలిగియుండి, ఆ స్టాంపు లేక స్టాంపులు చెడిపోకుండ ఉన్నపుడు, అట్టి వ్యక్తి ఆ స్టాంపును లేక స్టాంపులను భారత స్టాంపు (సవరణ) చట్టము, 1958 యొక్క ప్రారంభము నుండి ఆరు మాసముల లోపల కలెక్టరుకు అప్పగించిన మీదట, కలెక్టరు భారతీయ నాణెముల చట్టము, 1906 లోని 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనల ననుసరించి లెక్కకట్టి ఆ స్టాంపు లేక స్టాంపుల విలువకు డబ్బును; అట్టి వ్యక్తికి వాపసు చెల్లించవలెను.

శరణార్థి సహాయ స్టాంపులకు రాయితీ.

1973 లోని 13.

54-బీ. 54వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, ఏ వ్యక్తియైనను తన స్వాధీనమునందు, పరిచ్ఛేదము (3-ఏ)ను లుప్తము చేయుటకు పూర్వము ఆ పరిచ్ఛేదము ననుసరించి జారీచేసినట్టి "శరణార్థి సహాయ" అని వ్రాసియున్న స్టాంపులను కలిగియుండి ఆ స్టాంపులు చెడిపోకుండ ఉన్నపుడు, అట్టి వ్యక్తి ఆ స్టాంపులను శరణార్థి సహాయ పన్నుల (రద్దు) చట్టము, 1973 యొక్క ప్రారంభము నుండి ఆరు మాసముల లోపల కలెక్టరుకు అప్పగించిన మీదట, కలెక్టరు అట్టి వ్యక్తికి అట్టి స్టాంపుల విలువకు డబ్బును వాపసు చేయవలెను, లేదా వాటికి బదులు అంతే విలువగల ఇతర స్టాంపులు ఇవ్వవలెను:

అయితే రాజ్య ప్రభుత్వము, అట్లు వాపసు చేయుటకైన క్లెయిములను త్వరితముగా పరిష్కరించు సౌకర్యము కలిగించుటకు గాను, తాను సబబని తలచు నట్టి రీతిగా ఏదేని ఇతర ప్రక్రియను నిర్దిష్టపరచవచ్చును, అట్లు వాపసు పొందుటకై క్లెయిము చేయుటకు అట్టి ప్రక్రియను కూడ అనుసరించవచ్చును.

కొన్ని డిబెంచర్ల నవీకరణపై రాయితీ.

55. తగురీతి స్టాంపుగల ఏదేని డిబెంచరును అవే నిబంధనలపై ఒక క్రొత్త డిబెంచరును జారీచేయుట ద్వారా నవీకరించినపుడు, ఒక మాసములోపల, దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట కలెక్టరు, మూల డిబెంచరుపై గల స్టాంపు విలువను లేక క్రొత్త డిబెంచరుపై గల స్టాంపు విలువను వీటిలో ఏది తక్కువయగునో ఆ విలువను అట్టి డిబెంచరు జారీచేయు వ్యక్తికి వాపసు చెల్లించవలెను:

అయితే, మూల డిబెంచరు కలెక్టరు సమక్షమున దాఖలు చేయబడి, రాజ్య ప్రభుత్వము ఆదేశించు రీతిగా అతనిచే రద్దు చేయబడవలెను.

విశదీకరణము:- ఈ క్రింది మార్పులున్నప్పటికిని ఒక డిబెంచరును, ఈ పరిచ్ఛేదపు అర్థములో అవే నిబంధనలతో జారీచేయబడినదిగ భావించవలెను, అవేవనగా:-

(ఏ) ఒక మూల డిబెంచరు స్థానములో, ప్రతిభూతి కల్పింపబడిన అంతే వెరశి మొత్తమునకు రెండు లేక అంతకెక్కువ డిబెంచర్లను జారీచేయుట;

(బీ) రెండు లేక అంతకెక్కువ మూల డిబెంచర్ల స్థానములో, ప్రతిభూతి కల్పింపబడిన అంతే వెరశి మొత్తమునకు ఒక డిబెంచరును జారీచేయుట;

(సీ) నవీకరణ సమయమున మూల డిబెంచరుదారు పేరుకు బదులు మరొక డిబెంచరుదారు పేరును ఉంచుట; మరియు

(డీ) వడ్డీరేటును లేక దాని చెల్లింపు తేదీలను మార్చుట.

## అధ్యాయము 6

## నిర్దేశము మరియు పునరీక్షణ

ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి నియంత్రణ మరియు కేసును అతనికి వివరించుట.

56. (1) అధ్యాయము 4 మరియు అధ్యాయము 5ల క్రింద మరియు 26వ పరిచ్ఛేదమునకు గల మొదటి వినాయింపులోని ఖండము (ఏ) క్రింద కలెక్టరు వినియోగించదగు అధికారములు అన్ని సందర్భములలోను, ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి నియంత్రణకు లోబడియుండును.

(2) 31వ పరిచ్ఛేదము, 40వ పరిచ్ఛేదము లేక 41వ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించు ఎవరేని కలెక్టరుకు, ఏదేని పత్రముపై విధించదగు సుంకమును గూర్చి సందేహము కలిగినచో అతడు ఆ కేసు వివరణను రూపొందించి, దానిపై తన అభిప్రాయముతో సహా దానిని ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి నిర్ణయము నకై నిర్దేశించవచ్చును.

(3) అట్టి ప్రాధికారి ఆ కేసును పర్యాలోచించి దానిపై తన నిర్ణయము నకలు నొకదానిని ఆ కలెక్టరుకు పంపవలెను; ఆ కలెక్టరు అట్టి నిర్ణయమునకు అనుగుణముగా సుంకమును (ఏదైన ఉన్నచో) నిర్ధారణచేసి దానిని విధించుటకు చర్యతీసికొనవలెను.

కేసును ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి, ఉన్నత న్యాయ స్థానమునకు వివరించుట.

57. (1) ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి, 56వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (2) క్రింద తనకు నిర్దేశించబడిన లేక అన్యథా తన దృష్టికి తేబడిన ఏదేని కేసును వివరించి అట్టి కేసును దానిపై తన అభిప్రాయముతోసహా ఈ క్రింది ఉన్నత న్యాయస్థానములకు నిర్దేశించవచ్చును.

(ఏ) అది ఒక రాజ్యములో ఉత్పన్నమైనచో ఆ రాజ్యమునందలి ఉన్నత న్యాయస్థానమునకు;

(బీ) అది ఢిల్లీ సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో, ఢిల్లీ ఉన్నత న్యాయస్థానమునకు;

(సీ) అది అరుణాచలప్రదేశ్ లేక మిజోరాం సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో గౌహతి ఉన్నత న్యాయస్థానము (అస్సాం, నాగాల్యాండు, మేఘాలయ, మణిపూర్ మరియు త్రిపురల ఉన్నత న్యాయస్థానము)నకు;

(డీ) అది అండమాన్ మరియు నికోబారు దీవుల సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో కలకత్తా ఉన్నత న్యాయస్థానమునకు,

(ఈ) అది లక్షద్వీప్ సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో కేరళ ఉన్నత న్యాయస్థానమునకు,

(ఈఈ) అది చండీఘర్ సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో, పంజాబు మరియు హర్యానా ఉన్నత న్యాయస్థానమునకు,

(ఎఫ్) అది దాద్రా మరియు నాగర్‌హవేలి సంఘ రాజ్యక్షేత్రములో ఉత్పన్నమైనచో, బొంబాయి, ఉన్నత న్యాయస్థానమునకు,

(2) అట్టి ప్రతి కేసుపై, అది ఏ ఉన్నత న్యాయస్థానమునకు నిర్దేశించబడినదో ఆ ఉన్నత న్యాయస్థానములోని ముగ్గురికి తక్కువ కాని న్యాయమూర్తులు నిర్ణయము ఒసగవలెను మరియు అభిప్రాయభేదమున్న సందర్భములో అధిక సంఖ్యాకుల అభిప్రాయము చెల్లుబాటు కలిగియుండును.

వివరించబడిన కేసును గూర్చి అదనపు వివరములు తెప్పించుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము.

58. కేసులోగల వివరణల ద్వారా లేవదీయబడిన ప్రశ్నలను నిర్ధారణ చేయుటకు ఆ వివరణలు సరిపోవని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడినచో ఆ న్యాయస్థానము ఆ కేసును పంపినట్టి రెవెన్యూ ప్రాధికారికి, ఆ విషయమున న్యాయస్థానము ఆదేశించునట్టి చేర్పులు గాని మార్పులు గాని అందులో చేయుటకై వాపసు పంపవచ్చును.

వివరించబడిన కేసును పరిష్కరించు ప్రక్రియ.

59. (1) అట్టి ఏదేని కేసును ఆకర్ణించిన పిమ్మట ఉన్నత న్యాయస్థానము, తద్వారా లేవదీయబడిన ప్రశ్నలపై నిర్ణయము నొసగవలెను మరియు అట్టి నిర్ణయమునకు గల ఆధారములను తెలుపుచు దానిపై తన తీర్పు నొసగవలెను.

(2) న్యాయస్థానము, న్యాయస్థానపు ముద్ర మరియు రిజిస్ట్రారు సంతకముతో అట్టి తీర్పు నకలు నొకదానిని, ఆ కేసును వివరించిన రెవెన్యూ ప్రాధికారికి పంపవలెను; మరియు ఆ రెవెన్యూ ప్రాధికారి, అట్టి నకలు అందిన మీదట అట్టి తీర్పుకు అనుగుణముగా ఆ కేసును పరిష్కరించవలెను.

కేసును ఇతర న్యాయస్థానములు ఉన్నత న్యాయస్థానమునకు వివరించుట.

60. (1) 57వ పరిచ్ఛేదములో పేర్కొనిన న్యాయస్థానము కానట్టి ఏదేని న్యాయస్థానమునకు 35వ పరిచ్ఛేదమునకు గల వినాయింపు (ఏ) క్రింద ఏదైన పత్రము విషయమున చెల్లించవలసిన సుంకపు మొత్తమును గూర్చి సందేహము కలిగినచో, ఆ న్యాయాధీశుడు, ఆ కేసు వివరణను రూపొందించి, దానిపై తన అభిప్రాయముతో సహా దానిని, తాను ముఖ్య నియంత్రక రెవెన్యూ ప్రాధికారి అయియుండి 57వ పరిచ్ఛేదము క్రింద తాను దానిని ఏ ఉన్నత న్యాయస్థానమునకు పంపియుండెడివాడో ఆ ఉన్నత న్యాయస్థానమునకు నిర్ణయమునకై నిర్దేశించవచ్చును.

(2) అట్టి న్యాయస్థానము ఆ కేసు తనకు 57వ పరిచ్ఛేదము క్రింద పంపబడియుండిన ఎట్లో అట్లే దాని విషయములో చర్యతీసికొని న్యాయస్థానపు ముద్ర మరియు రిజిస్ట్రారు సంతకముతో (తన తీర్పు నకలు నొకదానిని) ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారికి మరొకటి ఆ కేసును నిర్దేశించిన న్యాయాధీశునకు పంపవలెను; ఆ న్యాయాధీశుడు అట్టి నకలు అందిన మీదట ఆ కేసును అట్టి తీర్పుకు అనుగుణముగ పరిష్కరించవలెను:.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన నిర్దేశములు, ఒక జిల్లా న్యాయస్థానమునకు అధీనస్థమైన న్యాయస్థానముచే చేయబడినపుడు జిల్లా న్యాయ స్థానము ద్వారా పంపవలెను మరియు ఏదేని అధీనస్థ రెవెన్యూ న్యాయస్థానముచే చేయబడినపుడు, దానిపై న్యాయస్థానము ద్వారా పంపవలెను.

స్టాంపులు సరిపోవుటను గూర్చి న్యాయ స్థానముల యొక్క కొన్ని నిర్ణయముల పునరీక్షణ. 1898 లోని 5.

61. (1) తన సివిలు, లేక రెవెన్యూ అధికారితను వినియోగించుచు ఏదేని న్యాయస్థానము గాని, క్రిమినలు ప్రక్రియా స్మృతి 1898 లోని అధ్యాయము 12 లేక అధ్యాయము 36 క్రింద ఏదేని చర్యలో ఏదేని క్రిమినలు న్యాయస్థానము గాని, ఏదేని పత్రమును తగు రీతి స్టాంపుగలదిగా లేక స్టాంపు అక్కరలేనిదిగా లేక 35వ పరిచ్ఛేదము క్రింద సుంకము మరియు శాస్తి చెల్లింపబడిన మీదట సాక్ష్యములో స్వీకరించవచ్చునను ఏదేని ఉత్తరువు చేసినపుడు, అట్టి న్యాయస్థానము నుండి ఏ న్యాయస్థానమునకు అపీలు చేసికొననగునో లేక అట్టి న్యాయస్థానముచే ఏ న్యాయ స్థానమునకు నిర్దేశములు చేయబడునో ఆ న్యాయస్థానము తనంత తాను గాని కలెక్టరు దరఖాస్తు చేసిన మీదట గాని అట్టి ఉత్తరువును పర్యాలోచించవచ్చును.

(2) అట్టి పత్రమును 35వ పరిచ్ఛేదము క్రింద సుంకము మరియు శాస్తి చెల్లింపబడకుండ లేక చెల్లించబడిన దాని కంటె ఎక్కువ సుంకము మరియు శాస్తి చెల్లింపబడకుండ సాక్ష్యములో స్వీకరించియుండవలసినదికాదని పర్యాలోచించిన పిమ్మట ఆ న్యాయస్థానము అభిప్రాయపడినచో, అది అట్లు ఒక ప్రఖ్యానమును వ్రాసియుంచి, అట్టి పత్రముపై విధింపదగు సుంకపు మొత్తమును నిర్దారణ చేయ వచ్చును మరియు అట్టి పత్రము అపుడు ఎవరి స్వాధీనములో లేక అధికారాధీనములో ఉన్నదో ఆ వ్యక్తిని, దానిని దాఖలు చేయుమని కోరవచ్చును మరియు అది దాఖలు చేయబడినపుడు దానిని పరిబద్ధము చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఏదేని ప్రఖ్యానమును వ్రాసియుంచి నపుడు, దానిని వ్రాసియుంచు న్యాయస్థానము దాని నకలు నొకదానిని కలెక్టరుకు పంపవలెను మరియు అది దేనికి సంబంధించినదో ఆ పత్రము పరిబద్ధము చేయబడిన యెడల లేక అన్యథా అట్టి న్యాయస్థానము స్వాధీనములోనున్నయెడల అతనికి అట్టి పత్రమును కూడ పంపవలెను.

(4) అటు తర్వాత, అట్టి పత్రమును సాక్ష్యములో స్వీకరించుచు చేసిన ఉత్తరువులో, లేక 42వ పరిచ్ఛేదము క్రింద ఇచ్చిన ఏదేని ధ్రువపత్రములో, లేక 43వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, ఏ వ్యక్తియైనను అట్టి పత్రము విషయమున స్టాంపు శాసనమునకు విరుద్ధమైన ఏదేని అపరాధము చేసినాడని కలెక్టరు భావించుచో కలెక్టరు ఆ వ్యక్తిని ఆ అపరాధమునకై అభియోగమునకు గురిచేయవచ్చును:

అయితే,—

(ఏ) అట్టి న్యాయస్థానము చేసిన నిర్ధారణ ప్రకారము, ఆ పత్రము విషయమున 35వ పరిచ్ఛేదము క్రింద చెల్లింపదగియుండిన (సుంకము మరియు శాస్తితో సహా) మొత్తము కలెక్టరుకు చెల్లించబడినయెడల, ఆ అపరాధము సరియైన సుంకమును చెల్లించకుండ తప్పించుకొను ఉద్దేశముతో జరుపబడినదని అతడు భావించిననే తప్ప, అట్టి అభియోగమేదియు తేరాదు;

(బీ) అట్టి అభియోగము నిమిత్తము తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రఖ్యానమేదియు, ఏదేని పత్రమును సాక్ష్యములో స్వీకరించ వచ్చునను ఉత్తరువు యొక్క లేక 42వ పరిచ్ఛేదము క్రింద ఇవ్వబడిన ఏదేని ధ్రువపత్రము యొక్క శాసనమాన్యతకు భంగము కలిగించదు.

## అధ్యాయము 7

## క్రిమినలు అపరాధములు మరియు ప్రక్రియ

తగురీతి స్టాంపు లేని పత్రమును నిష్పాదించుట మొదలైనవి చేసినందుకు శాస్తి.

62. (1) ఏ వ్యక్తియైనను--

(ఏ) అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లించవలసిన ఏదేని వినిమయ పత్రమును లేక ప్రామిసరీ నోటును తగురీతి స్టాంపు లేకుండ వ్రాసినచో, రూపొందించినచో, జారీచేసినచో, పృష్ఠాంకనము లేక అంతరణచేసినచో, లేక ఒక సాక్షిగా కాకుండ అన్యథా సంతకము చేసినచో, లేక స్వీకరణ కొరకు లేక చెల్లింపు కొరకు సమర్పించినచో, లేక స్వీకరించినచో, చెల్లించినచో లేక దాని చెల్లింపు పొందినచో లేక ఏ రీతిగానైనను పరక్రామణము చేసినచో, లేక

(బీ) సుంకము విధింపదగు ఏదేని ఇతర పత్రమును తగురీతి స్టాంపు లేకుండ నిష్పాదించినచో లేక ఒక సాక్షిగా కాకుండ అన్యథా సంతకము చేసినచో, లేక

(సీ) తగురీతి స్టాంపులేని ఏదేని ప్రాక్సీ ననుసరించి వోటు చేసినచో లేక వోటు వేయుటకు ప్రయత్నించినచో,

అతడు అట్టి ప్రతి అపరాధమునకు అయిదు వందల రూపాయలదాక ఉండగల జుర్మానాకు పాత్రుడగును:

అయితే, 35వ పరిచ్ఛేదము 40వ పరిచ్ఛేదము లేక 61వ పరిచ్ఛేదము క్రింద ఏదేని పత్రము విషయమున ఏదేని శాస్తి చెల్లింపబడినపుడు, అట్టి శాస్తి చెల్లించిన వ్యక్తిపై అదే పత్రము విషయమున ఈ పరిచ్ఛేదము క్రింద ఆ తరువాత విధింపబడిన జుర్మానా (ఏదేని ఉన్నచో) దానితో అట్టి శాస్తి మొత్తమును తగ్గించుటకు అనుమతించవలెను.

(2) ఏదేని షేర్ వారంటును తగురీతి స్టాంపు లేకుండా జారీచేసినచో, దానిని జారీచేసిన కంపెనీ మరియు అది జారీచేయబడిన సమయమున ఆ కంపెనీ మేనేజింగు డైరెక్టరుగా లేక కార్యదర్శిగా లేక ఇతర ప్రధానాధికారిగానున్న ప్రతియొక వ్యక్తి కూడ అయిదు వందల రూపాయలదాక ఉండగల జుర్మానాకు పాత్రుడగును.

63· అంటించు స్టాంపును 12వ పరిచ్ఛేదము ననుసరించి రద్దు చేయవలసిన వాడైయుండి ఆ పరిచ్ఛేదము ద్వారా విహితపరచబడిన రీతిగా అట్టి స్టాంపును రద్దు చేయని ఏ వ్యక్తియైనను, ఒక వంద రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుండును· అంటించు స్టాంపులను రద్దు చేయ నందుకు శాస్తి·

64· ప్రభుత్వమును మోసగించు ఉద్దేశముతో ఏ వ్యక్తియైనను,— 27వ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించనందుకు శాస్తి·

(ఏ) ఏదేని పత్రమును, 27వ పరిచ్ఛేదము ననుసరించి అందు ఉగ్గడించ వలసిన అన్ని సంగతులను మరియు పరిస్థితులను పూర్తిగాను యాదార్థముగాను ఉగ్గడించకుండ నిష్పాదించినచో, లేక

(బీ) ఏదేని పత్రములను తయారుచేయుటలో లేక తయారు చేయుటను గూర్చి నియోగించబడియుండి లేక సంబంధించియుండి అందు అట్టి అన్ని సంగతులను పరిస్థితులను పూర్తిగాను యదార్థముగాను ఉగ్గడించకుండ ఉపేక్ష చేసినచో లేక ఉగ్గడించనిచో, లేక

(సీ) ఈ చట్టము క్రింద ఏదేని సుంకము, లేక శాస్తి ప్రభుత్వమునకు రాకుండ చేయునట్టి ఏదేని కార్యము చేసినచో;

అతడు, అయిదు వేల రూపాయలదాక ఉండగల జుర్మానాతో శిక్షింప దగియుండును·

65·· ఏ వ్యక్తియైనను— రసీదు ఇవ్వ నిరాకరించి నందుకు, రసీదు లపై సుంకమును తప్పించుకొనుటకై కుయుక్తులు పన్ని నందుకు శాస్తి·

(ఏ) 30వ పరిచ్ఛేదము ననుసరించి రసీదు ఇవ్వవలసియుండియు దానిని ఇచ్చుటకు నిరాకరించినచో, లేక ఈయకుండ ఉపేక్షించినచో, లేక

(బీ) ఇరువది రూపాయలను మించి డబ్బు చెల్లించినపుడు లేక ఇరువది రూపాయలకు మించిన విలువగల ఆస్తిని అందజేసినపుడు ఏదేని సుంకము విషయ మున ప్రభుత్వమును మోసగించు ఉద్దేశముతో ఇరువది రూపాయలకు మించని డబ్బుకై లేక విలువకై రసీదు ఇచ్చినచో, లేక చెల్లించబడిన డబ్బును లేక అంద జేయబడిన ఆస్తిని వేరువేరు భాగములుగా చేసినచో, లేక విభజించినచో,

అతడు ఒక వంద రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగి యుండును·

66· ఏ వ్యక్తియైనను— పాలసీ వ్రాయ నందుకు లేక తగురీతి స్టాంపు లేని పాలసీ వ్రాసి నందుకు శాస్తి·

(ఏ) ఏదేని భీమా కాంట్రాక్టుకు ఏదైన ప్రీమియమును లేక ప్రతిఫల మును పొందియుండి లేక ఖాతాలో లెక్క వ్రాసుకొనియుండి అట్లు ప్రీమియమును లేక ప్రతిఫలమును పొందిన లేక ఖాతాలో లెక్క వ్రాసుకొనిన పిమ్మట ఒక మాసము లోపల అట్టి భీమాకు తగురీతి స్టాంపు గల పాలసీని వ్రాసి నిష్పాదించనిచో, లేక

(బీ) తగురీతి స్టాంపు లేని ఏదేని పాలసీని వ్రాసినచో, నిష్పాదించినచో లేక ఇచ్చివేసినచో, లేక అట్టి ఏదేని పాలసీపై లేక పాలసీ విషయములో ఏదేని డబ్బు

చెల్లించినచో లేక ఖాతాలో వ్రాసికొనినచో, లేక చెల్లించుటకు లేక ఖాతాలో వ్రాసి కొనుటకు అంగీకరించినచో,

అతడు రెండు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగి యుండును.

సెట్టుగా ఉన్నట్లు తాత్పర్యమగు వినిమయ పత్రము లను సముద్ర పాలసీలను పూర్తి సంఖ్యలో వ్రాయ నందుకు శాస్తి.

67. ఏ వ్యక్తియైనను, రెండు లేక అంతకెక్కువ సంఖ్యలో నుండి ఒక సెట్టుగా వ్రాయబడినట్లు లేక నిష్పాదించబడినట్లు తాత్పర్యమగుచు, అడిగిన వెంటనే కాకుండా అన్యథా చెల్లింపవలసిన వినిమయపత్రమును లేక ఏదేని సముద్ర భీమా పాలసీని, ఆ సెట్టులో ఎన్ని పత్రములు లేక పాలసీలు ఉన్నవని అట్టి పత్రము వలన తాత్పర్యమగునో పూర్తిగా అన్ని పత్రములను లేక పాలసీలను తగురీతి స్టాంపు గల కాగితముపై వ్రాయనిచో లేక నిష్పాదించనిచో అట్టి వ్యక్తి వేయి రూపాయలదాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుండును.

రెవెన్యూ విషయమున మోసగించుటకు గాను పత్రములకు అనంతర తేదీ వేసినందుకు, ఇతర కుయుక్తులు పన్ని నందుకు శాస్తి.

68. ఏ వ్యక్తియైనను--

(ఏ) సుంకము విషయమున ప్రభుత్వమును మోసగించు ఉద్దేశముతో, ఏదేని వినిమయ పత్రమును, లేక ప్రామిసరీ నోటును అది వాస్తవముగా వ్రాయ బడిన లేక చేయబడిన తేదీ కాకుండ తరువాతి తేదీవేసి వ్రాసినచో, రూపొందించినచో లేక జారీచేసినచో, లేక

(బీ) అట్టి పత్రమునకు లేక నోటుకు అట్లు తరువాతి తేదీ వేయబడినదని తెలిసియుండియు అట్టి పత్రముపై లేక నోటుపై పృష్ఠాంకనము చేసినచో, అంతరణ చేసినచో లేక స్వీకరణకై లేక చెల్లింపునకై సమర్పించినచో లేక స్వీకరించినచో, చెల్లించినచో లేక చెల్లింపును పొందినచో లేక ఏ రీతిగానైనను దానిని పరక్రామణము చేసినచో, లేక

(సీ) ఈ చట్టము ద్వారా లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము ద్వారా ప్రత్యేకముగా నిబంధించబడని ఏదేని కార్యము, పన్నుగడ లేక కుయుక్తి చేసినచో లేక దానితో సంబంధము కలిగియుండుచో--

అతడు ఒక వేయి రూపాయలదాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగి యుండును.

స్టాంపుల విక్రయమునకు సంబంధించిన నియమ భంగము నకు మరియు అధికారము లేకుండ విక్ర యించినందులకు శాస్తి.

69. (ఏ) స్టాంపులు విక్రయించుటకు నియమించబడిన ఏ వ్యక్తియైనను 74వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని నియమమును పాటించనిచో, లేక

(బీ) అట్లు నియమింపబడని ఏ వ్యక్తియైనను, (పది పైసల లేక అయిదు పైసల అంటించు స్టాంపు మినహా) ఇతర స్టాంపును విక్రయించినచో లేక విక్రయింపజూపినచో--

అతడు ఆరు మాసముల దాక ఉండగల కారావాసముతో లేక అయిదు వందల రూపాయలదాక ఉండగల జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపదగి యుండును.

అభియోగములు తెచ్చుట, మరియు నడుపుట.

70. (1) ఈ చట్టము క్రింద గాని ఇందుమూలముగ రద్దు చేయబడిన ఏ చట్టము క్రింద గాని శిక్షింపదగిన ఏదేని అపరాధము విషయమున అభియోగ మేదియు కలెక్టరు యొక్క లేక ఈ విషయమున రాజ్య ప్రభుత్వము సాధారణముగ లేక కలెక్టరు ప్రత్యేకముగా ప్రాధికారమొసగునట్టి ఇతర అధికారి యొక్క మంజూరీ లేకుండ తేబడరాదు.

(2) ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారి, లేక ఈ విషయమున ఆ ప్రాధికారి సాధారణముగా గాని ప్రత్యేకముగా గాని ప్రాధికార మొసగునట్టి ఎవరేని అధికారి అట్టి ఏదేని అభియోగమును నిలుపుదల చేయవచ్చును లేక అట్టి ఏదేని అపరాధము విషయమున రాజీ చేసికొనవచ్చును.

(3) అట్టి ఏదేని రాజీ యొక్క మొత్తమును 48వ పరిచ్ఛేదము ద్వారా నిబంధించిన రీతిగా వసూలు చేయవచ్చును.

మెజిస్ట్రేట్ల అధికారిత.

71. ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు కానట్టి లేక రెండవ తరగతి మెజిస్ట్రేటు అధికారముల కంటె తక్కువ లేని మేజిస్ట్రేటుకానట్టి ఎవరేని మెజిస్ట్రేటు ఈ చట్టము క్రింది ఏ అపరాధమును గాని విచారణ జరుపరాదు.

విచారణ స్థానము.

72. ఏదేని పత్రము విషయమున చేయబడినట్టి ప్రతియొక అపరాధమును, ఆ పత్రము దొరికినట్టి ఏదేని జిల్లా లేక ప్రెసిడెన్సీ పట్టణములోను, అట్టి అపరాధము తత్సమయమున అమలునందున్న క్రిమినలు ప్రక్రియా స్మృతి క్రింద విచారణ చేయదగియుండు ఏదేని జిల్లా లేక ప్రెసిడెన్సీ పట్టణములోను కూడ విచారణ జరుపవచ్చును.

## అధ్యాయము 8

## అనుపూరక నిబంధనలు

పుస్తకములు మొదలైన వాటి తనిఖీ కొరకు అందుబాటులో నుంచుట.

73. వేటి తనిఖీ వలన ఏదేని సుంకమును పొందుటకు లేక ఏదేని సుంకము విషయమున ఏదేని కపటమును లేక లోపమును రుజువు చేయుటకు లేక కనుగొను టకు అవకాశము కలదో లేక కనుగొనుటకు దారితీయునో అట్టి ఏవేని రిజిస్టర్లను, పుస్తకములను, రికార్డులను కాగితములను దస్తావేజులను లేక చర్యల (రికార్డు)ను తన అభిరక్షయందు కలిగియున్న ప్రతియొక పబ్లికు అధికారి, వ్రాతమూలకముగ కలెక్టరు ప్రాధికారమొసగిన ఎవరేని వ్యక్తిని యుక్తమైన అన్ని వేళలందును, ఆ రిజిస్టర్లను, పుస్తకములను, కాగితములను, దస్తావేజులను మరియు చర్యల (రికార్డు)ను తనిఖీ చేయుటకు మరియు ఎట్టి ఫీజుగాని చార్జిగాని లేకుండ తాను ఆవశ్యకమని భావించు వివరములను మరియు ఉదాహృతులను వాటి నుండి తీసికొను టకు అనుమతించవలెను.

స్టాంపుల విక్రయమునకు సంబంధించిన నియమములు చేయు అధికారములు.

74. రాజ్య ప్రభుత్వము--

(ఏ) స్టాంపుల మరియు స్టాంపు కాగితముల సరఫరా మరియు విక్రయమును,

(బీ) ఏ వ్యక్తులు మాత్రమే అట్టి విక్రయమును జరుపవచ్చునో,

(సీ) అట్టి వ్యక్తుల కర్తవ్యములను, ప్రతిమూల్యమును క్రమబద్ధము చేయుటకొరకు నియమములు చేయవచ్చును:

అయితే, అట్టి నియమములు పదిపైసల లేక అయిదు పైసల అంటించు స్టాంపుల విక్రయమును పరిమితపరచరాదు.

**సాధారణముగ చట్టమును అమలుపరచుటకు నియమములు చేయు అధికారము.**

75. రాజ్యప్రభుత్వము సాధారణముగ ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును. మరియు అట్టి నియమముల ద్వారా, వాటి భంగమునకు విధించెడి జుర్మానాలను ఎట్టి సందర్భములోను అయిదు రూపాయలకు మించకుండ విహితము చేయవచ్చును.

**నియమముల ప్రచురణ.**

76. (1) ఈ చట్టము క్రింద చేసిన నియమములన్నింటిని రాజపత్రములో ప్రచురించవలెను.

(2) ఈ పరిచ్ఛేదము ద్వారా కోరబడినట్లు ప్రచురించిన నియమములన్నియు, అట్లు ప్రచురింపబడిన మీదట, అవి ఈ చట్టము ద్వారా అనుశాసనము చేయబడియుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

**కొన్ని అధికారముల ప్రత్యాయోజనము.**

76-ఏ. రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా--

(ఏ) పరిచ్ఛేదములు 2 (9) 33 (3), (బీ) 70 (1) 74 మరియు 78 ద్వారా తనకు ఒసగబడిన అధికారములన్నింటిని గాని వాటిలో వేటినైనను గాని ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును; మరియు

(బీ) పరిచ్ఛేదములు 45 (1), (2), 56 (1) మరియు 70 (2) ద్వారా ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారికి ఒసగబడిన అధికారము లన్నింటిని గాని వాటిలో వేటినైనను గాని ఆ అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి అధీనస్థ రెవెన్యూ ప్రాధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

**న్యాయస్థానపు ఫీజును గూర్చి వ్యావృత్తి.**

77. ఈ చట్టములో నున్నదేదియు, న్యాయస్థానపు ఫీజుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని అనుశాసనము క్రింద విధించదగిన సుంకములకు భంగము కలిగించునదిగా భావించరాదు.

**కొన్ని స్టాంపులను గూర్చి వ్యావృత్తి.**

77-ఏ. ఏ నాలుగణాలు లేక దాని గుణిజముల విలువగల స్టాంపులన్నింటిని ఇరువది ఐదు పైసల స్టాంపులుగా లేక సందర్భానుసారముగ దాని గుణిజముల విలువగల స్టాంపులుగా భావించవలెను, ఆ ప్రకారము అవి ఈ చట్టపు సకల ప్రయోజనముల కొరకు శాసనమాన్యమైనవైయుండును.

**చట్టమును అనువదించి చౌకగా విక్రయించుట.**

78. ప్రతి రాజ్య ప్రభుత్వము తన పరిపాలన క్రిందగల రాజ్య క్షేత్రములలో ప్రధానమైన దేశీయ భాషలలో ఈ చట్టపు అనువాద ప్రతులను ఒక్కొక్క ప్రతికి ఇరువదియైదు పైసలకు మించని వెల చొప్పున విక్రయించుటకు ఏర్పాటు చేయవలెను.

**1914 లోని 10వ చట్టము.**

79. (రద్దు) రద్దు మరియు సవరణ చట్టము, 1914 లోని పరిచ్ఛేదము 3 మరియు అనుసూచి II ద్వారా రద్దు చేయనైనది.

## అనుసూచి - I

## పత్రములపై స్టాంపు సుంకము

(3వ పరిచ్ఛేదము చూడుము)

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 1. మొత్తము గాని విలువ గాని ఇరువై రూపాయలకు మించియున్నట్టి ఏదేని ఋణమునకు సాక్ష్యముగా ఉండుటకు గాను (బ్యాంకరు పాసుబుక్కుకానట్టి) ఏదేని పుస్తకములో లేక విడిగా ఒక కాగితముపై ఋణస్థునిచే లేక అతని తరఫున వ్రాయబడిన, లేక సంతకము చేయబడిన - (అట్టి పుస్తకము లేక కాగితము ఋణదాత స్వాధీనములోనే ఉంచబడియున్నప్పుడు) - అట్టి ఋణము యొక్క ఒప్పుదల అయితే, ఋణము చెల్లించుటకు వాగ్దానము గాని వడ్డీ చెల్లించుటకు, లేదా ఏవేని సరుకులను లేక ఇతర ఆస్తిని అందజేయుటకు నిబంధన గాని అట్టి ఒప్పుదలలో ఉండరాదు. | ఒక అణా |
| 2. భారత ఉత్తరాధికార చట్టము, 1865 యొక్క 256వ పరిచ్ఛేదము, ప్రభుత్వ పొదుపు బ్యాంకుల చట్టము, 1873 యొక్క 6వ పరిచ్ఛేదము, ప్రొబేటు మరియు వ్యవహారణ చట్టము, 1881, యొక్క 78వ పరిచ్ఛేదము లేక ఉత్తరాధికార ధ్రువపత్రపు చట్టము, 1889 యొక్క 9వ పరిచ్ఛేదము, లేక 10వ పరిచ్ఛేదము క్రింద ఇచ్చిన బాండుతోసహా- | 1865లో 10.<br>1873లో 5.<br>1881లో 5.<br>1889లో 7. |
| <u>వ్యవహారణ బాండు</u>:- | |
| (ఏ) మొత్తము రూ. 1000/-లకు మించనపుడు. | అట్టి మొత్తమునకు బాండు సం. 15 వలెనే అంతే సుంకము |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో. | అయిదు రూపాయలు |
| 3. దత్తుపత్రము, అనగా దత్తును గూర్చి వ్రాసియుండెడి లేక దత్తత తీసికొనుటకు ప్రాధికారము ఇచ్చెడి లేక ప్రాధికారమునిచ్చునట్లు తాత్పర్యమయ్యెడి (వీలునామాకానట్టి) ఏదేని పత్రము.<br>అడ్వకేటు-అడ్వకేటుగా నమోదు (సం.30) చూడుము. | పది రూపాయలు |
| 4. ప్రమాణము చేయుటకు బదులు ప్రతిజ్ఞ లేక ప్రఖ్యానము చేయుటకు శాసనానుమతిగల వ్యక్తుల విషయములో ప్రతిజ్ఞ లేక ప్రఖ్యానముతో సహా అఫిడవిటు. | ఒక రూపాయి |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| <u>మినహాయింపులు</u>:- | |
| వ్రాతమూలకమైన అఫిడవిట్టు లేక ప్రఖ్యానము, అది- | |
| (ఏ) ఇండియన్ ఆర్మీ యాక్టు 1911 (లేక ఇండియన్ ఎయిర్‌ఫోర్సు యాక్టు, 1932) క్రింద భర్తీ షరతుగా, | 1911లో 8<br>1932లో 14 |
| (బీ) ఏదేని న్యాయస్థానములో లేక ఏదేని న్యాయస్థానము యొక్క అధికారి సమక్షమున ఫైలుచేయు లేక ఉపయోగించు తక్షణ ప్రయోజనము కొరకు, లేక | |
| (సీ) ఎవరేని వ్యక్తులకు,ఏదేని ఫించను లేక ధార్మిక బత్తెము తీసికొనుటకు వీలుకలిగించు ఏకైక ప్రయోజనము కొరకు చేయబడినపుడు. | |
| 5. <u>కరారు లేక కరారు జ్ఞాపన</u>:- | |
| (ఏ) వినిమయ పత్రమును విక్రయించుటకు సంబంధించినదైనచో | రెండు అణాలు |
| (బీ) ప్రభుత్వ ప్రతిభూతి లేక నిగమిత కంపెనీ లేక ఇతర నిగమిత నికాయములోని వాటా (షేరు)ను విక్రయించుటకు సంబంధించినదైనచో | పది రూపాయల గరిష్ఠ పరిమితికి లోబడి ప్రతిభూతి లేక వాటా (షేరు) విలువ ప్రతి రూ. 10,000/- లకు లేక దాని భాగమునకు ఒక అణా. |
| (సీ) వేరు విధముగా నిబంధింపబడనిచో | ఎనిమిది అణాలు. |
| <u>మినహాయింపులు</u>:- | |
| కరారు లేక కరారు జ్ఞాపన, అది- | |
| (ఏ) సంఖ్య 43 క్రింద సుంకము విధింపదగిన నోటు లేక జ్ఞాపనకానట్టిదై, అనన్యముగా సరుకుల లేక వాణిజ్య సరుకులను విక్రయించుట కొరకైనదైనచో, లేక దానికి సంబంధించినదైనచో, | |
| (బీ) ఏదేని అప్పు కొరకు లేక దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వమునకు టెండర్ల రూపములో చేయబడినదైనచో. | |
| <u>లీజుకొరకైన కరారు</u>:- లీజు (సం. 35) చూడుము. | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |
| 6. హక్కుమూల పత్రములను డిపాజిటు చేయుటకు, కుదువ లేక గిర్వీపెట్టుటకు సంబంధించిన కరారు, అనగా:- | |
| (1) (విక్రియ యోగ్య ప్రతిభూతి కానట్టి) హక్కుమూల పత్రముల, లేక ఎటువంటిదైనను ఏదేని ఆస్తికి హక్కుమూలము అగునట్టి లేక అట్టి హక్కుమూలమునకు సాక్ష్యమగునట్టి పత్రములను డిపాజిటు చేయుటకు, లేక | |
| (2) చరాస్తి కుదువకు, లేక గిర్వీకి సంబంధించిన కరారుకు సాక్ష్యమైన ఏదేని పత్రము, | |
| అప్పుగా ఈయబడిన, లేక ఈయబడనున్న డబ్బునైనను అపుడున్న లేక భవిష్యత్తులో ఉండబోవు ఋణమునైనను తిరిగి చెల్లించుటకు ప్రతిభూతిగా అట్లు డిపాజిటు చేయబడినయెడల, అట్టి కుదువ, లేక గిర్వీ పెట్టబడినయెడల- | |
| (ఎ) అట్టి అప్పు లేక ఋణము అడిగిన వెంటనే లేక కరారుకు సాక్ష్యమైయున్న పత్రపు తేదీ నుండి మూడు మాసములకు మించి తిరిగి చెల్లింపదగినదైనచో, | ప్రతిభూతి కల్పించబడిన మొత్తమునకు వినిమయపత్రము (సం. 13 (బీ)) వలెనే అదే సుంకము. |
| (బీ) అట్టి అప్పు లేక ఋణము అట్టి పత్రపు తేదీ నుండి మూడు మాసములకు మించకుండా తిరిగి చెల్లింపదగినదైనచో | ప్రతిభూతి కల్పించబడిన మొత్తమునకు వినిమయపత్రము (సం. 13 (బీ))పై చెల్లింపదగిన సుంకములో సగము. |
| <u>మినహాయింపు</u>:- | |
| సరుకుల కుదువ లేక గిర్వీ పత్రము, సాక్ష్యాంకనము చేయబడనిదైనచో | |
| 7. ముక్త్యారునామాను అమలుపరచుచు ట్రస్టీలను నియమించుట, లేక స్థిరాస్తి చరాస్తినైనను నియోజనము చేయుట వీలునామాకానట్టి ఏదేని వ్రాత ద్వారా చేయబడినయెడల, | పదిహేను రూపాయలు |
| 8. ఒక దావానుక్రమములో న్యాయస్థానపు ఉత్తరువు క్రింద కాకుండా వేరు విధముగా చేసిన ధర నిర్ణయము లేక మదింపు,- | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (ఏ) మొత్తము రూ. 1000/-లకు మించనప్పుడు | అట్టి మొత్తమునకు ఒక బాండు (సం.15) వలెనే అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో, | అయిదు రూపాయలు |
| <u>మినహాయింపులు</u>:- | |
| (ఏ) కరారు ననుసరించి గాని, శాసనవర్తనము ద్వారా గాని ఒక పక్షకారుని సమాచారము కొరకు మాత్రమే చేయబడినదియు పక్షకారుల మధ్య ఏ రీతిగాను తప్పని సరియైనదికానట్టిదియు అయినట్టి ధర నిర్ణయము లేక మదింపు. | |
| (బీ) భూస్వామికి ముక్తాగా ఈయవలసిన మొత్తమును నిశ్చయించుటకు పంటల ధర నిర్ణయము. | |
| 9. గుమాస్తాగిరి నియమావళి (సంఖ్య 11) కానట్టి ఏదేని వృత్తి వ్యాపారము లేక పని నేర్చుకొనుటకు ఎవరేని యజమాని వద్ద ఉంచబడిన ఎవరేని శిక్షణార్థి, గుమాస్తా లేక సేవకుని సేవ లేక బోధనకు సంబంధించిన ప్రతియొక వ్రాతతోసహా, శిక్షణార్థిత్వ పత్రము. | అయిదు రూపాయలు |
| <u>మినహాయింపు</u>:- | |
| 1850 లోని 19. *అప్రెంటిసెస్ యాక్టు, 1850 క్రింద ఒక మేజిస్ట్రేటు నిష్పాదించిన లేక వేటినిబట్టి ఒక వ్యక్తి ఏదేని సార్వజనిక ధర్మదానము (పబ్లిక్ ఛారిటీ) ద్వారా లేక దాని ఖర్చుతో శిక్షణ పొందునో అట్టి శిక్షణార్థిత్వ పత్రములు. | |
| 10. ఒక కంపెనీ యొక్క **అసోసియేషను అనుచ్ఛేదములు | ఇరవై అయిదు రూపాయలు. |
| <u>మినహాయింపు</u>:- | |
| లాభము కొరకు ఏర్పరచని, మరియు 1*ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1882 యొక్క 26వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని అసోసియేషను అనుచ్ఛేదములు. (1882 లోని 6.) | |
| ఒక కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషను (సంఖ్య 39) కూడ చూడుము. | |

*ఇప్పుడు శిక్షణకాల చట్టము, 1961 (1961లో 52) చూడుము.
**ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషను.
1*ఇప్పుడు కంపెనీల చట్టము, 1956 (1956లో 1) చూడుము.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 11. గుమాస్తాగిరి నియమావళి, లేక ఏ కాంట్రాక్టును బట్టి ఒక వ్యక్తి ఏదేని ఉన్నత న్యాయ స్థానములో అటార్నీగా చేరుటకుగాను మొదట క్లర్కుగా పనిచేయవలసియుండునో అట్టి కాంట్రాక్టు. | రెండువందల యాభై రూపాయలు |
| <u>అస్సైన్మెంటు</u>:- సందర్భానుసారముగ హస్తాంతరణము (సంఖ్య 23) అంతరణ (సంఖ్య 62) మరియు లీజు అంతరణ (సంఖ్య 63) చూడుము. | |
| <u>అటార్నీ</u>:- ఒక అటార్నీ నమోదు (సంఖ్య 30) మరియు ముఖ్త్యారునామా (సంఖ్య 48) చూడుము. | |
| దత్తు తీసికొనుటకు ప్రాధికారము-- దత్తత పత్రము (సంఖ్య 3) చూడుము. | |
| 12. అధినిర్ణయము అనగా-- | |
| ఒక దావానుక్రమములో న్యాయస్థానపు ఉత్తరువు ద్వారా కాకుండ వేరు విధముగా చేయబడిన నిర్దేశముపై ఒక మధ్యవర్తి లేక అధినిర్ణాయకుడు వ్రాతమూలకముగా ఒసగినట్టి, పంపకమును ఆదేశించు అధినిర్ణయముకానట్టి, ఏదేని నిర్ణయము-- | |
| (ఏ) ఆ అధినిర్ణయమునకు సంబంధించిన ఆస్తి యొక్క మొత్తము లేక విలువ అట్టి అధినిర్ణయములో చెప్పబడినట్లుగా రూ. 1000/-లకు మించనియెడల, | అట్టి మొత్తమునకై ఒక బాండు (సంఖ్య 15) వలెనే అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో- | అయిదు రూపాయలు. |
| <u>మినహాయింపు</u>:- | |
| బొంబాయి 2*డిస్ట్రిక్ట్స్ మునిసిపలు యాక్టు, 1873 యొక్క 81వ పరిచ్ఛేదము క్రింద లేక బొంబాయి హెరిడిటరీ ఆఫీసెస్ యాక్టు, 1874 యొక్క 18వ పరిచ్ఛేదము క్రింద అధినిర్ణయము. | |
| 13. ఒక బాండు, బ్యాంకునోటు, లేక కరెన్సీ నోటు కానట్టి, పరిచ్ఛేదము 2(2) ద్వారా నిర్వచింపబడినట్టి వినిమయ పత్రము-- | |
| (x x x x x x x x x) | |

1873 లోని 6వ బొంబాయి చట్టము.
1874 లోని 3వ బొంబాయి చట్టము.

2*ఇప్పుడు బొంబాయి జిల్లా పురపాలక చట్టము, 1901 (1901 లోని) 3వ బొంబాయి చట్టము)

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (బీ) అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లించవలసిన దైనయెడల– | |
| (i) తేదీ పిమ్మట లేక చూచిన పిమ్మట మూడు మాసములకు మించకుండా చెల్లింపదగినదైనయెడల–– | |
| ఆ పత్రము లేక నోటు మొత్తము రూ. 500/–లకు మించనిచో | ఒక రూపాయి ఇరవై అయిదు నయా పైసలు. |
| రూ. 500 లకు మించి రూ. 1000/–లకు మించనిచో | రెండు రూపాయల యాభైనయా పైసలు. |
| రూ. 1000/–లకు మించి ప్రతి అదనపు రూ. 1000/–లకు లేక దాని భాగమునకు | రెండు రూపాయల యాభైనయాపైసలు. |
| (ii) తేదీ పిమ్మట లేక చూచిన పిమ్మట మూడు మాసములకు మించి, అయితే ఆరు మాసములకు మించకుండా చెల్లింఛవలసినదైనయెడల– | |
| ఆ పత్రము లేక నోటు మొత్తము రూ. 500/–లకు మించనిచో | రెండు రూపాయల యాభైనయా పైసలు. |
| రూ. 500/–లకు మించి, రూ. 1000/–లకు మించనిచో | అయిదు రూపాయలు. |
| రూ. 1000/–లకు మించి, ప్రతి అదనపు రూ. 1000/–లకు లేక దాని భాగమునకు | అయిదు రూపాయలు. |
| (iii) తేదీ పిమ్మట లేక చూచిన పిమ్మట ఆరు మాసములకు మించి, అయితే తొమ్మిది మాసములకు మించకుండా చెల్లించవలసినదైనచో– | |
| ఆ పత్రము లేక నోటు మొత్తము రూ. 500/–లకు మించనిచో | మూడు రూపాయల డెబ్బయి అయిదు నయా పైసలు. |
| రూ. 500/–లకు మించి, అయితే రూ. 1000/–లకు మించనిచో, | ఏడు రూపాయల యాభైనయా పైసలు. |
| రూ. 1000/–లకు మించి, ప్రతి అదనపు రూ. 1000/–లకు లేక దాని భాగమునకు. | ఏడు రూపాయల యాభైనయా పైసలు. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (iv) తేదీ పిమ్మట లేక చూచిన పిమ్మట తొమ్మిది మాసములకు మించి, అయితే ఒక సంవత్సరమునకు మించకుండా చెల్లింపదగినదైనయెడల- | |
| ఆ పత్రము లేక నోటు మొత్తము రూ. 500/-లకు మించనిచో | అయిదు రూపాయలు |
| రూ. 500/-లకు మించి, రూ. 1000/-లకు మించనిచో | పది రూపాయలు |
| రూ. 1000/-లకు మించి, ప్రతి అదనపు రూ. 1000/-లకు లేక దాని భాగమునకు | పది రూపాయలు |
| (వి) తేదీ పిమ్మట లేక చూచిన పిమ్మట ఒక సంవత్సరమునకు మించి చెల్లింపవలసినదైనయెడల- | |
| ఆ పత్రము లేక నోటు మొత్తము రూ. 500/-లకు మించనిచో | పది రూపాయలు |
| రూ. 500/-లకు మించి, రూ. 1000/-లకు మించనిచో | ఇరువది రూపాయలు |
| రూ. 1000/-లకు మించి, ప్రతి అదనపు రూ. 1000/-లకు లేక దాని భాగమునకు | ఇరువది రూపాయలు |
| 14. వహానపత్రము (పారగామి వహాన పత్రముతో సహా) | ఇరువది అయిదు నయా పైసలు. |

షరా:- వహాన పత్రమున భాగములుగా వ్రాసిన ఆ సెట్టులో ప్రతి ఒక దానికి అందుకైన సరియైన స్టాంపు పెట్టవలెను.

మినహాయింపులు:-

(ఏ) వహాన పత్రములో వివరించిన సరుకులను

1889 లోని 10. *ఇండియన్ పోర్టుల యాక్టు, 1889 క్రింద నిర్వచింపబడినట్లుగా ఏదేని ఓడ రేవు హద్దులలో ఒక స్థలములో స్వీకరించి, అదే రేవు యొక్క హద్దులలోని మరొక స్థలమున అందజేయవలసియున్నప్పుడు ఆ వహానపత్రము.

---

*ఇప్పుడు భారత ఓడరేవుల చట్టము, 1908 (1908 లోని 5)లో సంబంధించిన నిబంధనలు చూడుము.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (బీ) భారతదేశము వెలుపల నిష్పాదించబడి, భారత దేశము లోపల అందజేయబడవలసిన ఆస్తికి సంబంధించినదైనపుడు, వహనపత్రము. | |
| 15. డిబెంచరు (సంఖ్య 27) కానట్టి, ఈ చట్టము ద్వారా గాని, న్యాయస్థానపు ఫీజుల చట్టము, 1870 ద్వారా గాని వేరు విధముగా నిబంధింపబడినట్టి, పరిచ్ఛేదము 2(5) ద్వారా నిర్వచింపబడిన బాండు. | |
| ప్రతిభూతి కల్పించబడిన మొత్తము లేక విలువ రూ. 10/-లకు మించనప్పుడు. | రెండు అణాలు. |
| అది రూ. 10/-లకు మించి రూ. 50/-లకు మించనప్పుడు. | నాలుగు అణాలు |
| రూ. 50/-లకు మించి రూ. 100/-లకు మించనప్పుడు | ఎనిమిది అణాలు. |
| రూ. 100/-లకు మించి రూ. 200/-లకు ,, | ఒక రూపాయి. |
| రూ. 200/-లకు మించి రూ. 300/-లకు ,, | ఒక రూపాయి ఎనిమిది అణాలు. |
| రూ. 300/-లకు మించి రూ. 400/-లకు ,, | రెండు రూపాయలు. |
| రూ. 400/-లకు మించి రూ. 500/-లకు ,, | రెండు రూపాయల ఎనిమిది అణాలు. |
| రూ. 500/-లకు మించి రూ. 600/-లకు ,, | మూడు రూపాయలు. |
| రూ. 600/-లకు మించి రూ. 700/-లకు ,, | మూడు రూపాయల ఎనిమిది అణాలు. |
| రూ. 700/-లకు మించి రూ. 800/-లకు ,, | నాలుగు రూపాయలు. |
| రూ. 800/-లకు మించి రూ. 900/-లకు ,, | నాలుగు రూపాయల ఎనిమిది అణాలు. |
| రూ. 900/-లకు మించి రూ. 1000/-లకు ,, | అయిదు రూపాయలు. |
| మరియు రూ. 1000/-లకు మించనప్పుడు ప్రతి రూ. 500/-లు లేక దాని భాగమునకు, | అయిదు రూపాయల ఎనిమిది అణాలు. |
| వ్యవహారణ బాండు (సంఖ్య 2) బాటమరీ బాండు (సంఖ్య 16) కస్టమ్స్ బాండు (సంఖ్య 26) నష్టపూర్తి బాండు (సంఖ్య 34) రెస్పాండెన్షియా బాండు (సంఖ్య 56) ప్రతిభూతి బాండు (సంఖ్య 57) చూడుము. | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| <u>మినహాయింపులు</u>:- | |
| (ఏ) బెంగాల్ ఇరిగేషను యాక్టు, 1876 లోని 99వ పరిచ్ఛేదము ననుసరించి రూపొందించబడిన నియమముల క్రింద, ఆ చట్టము క్రింద వారి కర్తవ్యములను తగు విధముగా నిర్వర్తించుటకై నామనిర్దేశము చేయబడిన గ్రామాధికార్లు (హెడ్‌మెన్). 1876 లోని 3వ బెంగాల్ చట్టము. | |
| (బీ) ఒక ధార్మిక ఔషధశాల లేక అస్పత్రి లేక ఏదేని ఇతర ప్రజోపయోగమైన లక్ష్యమునకు ప్రైవేటు చందాల నుండి పొందు స్థానిక ఆదాయము నెలకు ఒక నిర్దిష్ట మొత్తమునకు తక్కువగా ఉండదని హామీ ఇచ్చు ప్రయోజనము కొరకు ఎవరేని వ్యక్తి నిష్పాదించిన బాండు. | |
| 16. బాటమరీ బాండు, అనగా సముద్ర ప్రయాణము చేయు నౌకా మాస్టరు, ఆ నౌకను పరిరక్షించుటకు లేక దాని ప్రయాణము కొనసాగించుటకు తనకు వీలుండుటకు గాను ఆ నౌకా ప్రతిభూతిపై ఏ పత్రము ద్వారా అప్పు తీసికొనునో ఆ పత్రము. | అంతే మొత్తమునకైన బాండు (నెం. 15) వలె అంతే సుంకము. |
| 17. రద్దుచేయు పత్రము--<br>(అంతకు ముందు నిష్పాదించిన ఏదేని పత్రమును రద్దుచేయు ఏదేని పత్రముతోసహా) సాక్ష్యాంకనము చేయబడినదై దాని కొరకు వేరు విధముగా నిబంధించబడనిచో,<br><br>విడుదల (సంఖ్య 55), సెటిల్మెంటు ప్రతిసంహరణ (సంఖ్య 58-బీ) లీజు అభ్యర్పణ (సంఖ్య 61) ట్రస్టు ప్రతిసంహరణ (సంఖ్య 64-బీ)లను కూడ చూడుము. | అయిదు రూపాయలు. |
| 18. ఒక సివిలు లేక రెవెన్యూ న్యాయస్థానము లేక కలెక్టరు లేక ఇతర రెవెన్యూ అధికారి బహిరంగ వేలము ద్వారా విక్రయించిన ఏదేని ఆస్తి కొనుగోలుదారుకు మంజూరు చేయబడిన (విడిగా ఒక లాటుగా పెట్టబడి, విక్రయించబడిన ప్రతియొక ఆస్తి విషయములో) విక్రయ ధ్రువపత్రము-- | |
| (ఏ) క్రయధనము పది రూపాయలకు మించని యెడల | పదిహేను నయాపైసలు |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |
| (బీ) క్రయధనము పది రూపాయలకు మించి, ఇరవై అయిదు రూపాయలకు మించనియెడల | ఇరువది అయిదు నయాపైసలు. |
| (సీ) ఏదేని ఇతర సందర్భములో | క్రయధనమునకు మాత్రమే సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| 19. ఏ ధ్రువపత్రము లేక ఇతర దస్తావేజు దాని ధారకునికి గాని ఇతర వ్యక్తికి గాని ఏదేని నిగమిత కంపెనీ లేక ఇతర నిగమ నికాయములో లేక దాని యొక్క ఏవేని షేర్లు (వాటాలు), స్క్రిప్ లేక స్టాకుకు గాని హక్కు లేక హక్కుమూలము ఉన్నట్లు లేక ఏదేని అట్టి కంపెనీ లేక నికాయములో లేక దాని యొక్క షేర్లకు (వాటాలకు) స్క్రిప్‌కు లేక స్టాకుకు అతడు *సొంతదారు అయినట్లు అది సాక్ష్యముగా ఉండునో ఆ ధ్రువపత్రము లేక ఇతర దస్తావేజు. | రెండు అణాలు. |
| షేర్ల (వాటాల) కేటాయింపు పత్రము (సంఖ్య 36) కూడా చూడుము. | |
| 20. ఛార్టర్ పార్టీ అనగా, (టగ్ స్టీమరును కిరాయికి తీసుకొనుట కొరకైన కరారు తప్ప) ఏ పత్రము ద్వారా ఒక జలయానము, లేక అందులోని ఏదేని నిర్దిష్ట ప్రధాన భాగము **కిరాయిదారు యొక్క నిర్దిష్ట ప్రయోజనములకు గాను అద్దెకీయబడినదో — అందు శాస్తి విధించు ఖండము చేరియున్నను లేకున్నను — అట్టి ఏదేని పత్రము. | ఒక రూపాయి. |
| 21. x x x x x x x x | |
| 22. రాజీపత్రము — అనగా, ఋణస్థునిచే నిష్పాదించబడిన ఏ పత్రము ద్వారా ఆ ఋణస్థుడు తన ఋణదాతల మేలుకై తన ఆస్తిని హస్తాంతరణము చేసినాడో, లేక ఏ పత్రము ద్వారా ఋణదాతల ఋణములపై రాజీ మొత్తము లేక లాభాంశము చెల్లించుటకు ఆ ఋణదాతలకు ప్రతిభూతి కల్పించడమైనదో లేక ఏ పత్రము ద్వారా ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణ క్రింద లేక లైసెన్సు పత్రముల క్రింద ఋణస్థుని వర్తకమును అతని ఋణదాతల మేలు కొరకు కొనసాగించుటకు నిబంధన చేయడమైనదో అట్టి ఏదేని పతప్రము. | పది రూపాయలు. |

*ప్రొప్రయిటరు. **ఛార్టరరు.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 23. సంఖ్య 62 క్రింద సుంకము విధించిన లేక సుంకము నుండి మినహాయించిన అంతరణ కానట్టిదైన (పరిచ్ఛేదము 2 (10) ద్వారా నిర్వచించినట్లు) హస్తాంతరణ పత్రము - అందు ఉగ్గడించిన అట్టి హస్తాంతరణమునకైన ప్రతిఫలపు మొత్తము లేక విలువ 50 రూపాయలకు మించనప్పుడు | ఎనిమిది అణాలు |
| అది రూ. 50/-లకు మించి అయితే రూ. 100/-లకు మించనప్పుడు | ఒక రూపాయి |
| రూ. 100/-లకు మించి రూ. 200/-లకు ,, | రెండు రూపాయలు |
| రూ. 200/-లకు మించి రూ. 300/-లకు ,, | మూడు రూపాయలు |
| రూ. 300/-లకు మించి రూ. 400/-లకు ,, | నాలుగు రూపాయలు |
| రూ. 400/-లకు మించి రూ. 500/-లకు ,, | అయిదు రూపాయలు |
| రూ. 500/-లకు మించి రూ. 600/-లకు ,, | ఆరు రూపాయలు |
| రూ. 600/-లకు మించి రూ. 700/-లకు ,, | ఏడు రూపాయలు |
| రూ. 700/-లకు మించి రూ. 800/-లకు ,, | ఎనిమిది రూపాయలు |
| రూ. 800/-లకు మించి రూ. 900/-లకు ,, | తొమ్మిది రూపాయలు |
| రూ. 900/-లకు మించి రూ. 1000/-లకు ,, | పది రూపాయలు |
| మరియు రూ. 1000/-లకు మించినప్పుడు ప్రతి రూ. 500/-లకు లేక దాని భాగమునకు. | అయిదు రూపాయలు |

<u>మినహాయింపు</u>:-

*ఇండియన్ కాపీరైటు యాక్టు, 1847 లోని 5వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నమోదు ద్వారా కాపీరైటు హస్తాంతరణము/అస్సైన్‌మెంటు. 1847 లోని 20.

<u>సహభాగస్వామ్యపు పత్రము</u>:-

భాగస్వామ్యము (సంఖ్య 46) చూడుము.

24. ఎవరేని పట్టీకు అధికారిగాని అతని ఉత్తరువు ననుసరించి గాని సరియైన నకలు లేక ఉదాహృతిగా ధృవీకరించినదియు న్యాయస్థాన ఫీజుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న శాసనము క్రింద సుంకము విధించదగనదియు అయినట్టి నకలు లేక ఉదాహృతి--

*ఇప్పుడు భారత కాపీరైటు చట్టము, 1914 (1914 లోని 3) లోని సంబంధించిన నిబంధన చూడుము.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (i) మూల దస్తావేజు సుంకము విధింపదగనిదైనచో లేక విధింపదగిన సుంకము ఒక రూపాయికి మించనిచో | ఎనిమిది అణాలు |
| (ii) ఏదేని ఇతర సందర్భములో | ఒక రూపాయి |
| <u>మినహాయింపులు</u>:- | |
| (ఏ) ఏ కాగితము యొక్క నకలును ఏదేని పబ్లికు కార్యాలయములో గాని ఏదేని పబ్లికు ప్రయోజనము కొరకు గాని రికార్డు కొరకు తయారుచేయుటకు, లేక అందజేయుటకు ఒక పబ్లిక్ అధికారి శాసనము ద్వారా అభివ్యక్తముగా కోరబడినాడో అట్టి ఏదేని కాగితము యొక్క నకలు. | |
| (బీ) జననములు, బాప్టిజంలు, నామకరణములు, అంకితములు, వివాహములు, విడాకులు, మరణములు లేక ఖననములకు సంబంధించిన ఏదేని రిజిస్టరు యొక్క నకలు లేక దాని నుండి ఉదాహృతి. | |
| 25. సుంకము విధింపదగినదైయుండి, దాని విషయములో సరియైన సుంకము చెల్లించియున్న ఏదేని పత్రము యొక్క ఎదురు ప్రతి లేక ద్వితీయక ప్రతి,- | |
| (ఏ) మూల పత్రముపై విధించదగిన సుంకము ఒక రూపాయికి మించనిచో, | మూల పత్రముపై చెల్లించునట్లుగనే అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | ఒక రూపాయి |
| <u>మినహాయింపు</u>:- | |
| ఏదేని లీజు సుంకము నుండి మినహాయించినదైనప్పుడు, ఒక వ్యవసాయదారునికి మంజూరు చేసిన అట్టి లీజు యొక్క ఎదురు ప్రతి. | |
| 26. <u>కస్టమ్స్ బాండు</u>:- | |
| (ఏ) మొత్తము 1000 రూపాయలకు మించని యెడల | అట్టి మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలెనే అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | అయిదు రూపాయలు |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |
| 27. <u>డిబెంచరు</u>:- | |
| (తాకట్టు డిబెంచరు అయినను కాకున్నను) - | |
| (ఏ) పృష్ఠాంకనము ద్వారా గాని విడిగా అంతరణ పత్రము ద్వారా గాని అంతరణ చేయదగు విక్రయయోగ్య ప్రతిభూతి అయియుండి | |
| ఆ మొత్తము లేక విలువ రూ. 10లకు మించని యెడల | ఇరవై నయాపైసలు |
| అది రూ. 10లకు మించియుండి రూ. 50లకు మించని యెడల | నలభై నయాపైసలు |
| రూ. 50/-లకు మించి రూ. 100/-లకు మించనప్పుడు | డెబ్బయి అయిదు నయాపైసలు |
| రూ. 100/-లకు మించి రూ. 200/-లకు ,, | ఒక రూపాయి యాభై నయాపైసలు |
| రూ. 200/-లకు మించి రూ. 300/-లకు ,, | రెండు రూపాయల ఇరవై అయిదు నయాపైసలు |
| రూ. 300/-లకు మించి రూ. 400/-లకు ,, | మూడు రూపాయలు |
| రూ. 400/-లకు మించి రూ. 500/-లకు ,, | మూడు రూ. డెబ్బయి అయిదు నయాపైసలు |
| రూ. 500/-లకు మించి రూ. 600/-లకు ,, | నాలుగు రూపాయల యాభై నయాపైసలు |
| రూ. 600/-లకు మించి రూ. 700/-లకు ,, | అయిదు రూపాయల ఇరవై అయిదు నయాపైసలు |
| రూ. 700/-లకు మించి రూ. 800/-లకు ,, | ఆరు రూపాయలు |
| రూ. 800/-లకు మించి రూ. 900/-లకు ,, | ఆరు రూపాయల డెబ్బయి అయిదు నయాపైసలు |
| రూ. 900/-లకు మించి రూ. 1000/-లకు ,, | ఏడు రూపాయల యాభై నయాపైసలు |
| మరియు రూ. 1000/-లకు మించిన ప్రతి రూ. 500/-లకు దాని యొక్క భాగమునకు | మూడు రూపాయల డెబ్బయి అయిదు నయాపైసలు |
| (బీ) ఇచ్చివేయుట ద్వారా అంతరణ చేయదగు విక్రయ యోగ్య ప్రతిభూతి అయియుండి అట్టి డిబెంచరులో ఉగ్గడించినట్లుగా ప్రతిఫలము మొత్తము లేక విలువ రూ. 50/-లకు మించనియెడల | డెబ్బయి అయిదు నయాపైసలు |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| రూ. 50/-లకు మించి రూ. 100/-లకు మించనప్పుడు | ఒక రూపాయి యాభై నయాపైసలు |
| రూ. 100/-లకు మించి రూ. 200/-లకు ,, | మూడు రూపాయలు |
| రూ. 200/-లకు మించి రూ. 300/-లకు ,, | నాలుగు రూపాయల యాభై నయాపైసలు |
| రూ. 300/-లకు మించి రూ. 400/-లకు ,, | ఆరు రూపాయలు |
| రూ. 400/-లకు మించి రూ. 500/-లకు ,, | ఏడు రూపాయల యాభై నయాపైసలు |
| రూ. 500/-లకు మించి రూ. 600/-లకు ,, | తొమ్మిది రూపాయలు |
| రూ. 600/-లకు మించి రూ. 700/-లకు ,, | పది రూపాయల యాభై నయాపైసలు |
| రూ. 700/-లకు మించి రూ. 800/-లకు ,, | పన్నెండు రూపాయలు |
| రూ. 800/-లకు మించి రూ. 900/-లకు ,, | పదమూడు రూపాయల యాభై నయాపైసలు |
| రూ. 900/-లకు మించి రూ. 1000/-లకు ,, | పదిహేను రూపాయలు |
| మరియు రూ. 1000/-లకు మించిన ప్రతి రూ. 500/- లేక దాని యొక్క భాగమునకు | ఏడు రూపాయల యాభై నయాపైసలు |

విశదీకరణము:-

"డిబెంచరు" అను పదములో దానికి జతచేసిన ఏదేని వడ్డీ కూపన్లు చేరియుండును. అయితే అట్టి కూపన్ల మొత్తమును సుంకమును అంచనా వేయుటలో చేర్చరాదు.

మినహాయింపు:-

అప్పు తీసికొను ఒక నిగమిత కంపెనీ గాని ఇతర నిగమ నికాయము గాని, తగురీతి స్టాంపుగల రిజిస్ట్రీకృత తాకట్టు పత్రము క్రింద జారీ చేయబడనున్న డిబెంచర్ల పూర్తి మొత్తము విషయములో ఆ తాకట్టు పత్రపు నిబంధనల ప్రకారము డిబెంచర్లు జారీచేసి అప్పు తీసికొను ఆ కంపెనీ లేక నికాయము తద్వారా తమకున్న యావ దాస్తిని లేక అందులో భాగమును డిబెంచరుదారుల మేలు కొరకు ట్రస్టీలకు అప్పగించుచో ఆ డిబెంచరు:

అయితే, అట్లు జారీచేసిన డిబెంచర్లను పైన చెప్పిన తాకట్టుపత్రపు నిబంధనల ప్రకారము జారీచేసినట్లు వ్యక్తము చేయవలెను:

ఏదేని ట్రస్టు యొక్క ప్రత్యాఖ్యానము:- ట్రస్టు (సంఖ్య 64) చూడుము.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 28. సరుకుల విషయములో అందజేయు ఉత్తరువు (డెలివరీ ఆర్డరు) అనగా, ఏదేని డాకులో గాని ఓడ రేవులో గాని లేక అద్దె లేక కిరాయిపై సరుకులు నిలువ ఉంచబడెడి లేక డిపాజిటు చేయబడెడి ఏదేని గిడ్డంగిలో గాని లేక ఏదేని వార్ఫుపైన గాని ఉన్న ఏవేని సరుకులను పొందుటకు ఏ పత్రమునుబట్టి అందు పేర్కొనిన ఎవరేని వ్యక్తికి, లేక అతని అస్సైనీలకు లేక దాని ధారకునికి హక్కుకలుగునో అట్టి ఏదేని పత్రము,- అట్టి సరుకులను విక్రయించిన మీదట గాని వాటి స్వామ్యమును బదిలీ చేసిన మీదట గాని అట్టి సరుకుల సొంతదారుచే లేక అతని తరపున అట్టి పత్రముపై సంతకము చేయబడియుండి, అట్టి సరుకుల విలువ ఇరువది రూపాయలకు మించినప్పుడు. | ఒక అణా |
| <u>హక్కుమూల పత్రముల డిపాజిటు</u>:- | |
| హక్కుమూల పత్రముల డిపాజిటు కుదువకు లేక గిర్వీకి సంబంధించిన కరారు (సంఖ్య 6) చూడుము. | |
| <u>భాగస్వామ్య విఘటన</u>:- | |
| భాగస్వామ్యము (సంఖ్య 46) చూడుము. | |
| 29. విడాకుల పత్రము అనగా - ఎవరేని వ్యక్తి తన వివాహమును విచ్ఛేదము చేయునట్టి పత్రము. | ఒక రూపాయి |
| <u>డవరు పత్రము</u>:- సెటిల్మెంట్ (సంఖ్య 58) చూడుము. | |
| <u>ద్వితీయక ప్రతి</u>:- ఎదురు ప్రతి (సంఖ్య 25) చూడుము | |
| ఇండియన్ బార్ కౌన్సిలు యాక్టు, 1926 క్రింద లేక లెటర్స్ పేటెంట్‌చే గాని లేక న్యాయవాద వృత్తిదారుల చట్టము, 1884చే గాని ఉన్నత న్యాయస్థానమునకు ఒసగబడిన అధికారములను వినియోగించుచుగాని ఏదేని ఉన్నత న్యాయస్థానపు జాబితాలో ఒక అడ్వకేటుగా, వకీలుగా లేక అటార్నీగా నమోదు-- (1926 లోని 38.) (1884 లోని 9.) | |
| (ఏ) ఒక అడ్వకేటు లేక వకీలు విషయములో | అయిదు వందల రూపాయలు |
| (బీ) అటార్నీ విషయములో | రెండు వందల యాభై రూపాయలు |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| <u>మినహాయింపు</u>:- | |
| అంతకుపూర్వము ఒక ఉన్నత న్యాయస్థానపు జాబితాలో పేరు చేర్చబడియున్నప్పుడు, ఏదేని ఉన్నత న్యాయస్థానము యొక్క జాబితాలో ఒక అడ్వకేటు, వకీలు, లేక అటార్నీగా నమోదు. | |
| 31. ఆస్తి వినిమయ పత్రము. | అట్టి పత్రములో తెలిపిన వాటిలో అత్యధిక విలువగల ఆస్తి విలువకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| <u>ఉదాహృతి</u>:- నకలు (సంఖ్య 24) చూడుము. | |
| 32. అదనపు ప్రభార పత్రము - అనగా, తాకట్టు ఆస్తిపై అదనపు ప్రభారము మోపు ఏదేని పత్రము. | |
| (ఏ) మూల తాకట్టు అనుచ్ఛేదము అట్టి సంఖ్య 40 యొక్క ఖండము (ఏ)లో నిర్దేశించిన (అనగా స్వాధీనముతో కూడియున్న) వాటిలో నొకటి అయినప్పుడు. | అట్టి పత్రము ద్వారా ప్రతిభూతి కల్పించబడిన అదనపు ప్రభారము మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (బి) అట్టి తాకట్టు అనుచ్ఛేదము సంఖ్య 40 యొక్క ఖండము (బి)లో నిర్దేశించిన (అనగా స్వాధీనము లేని) వాటిలో ఒకటి అయినప్పుడు- | |
| (i) అదనపు ప్రభారము మోపు పత్రమును నిష్పాదించు సమయములో అట్టి పత్రము క్రింద ఆస్తిని స్వాధీనము చేసినచో, లేక స్వాధీనము చేయుటకు అంగీకరించినచో. | (మూలతాకట్టు మరియు ఇదివరకే మోపిన ఏదేని అదనపు ప్రభారముతోసహా) ప్రభారపు వెరశి మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము అట్టి మూలతాకట్టు మరియు అదనపు ప్రభారముపై ఇదివరకే చెల్లింపబడిన సుంకమును తగ్గించి. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (ii) అట్లు స్వాధీనము చేయనిచో, | అట్టి పత్రము ద్వారా ప్రతిభూతి కల్పించబడిన అరనపు ప్రతిఫలము మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |
| 33. సెటిల్మెంట్ * (సంఖ్య 58) లేక వీలునామా లేక అంతరణ (సంఖ్య 62) కానట్టి <u>దానపత్రము</u> | అట్టి పత్రములో తెలిపిన ఆస్తి విలువకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణపత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| కిరాయికిచ్చు కరారులు లేక సేవల కొరకైన కరారు - కరారు (సంఖ్య 5) చూడుము. | |
| 34. నష్టపూర్తి బాండు. | అంతే మొత్తమునకు ప్రతిభూతి బాండు (సంఖ్య 57) వలె అంతే సుంకము. |
| <u>ఇన్‌స్పెక్టర్‌షిప్ పత్రము, రాజీపత్రము</u>:- | |
| (సంఖ్య 22) చూడుము. | |
| <u>భీమా</u>:- భీమాపాలసీ (సంఖ్య 47) చూడుము. | |
| 35. అవర-లీజు లేక ఉప-లీజు లేక లీజు కిచ్చు, ఉపలీజుకిచ్చు ఏదేని కరారుతో సహా లీజు- | |
| (ఏ) అట్టి లీజు ద్వారా భాటకము (రెంటు) నియతము చేయబడి ప్రీమియము ఏదియు చెల్లింపబడనప్పుడు, లేక అందజేయబడనప్పుడు, | |
| (i) లీజు ఒక సంవత్సరము కంటే తక్కువ కాలావధికి ఉండునదిగా తాత్పర్యమగునపుడు, | అట్టి లీజు క్రింద చెల్లింపదగిన లేక అందజేయదగిన పూర్తి మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |
| (ii) లీజు ఒక సంవత్సరము కంటే తక్కువ కాకుండ, మూడు సంవత్సరములకు మించని కాలావధికి ఉండునదిగా తాత్పర్యమగునపుడు, | ఏర్పాటు చేసికొనిన సగటు వార్షిక భాటకము (రెంటు) మొత్తమునకు లేక విలువకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (iii) లీజు మూడు సంవత్సరములకు మించిన ఒక కాలావధికి అయినట్లు తాత్పర్య మగునపుడు, | ఏర్పాటు చేసికొనిన సగటు వార్షిక భాటకము (రెంటు) మొత్తము నకు లేక విలువకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (iv) లీజు ఏదేని నిశ్చితమైన కాలావధికి అయినట్లు తాత్పర్యము కానపుడు. | ఆ లీజు పది సంవత్సరముల కాలము కొనసాగుచో అట్టి మొదటి పది సంవత్సరములకు చెల్లింపబడు లేక అందజేయబడు సగటు వార్షిక భాటకము (రెంటు) మొత్తమునకు లేక విలువకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (v) లీజు శాశ్వతముగా ఉండునట్లు తాత్పర్యమగుచో, | లీజు మొదటి యాభై సంవత్స రములకు చెల్లింపబడు లేక అందజేయబడు రెంటుల పూర్తి మొత్తములో అయిదో వంతుకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (బీ) ఏదేని నజరానాకు, లేక ప్రీమియము నకు లేక అప్పుగా ఈయబడిన డబ్బుకు ఆ లీజు ఈయబడినయెడల మరియు భాటకము (రెంటు) ఏదియు ఏర్పాటు చేయబడనియెడల; | లీజులో తెలిపిన నజరానా, లేక ప్రీమియము లేక అప్పు మొత్తము లేక విలువకు సమాన మైన ప్రతిఫలమునకు హస్తాం తరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (సీ) ఏర్పాటు చేసికొనిన భాటకము (రెంటు) అదనముగా నజరానా, లేక ప్రీమియము, లేక అప్పుగా ఈయబడిన డబ్బుకు ఆ లీజు ఈయ బడినయెడల, | నజరానా, ప్రీమియము లేక అప్పు ఏదియు చెల్లింపబడనిచో లేక అందజేయబడనిచో అట్టి లీజుపై చెల్లింపదగియుండెడి సుంకమునకు అదనముగా లీజులో తెలిపిన నజరానా, లేక ప్రీమియము లేక అప్పు మొత్తము లేక విలువకు సమాన మగు ప్రతిఫలమునకు హస్తాం తరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| | అయితే ఏదేని సందర్భములో, లీజు కిచ్చుటకైన ఏదేని కరారుకు, లీజు విషయములో విలువనుబట్టి అవసరమైనట్టి స్టాంపు పెట్టబడియుండి ఆ తరువాత అట్టి కరారును పురస్కరించుకొని లీజు నిష్పాదింప బడినప్పుడు అట్టి లీజుపై సుంకము ఎనిమిది అణాలకు మించరాదు. |
| <u>మినహాయింపులు</u>:- | |
| (ఏ) ఏదేని నజరానా లేక ప్రీమియము చెల్లించ కుండ లేక అందజేయకుండ (ఆహారము గాని పానీయము గాని ఉత్పత్తిచేయుటకై చెట్లు లీజుకు తీసికొనుటతో సహా) ఒక వ్యవసాయ దారుని విషయములో మరియు వ్యవసాయ ప్రయోజనములకు నిష్పాదించిన లీజు,- ఒక నిశ్చితమైన కాలావధి వ్యక్తము చేయబడి, అట్టి కాలావధి ఒక సంవత్సరమునకు మించనప్పుడు, లేక ఏర్పాటు చేసికొనబడిన సగటు వార్షిక భాటకము (రెంటు) ఒక వంద రూపాయలకు మించనపుడు, | |
| 36. ఏదేని కంపెనీలో లేక ప్రతిపాదిత కంపెనీలో లేక ఏదేని కంపెనీ లేక ప్రతిపాదిత కంపెనీ తీసుకొనదలచిన ఏదేని అప్పు విషయములో షేర్ల (వాటాల) కేటాయింపు పత్రము. | రెండు అణాలు. |
| ధ్రువపత్రము లేక ఇతర దస్తావేజు (సంఖ్య 19) కూడ చూడుము. | |
| 37. <u>పరపతి పత్రము</u>:- అనగా అది ఎవరి పేర వ్రాయబడినదో ఆ వ్యక్తికి ఋణము ఇచ్చుటకు ఒక వ్యక్తి మరొకరికి ప్రాధికారము నొసగు ఏదేని పత్రము. | ఒక రూపాయి. |
| <u>హామీ పత్రము</u>:- కరారు (సంఖ్య 5) చూడుము. | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 38. లైసెన్సు పత్రము:- అనగా, ఋణదాతలు, నిర్దిష్ట కాలముపాటు తమ క్లెయిములను నిలిపివుంచి ఋణస్థుణ్ని అతని వివేచనానుసారము వర్తకము కొనసాగించుటకు అనుమతించవలెనని ఋణస్థుడు మరియు అతని ఋణదాతలకు మధ్య కుదుర్చుకొనబడిన ఏదేని కరారు. | పది రూపాయలు. |
| 1882 లోని 6. 39. కంపెనీ *సంస్థాపన పత్రము - | |
| (ఏ) (P) ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1882 యొక్క 37వ పరిచ్ఛేదము క్రింద అసోసియేషను - అనుచ్ఛేదములను జతచేసినప్పుడు; | పదిహేను రూపాయలు. |
| (బీ) అట్లు జత చేయనప్పుడు. | నలభై రూపాయలు. |
| మినహాయింపు:- | |
| లాభము కొరకు ఏర్పాటు చేయబడనిదై 1882 లోని 6. (P)ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1882 యొక్క 26వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని సంస్థాపన పత్రము. | |
| 40. హక్కుమూల పత్రములను డిపాజిటు చేయుటకు, కుదువ, గిర్వీకి (సంఖ్య 6) ఓడ తాకట్టు బాండు (బాటమరీ బాండు)కు (సంఖ్య 16) పంట తాకట్టుకు (సంఖ్య 41), ఓడ సరుకుల బాండు (రెస్పాన్‌డెన్షియా బాండు)కు (సంఖ్య 56) లేక ప్రతిభూతి బాండుకు (సంఖ్య 57)కు సంబంధించిన కరారు కానట్టి తాకట్టు పత్రము- | |
| (ఏ) తాకట్టుకర్త అట్టి పత్రములో చేర్చబడిన ఆస్తిని లేక ఆ ఆస్తిలో ఏదేని భాగమును స్వాధీనము చేసినపుడు లేక చేయుటకు కరారు చేసికొనినప్పుడు | అట్టి పత్రము ద్వారా ప్రతిభూతి కలిగించబడిన మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |

*మెమోరాండం ఆఫ్ అసోసియేషను.

(P) కంపెనీల చట్టము, 1956 (1956 లోని 1) లోని సంబంధించిన నిబంధనలను చూడవలెను.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము | |
|---|---|---|
| (బీ) పైన చెప్పబడినట్లు స్వాధీనము చేయబడనప్పుడు లేక చేయుటకు కరారు చేసికొననపుడు. | అట్టి పత్రము ద్వారా ప్రతిభూతి కల్పించబడిన మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. | |
| విశదీకరణము:- తాకట్టు పెట్టిన ఆస్తి యొక్క లేక అందలి భాగము యొక్క భాటకములను (రెంటులను) లీజు పైకమును వసూలు చేయుటకు తాకట్టుదారుకు ముక్త్యారు నామా ఇచ్చు తాకట్టుకర్త, ఈ అనుచ్ఛేదపు అర్థములో స్వాధీనము ఇచ్చినట్లుగ భావించవలెను. | | |
| (సీ) పార్శ్వక, లేక సహాయక లేక అదనపు లేక మారు ప్రతిభూతి అయియున్నపుడు, లేక పైన తెలిపిన ప్రయోజనమునకు అదనపు హామీగా ఉన్నపుడు, - మూల లేక ప్రాథమిక ప్రతిభూతికి తగురీతిగా స్టాంపు పెట్టబడి యున్నయెడల-- | | |
| రూ. 1000/-లకు మించని ప్రతిభూతి కల్పించబడిన ప్రతి పైకమునకు | ఎనిమిది అణాలు. | |
| రూ. 1000/-లకు మించి ప్రతిభూతి కల్పించబడిన ప్రతి రూ. 1000/-లకు లేక అందలి భాగమునకు. | ఎనిమిది అణాలు. | |
| మినహాయింపులు:- | | |
| (1) భూమి అభివృద్ధి అప్పుల చట్టము, 1883 లేక వ్యవసాయదారుల అప్పుల చట్టము, 1884 క్రింద అప్పులు తీసుకున్న వ్యక్తులు లేక వారి హామీదారులు అట్టి అప్పులు తిరిగి చెల్లింపబడుటకు ప్రతిభూతిగా నిష్పాదించి ఇచ్చిన పత్రములు. | | 1883 లోని 19.<br>1884 లోని 12. |
| (2) వినిమయ పత్రమునకు జతచేసిన తాకట్టు పత్రము. | | |
| 41. పంటను తాకట్టు పెట్టుకొని ఇచ్చిన అప్పు తిరిగి చెల్లింపబడుటకు ప్రతిభూతి కల్పించుటకైన కరారుకు సాక్ష్యముగా నుండు ఏదేని పత్రముతోసహా, పంట తాకట్టు, ఆ తాకట్టు పెట్టుకొన్నప్పుడు ఆ పంట ఉన్నను లేకున్నను సరే- | | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (ఏ) ఆ అప్పు ఆ పత్రము యొక్క తేదీ నుండి మూడు మాసములు దాటకుండ తిరిగి చెల్లించవలసినదైనపుడు– | |
| రూ. 200/–లకు మించని ప్రతిభూతి కల్పించబడిన ప్రతి ప్రైకమునకు | ఒక అణా |
| రూ. 200/–లకు మించి ప్రతిభూతి కల్పించబడిన ప్రతి రూ. 200/–లకు లేక అందలి భాగమునకు | ఒక అణా |
| (బీ) ఆ అప్పు, ఆ పత్రము యొక్క తేదీ నుండి మూడు మాసములు దాటిన తరువాత, కాని పదునెనిమిది మాసములు దాటకుండా తిరిగి చెల్లించవలసినదైనపుడు– | |
| రూ. 100/–లకు మించని ప్రతిభూతి కల్పించబడిన ప్రతి ప్రైకమునకు | రెండు అణాలు |
| రూ. 100/–లకు మించి ప్రతిభూతి కల్పించబడిన ప్రతి రూ. 100/–లకు లేక అందలి భాగమునకు. | రెండు అణాలు |
| 42. నోటరీ సంబంధ కార్యము:– అనగా ఆక్షేప ధ్రువీకరణ (సంఖ్య 50) కానట్టియు, తన పదవీ కర్తవ్య నిర్వహణలో ఒక నోటరీ పబ్లికుగాని నోటరీ పబ్లికుగా శాసనసమ్మతముగా వ్యవహరించు ఎవరేని ఇతర వ్యక్తి గాని రూపొందించినట్టిది లేక సంతకము చేసినట్టిదియు అయినట్టి ఏదేని పత్రము, పృష్ఠాంకనము, టిప్పణి (నోటు) సాక్ష్యాంకనము, ధ్రువపత్రము, లేక నమోదు. | ఒక రూపాయి |
| వినిమయపత్రము, లేక ప్రామిసరీ నోటు యొక్క ఆక్షేప ధ్రువీకరణ, (సంఖ్య 50) కూడ చూడుము. | |
| 43. ఒక బ్రోకరు, లేక ఏజెంటు తన యాజమాని బాపతున చేసిన ఈ క్రింద తెలిపిన వాటి కొనుగోలు లేక విక్రయమును తెలియజేయుచు అట్టి యజమానికి పంపిన టిప్పణి (నోటు) లేక జ్ఞాపన:– | |
| (ఏ) ఇరువది రూపాయలకు మించిన విలువగల ఏవేని సరుకులు. | రెండు అణాలు |
| (బీ) ఇరువది రూపాయలకు మించిన విలువగల ఏదేని స్టాకు లేక విక్రయయోగ్య ప్రతిభూతి. | స్టాకు లేక ప్రతిభూతి విలువ యొక్క ప్రతి రూ. 10,000 లకు లేక అందలి భాగమునకు పది రూపాయల గరిష్ఠ పరిమితికిలోబడి. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|

44· ఓడ మాస్టరుచే ప్రొటెస్టు టిప్పణి (నోటు)

| | |
|---|---|
| ఓడ మాస్టరుచే "ప్రొటెస్టు" (సంఖ్య 51) కూడా చూడుము· | ఎనిమిది అణాలు |

డబ్బు చెల్లింపునకు ఆదేశము:-

వినిమయ పత్రము (సంఖ్య 13) చూడుము·

45· పంపకపు పత్రము:-

| | |
|---|---|
| (పరిచ్ఛేదము 2 (15) ద్వారా నిర్వచింపబడినట్లుగా)· | ఆస్తియొక్క వేరుచేయబడిన వాటా లేక వాటాల విలువ యొక్క మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము· |

గమనిక:- ఆస్తి పంపకము చేయబడిన తరువాత మిగిలి యున్న అన్నిటికంటె పెద్ద వాటాను (సమాన విలువగలవి మరియు ఇతర వాటాలలో దేనికంటెను చిన్నవికానివి రెండు లేక అంతకెక్కువ వాటాలున్నచో అట్టి సమాన వాటాలలో ఒక దానిని) దాని నుండి మిగిలిన వాటాలను వేరుచేసి నదిగా భావించవలెను·

అయితే ఎల్లప్పుడును--

(ఏ) ఆస్తిని వేరువేరు భాగములుగా విభజించుటకు కరారును కలిగియున్న పంపకపు పత్రము నిష్పాదింపబడి, అట్టి కరారు ననుసరించి పంపకము చేయబడినపుడు, అట్టి పంపకము జరుగు పత్రముపై విధింపదగు సుంకములో, మొదటి పత్రము విషయములో చెల్లించిన సుంకము మొత్తమును తగ్గించవలెను· కాని, అది ఎనిమిది అణాలకు తక్కువ కాకూడదు·

(బీ) భూమిని రెవెన్యూ సెటిల్మెంట్పై ముప్పది సంవత్సరములకు మించని కాలావధిపాటు పూర్తి శిస్తు చెల్లించుచుండి కలిగియున్నయెడల, సుంకము నిమిత్తము విలువను వార్షిక శిస్తుకు అయిదు రెట్లకు మించకుండా లెక్కకట్టవలెను·

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము | |
|---|---|---|
| (సి) పంపకము జరుపుటకు ఏదేని రెవెన్యూ ప్రాధికారి, లేక ఏదేని సివిలు న్యాయస్థానము చేసిన అంతిమ ఉత్తరువు లేక పంపకము జరుపవలెనని ఆదేశించుచు ఒక మధ్యవర్తి ఇచ్చిన అధినిర్ణయము పంపకపు పత్రమునకు కావలసిన స్టాంపు కలిగియుండి, ఆ తరువాత అట్టి ఉత్తరువు లేక అధినిర్ణయము ననుసరించి పంపకపు పత్రమును నిష్పాదించినయెడల, అట్టి పత్రముపై సుంకము ఎనిమిది అణాలకు మించరాదు. | | |
| 46. ఏ. భాగస్వామ్య పత్రము:- | | |
| (ఏ) భాగస్వామ్యము మూలధనము రూపాయలు 500 లకు మించనప్పుడు. | రెండు రూపాయల ఎనిమిది అణాలు | |
| (బి) ఏదేని ఇతర సందర్భములో | పది రూపాయలు | |
| బి. భాగస్వామ్య విఘటన:- | అయిదు రూపాయలు | |
| కుదువ లేక గిర్వీ:- | | |
| హక్కుమూల పత్రములను డిపాజిటు చేయుటకు, కుదువ లేక గిర్వీపెట్టుటకు సంబంధించిన కరారు (సంఖ్య 6) చూడుము. | | |
| 47. భీమా పాలసీ:- | | |
| ఏ-సముద్ర భీమా (7వ పరిచ్ఛేదము చూడుము). | ఒక ప్రతిలో వ్రాయబడినచో | రెండు ప్రతులలో వ్రాయబడినచో ప్రతి భాగమునకు |
| (1) ఏదేని సముద్ర ప్రయాణము కొరకు లేక అట్టి ప్రయాణముపై- | | |
| (i) ప్రీమియము లేక ప్రతిఫలము, పాలసీ ద్వారా భీమాచేసిన మొత్తములో ఎనిమిదవ వంతు రేటుకు మించనప్పుడు, | పది నయా పైసలు | అయిదు నయా పైసలు |
| (ii) ఏదేని ఇతర సందర్భములో, పాలసీచే భీమా చేయబడిన ప్రతి పూర్తి ఒక వెయ్యి అయిదు వందల రూపాయల పైకమునకు మరియు ఒక వెయ్యి అయిదు వందల రూపాయల యొక్క ఏదేని భాగమునకు | పది నయా పైసలు | అయిదు నయా పైసలు |
| (2) నియతకాలము కొరకైన పాలసీ- | | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము | |
|---|---|---|
| (iii) పాలసీచే భీమా చేయబడిన ప్రతి పూర్తి ఒక వెయ్యి రూపాయల మైకమునకు మరియు ఒక వెయ్యి రూపాయల యొక్క ఏదేని భాగమునకు- | | |
| ఆరు మాసములకు మించని ఏదేని కాలమునకు భీమా చేయబడినయెడల. | పదిహేను నయా పైసలు | పది నయా పైసలు |
| ఆరు మాసములకు మించి, పన్నెండు మాసములకు మించని ఏదేని కాలమునకు భీమా చేయబడినయెడల. | ఇరవై అయిదు నయాపైసలు | పదిహేను నయాపైసలు |
| బీ-అగ్నిప్రమాద భీమా మరియు ఈ అనుచ్ఛేదములో వేరొకచోట చేర్చబడకుండి, సరుకులు, వాణిజ్య సరుకులు, వ్యక్తిగత వస్తువులు, పంటలు మరియు ఇతర ఆస్తికి వర్తించునదై అవి పోయినపుడు లేక వాటికి చెరుపు వాటిల్లినపుడు పరిహారమునిచ్చు ఇతర రకముల భీమా- | | |
| (1) మూల పాలసీ విషయములో- | | |
| (i) భీమాచేసిన మైకము రూ. 5000 లకు మించనప్పుడు. | యాభై నయాపైసలు | |
| (ii) ఏదేని ఇతర సందర్భములో | ఒక రూపాయి | |
| మరియు. | | |
| (2) మూల పాలసీని నవీకరించిన మీదట ఏదేని ప్రీమియమ్ చెల్లింపునకు ఇచ్చిన ప్రతి రసీదు విషయములో. | సంఖ్య 53 క్రింద విధించదగిన మొత్తము ఏదైన ఉన్నచో, అట్టి మొత్తమునకు అదనముగా, మూలపాలసీ విషయములో చెల్లింపదగు సుంకములో సగము. | |
| సీ. <u>దుర్ఘటన మరియు అనారోగ్య భీమా-</u> | | |
| (ఏ) రైలు దుర్ఘటన భీమా, ఒక వైపు ప్రయాణమునకు మాత్రము చెల్లేడిది. | పది నయాపైసలు. | |
| <u>మినహాయింపు:-</u> | | |
| ఏదేని రైల్వేలో మధ్యమ తరగతి లేక మూడవ తరగతిలో ప్రయాణించు ప్రయాణీకుడికి జారీ చేయబడినప్పుడు. | | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము | |
|---|---|---|
| (బీ) ఏదేని ఇతర సందర్భములో – ఏదేని ఒకే దుర్ఘటన లేక అనారోగ్యము విషయములో చెల్లించవలసియుండు గరిష్ఠ మొత్తము కొరకు, అట్టి మొత్తము రూ. 1000లకు మించనియెడల, మరియు అట్టి మొత్తము రూ. 1000లకు మించినప్పుడు, ప్రతి రూ. 1000లకు లేక అందలి భాగమునకు, | పదిహేను నయాపైసలు. అయితే, దుర్ఘటన వలన సంభవించు మరణమునకైన భీమాపాలసీ విషయములో రూ. 1000/-ల మొత్తమునకు చెల్లింపదగు వార్షిక ప్రీమియము రూ. 2.50కి మించనపుడు అట్టి పత్రముపై సుంకము దాని క్రింద చెల్లింపదగియుండు గరిష్ఠం మొత్తము యొక్క ప్రతి రూ. 1000లకు లేక అందలి భాగమునకు పది పైసలు ఉండును. | |
| సీసీ. భీమాకర్తచే లేక అతని క్రింద పనిలో పెట్టబడిన కార్మికులకు దుర్ఘటనల బాబతున హాని పరిహారము చెల్లించు బాధ్యత విషయములో లేక కార్మికుల నష్ట 1923 లోని 8. పరిహార చట్టము, 1923 క్రింద నష్ట పరిహారము చెల్లించు బాధ్యత విషయములో, నష్టపూర్తి కొరకైన భీమా ప్రీమియముగా చెల్లించవలసిన ప్రతి రూ. 100లకు లేక అందలి భాగమునకు. | పది నయాపైసలు. | |
| డీ. ఈ అనుచ్ఛేదము యొక్క భాగము ఈలో వివరింపబడినట్టి ఒక పునర్ భీమా తప్ప జీవిత భీమా, లేక సామూహిక భీమా లేక నిర్దిష్టముగా నిబంధన చేయబడని ఇతర భీమా. | ఒక ప్రతిలో వ్రాయబడినచో | రెండు ప్రతులలో వ్రాయబడిన ప్రతి భాగమునకు |
| (i) రూ. 250లకు మించని భీమా చేసిన ప్రతి పైకమునకు | పదిహేను నయా పైసలు | పది నయా పైసలు |
| (ii) రూ. 250లకు మించి, రూ. 500లకు మించని భీమా చేసిన ప్రతి పైకమునకు | ఇరవై అయిదు నయాపైసలు | పదిహేను నయా పైసలు |
| (iii) రూ. 500లకు మించి, రూ. 1000లకు మించని మరియు ప్రతి రూ. 1000లకు లేక రూ. 1000లకు మించిన అందలి భాగమునకు. | నలభై నయా పైసలు | ఇరవై నయా పైసలు |

| పత్రము విసరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |
| | <u>గమనిక</u>:- ఒక సామూహిక భీమా పాలసీని నవీకరించినందున లేక వేరు విధముగా మార్పు చేసినందున భీమా పైకము, అంతకు పూర్వము స్టాంపు సుంకము చెల్లించి భీమాచేసిన పైకమును మించినచో, అట్టి అదనపు భీమా పైకమునకు సరియైన స్టాంపు పెట్టవలసి యుండును. |
| <u>మినహాయింపు</u>:-<br><br>కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రాధికారము క్రింద జారీచేసిన తపాలా జీవితభీమా నియమావళి ననుసరించి తపాలా కార్యాలయముల డైరెక్టర్ జనరల్ ఇచ్చిన జీవితభీమా పాలసీలు. | |
| ఈ. ఈ అనుచ్ఛేదము యొక్క విభాగము 'ఏ'లో లేక విభాగము 'బీ'లో నిర్దేశించి నటువంటి పాలసీని ఇచ్చిన ఒక భీమా కంపెనీచే, మూల భీమా ద్వారా భీమా చేయబడిన పైకములో ఒక నిశ్చిత భాగము చెల్లింపు విషయములో నష్టపూర్తి లేక హామీగా మరొక కంపెనీతో పునర్భీమా. | పది పైసలకు తక్కువ కాకుండా ఒక రూపాయికి మించకుండా, మూల భీమా విషయములో చెల్లించదగు సుంకములో నాలుగవ వంతు. అయితే, చెల్లించదగు సుంకము వెరశి మొత్తము అయిదు పైసల గుణిజము కానిచో, వెరశి మొత్తమును తర్వాతి అయిదు నయాపైసల గుణిజమునకు పెంచవలెను. |
| <u>సాధారణ మినహాయింపు</u>:-<br><br>లెటర్ ఆఫ్ కవర్, లేక భీమా పాలసీ జారీ చేయుటకు వచన బంధము;<br><br>అయితే, అట్టి పాలసీ కొరకు ఈ చట్టము ద్వారా విహితపరచిన స్టాంపు అట్టి లెటరుకు లేక వచన బంధమునకు పెట్టబడియున్ననే, తప్ప, దాని క్రింద ఏమియు క్లెయిము చేయదగి యుండదు, మరియు దానిలో పేర్కొనిన పాలసీని ఇచ్చివేయుటకు బలవంత పెట్టుటకై తప్ప, ఏ ప్రయోజనమునకు గాని దానిని ఉపయోగించు టకు వీలుండదు. | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 48. పరోక్షి (సంఖ్య 52) కానట్టి పరిచ్ఛేదము 2(21) ద్వారా నిర్వచింపబడిన ముక్త్యార్‌నామా— | |
| (ఏ) ఒకే వ్యవహారమునకు సంబంధించి, కేవలము ఒకటి లేక అంతకెక్కువ దస్తావేజులను రిజిస్టరు చేయించుటకు మాత్రమే లేక ఒకటి లేక ఎక్కువ అట్టి దస్తావేజుల నిష్పాదనమును ఒప్పుకొనుటకు నిష్పాదింపబడినదైనప్పుడు; | ఎనిమిది అణాలు |
| (బీ) ప్రెసిడెన్సీ లఘువ్యాజ్య న్యాయస్థాన చట్టము, 1882 లోని 5. 1882 క్రింద దావాలు లేక చర్యలలో కావలసియున్నప్పుడు | ఎనిమిది అణాలు |
| (సీ) ఖండము (ఏ)లో పేర్కొనిన కేసుకానట్టి ఒకే వ్యవహారములో వ్యవహరించుటకు ఒక వ్యక్తికి లేక అంతకెక్కువ మంది వ్యక్తులకు ప్రాధికారము నొసగునదైనప్పుడు, | ఒక రూపాయి |
| (డీ) ఒకటి కంటె ఎక్కువ వ్యవహారములలో గాని సాధారణముగా గాని సంయుక్తముగా లేక విడివిడిగా వ్యవహరించుటకు అయిదుగురుకి మించకుండ వ్యక్తులకు ప్రాధికారము నొసగునదైనప్పుడు; | అయిదు రూపాయలు |
| (ఈ) ఒకటి కంటె ఎక్కువ వ్యవహారములలో గాని సాధారణముగా గాని సంయుక్తముగా లేక విడివిడిగా వ్యవహరించుటకు అయిదుగురికి మించి పది మందికి మించకుండ వ్యక్తులకు ప్రాధికారము నొసగునదైనప్పుడు, | పది రూపాయలు |
| (యఫ్) ప్రతిఫలమునకు ఈయబడి ఏదేని స్థిరాస్తిని విక్రయించుటకు అటార్నీకి ప్రాధికారము నొసగునదైనపుడు, | ప్రతిఫలపు మొత్తమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (జీ) ఏదేని ఇతర సందర్భములో | ప్రాధికారమొసగబడిన ఒక్కొక్క వ్యక్తికి ఒక రూపాయి. |

<u>గమనిక</u>:— "రిజిస్టరు చేయుట" అను పదబంధములో, *ఇండియన్ రిజిస్ట్రేషన్ యాక్టు, 1877 క్రింద రిజిస్టరు చేయుటకు ఆనుషంగికమైన ప్రతి పని చేరియుండును.

1877 లోని 3.

*రిజిస్ట్రీకరణ చట్టము, 1908 (1908లో 16) లోని సంబంధించిన నిబంధనలు చూడవలెను.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| విశదీకరణము:- ఈ అనుచ్ఛేదము నిమిత్తము ఒకే ఫర్మకు చెందియున్న ఒకరి కంటె ఎక్కువ మంది వ్యక్తులను, ఒకే వ్యక్తిగా భావించవలెను. | |
| 49. పరిచ్ఛేదము 2 (22)లో నిర్వచింపబడిన ప్రామిసరీ నోటు | |
| (ఏ) అడిగిన వెంటనే చెల్లించవలసినదైనపుడు, | |
| (i) మొత్తము లేక విలువ రూ. 250 లకు మించనపుడు, | పది నయాపైసలు |
| (ii) మొత్తము లేక విలువ రూ. 250 లకు మించి, రూ. 1000 లకు మించనపుడు | పదిహేను నయాపైసలు |
| (iii) ఏదేని ఇతర సందర్భములో | ఇరవై అయిదు నయాపైసలు |
| (బీ) అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లింపవలసినదైనపుడు. | అడిగిన వెంటనే కాకుండ అన్యథా చెల్లింపవలసిన మొత్తమునకే వినిమయ పత్రము (సంఖ్య 13) వలె అంతే సుంకము. |
| 50. వినిమయపత్రము లేక ప్రామిసరీనోటు యొక్క ఆక్షేప ధ్రువీకరణ:- అనగా ఒక వినిమయ పత్రము లేక ప్రామిసరీ నోటు అనాదరణను సాక్ష్యాంకితము చేయుచు నోటరీ పబ్లికు గాని శాసనసమ్మతముగా నోటరీ పబ్లికుగా వ్యవహరించు ఇతర వ్యక్తిగాని వ్రాతమూలకముగా చేసిన ఏదేని ప్రఖ్యానము. | ఒక రూపాయి |
| 51. ఒక ఓడ మాస్టరుచే "ప్రొటెస్టు":-అనగా నష్టములను సర్దుబాటు చేయు లేక సగటులను లెక్కించు దృష్టిలో, అతడు వ్రాసినట్టి ఆ ఓడ ప్రయాణపు వివరములు గల ఏదేని ప్రఖ్యానము, మరియు ఓడలోనికి సరుకులను ఎక్కించనందుకు దాని నుండి సరుకులను దించినందుకు ఓడ కిరాయిదారు (చార్టరరు)కు లేక సరుకు రవాణాదారుకు (కన్‌సైనీకి) విరుద్ధముగా అతడు వ్రాతమూలకముగా చేసిన ఏదేని ప్రఖ్యానము, అట్టి ప్రఖ్యానమును ఒక నోటరీ పబ్లికు గాని శాసనసమ్మతముగా నోటరీ పబ్లికుగా వ్యవహరించు ఇతర వ్యక్తి గాని సాక్ష్యాంకితము చేసినపుడు లేక ధ్రువీకరించినపుడు. ఓడ మాస్టరుచే "ప్రొటెస్టు" టిప్పణి (నోటు) (సంఖ్య 44) కూడా చూడుము. | ఒక రూపాయి |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 52. ఏదేని జిల్లా లేక స్థానిక బోర్డు లేక పురపాలక కమీషనర్ల నికాయపు సభ్యుల ఏదేని ఒక ఎన్నికలో లేక (ఏ) దేని స్టాకు లేక నిధులు, షేర్లు (వాటాలు)గా విభజించబడి, అంతరణ చేయదగినదిగా ఉన్నవో లేక అంతరణ చేయదగనవిగా ఉన్నవో అట్టి నిగమిత కంపెనీ లేక ఇతర నిగమనికాయము యొక్క (బీ) ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ లేక (సీ) ఏదేని సంస్థ యొక్క ప్రొప్రయిటర్ల సభ్యుల లేక దాని నిధుల అభిదాయకుల యొక్క ఏదేని ఒక సమావేశములో వోటు చేయుటకు ఎవరేని వ్యక్తికి అధికారమిచ్చు పరోక్షి. | పదిహేను నయాపైసలు |
| 53. ఇరవై రూపాయలకు మించిన మొత్తపు ఏదేని డబ్బుకై లేక ఇరువై రూపాయలకు మించిన విలువగల ఇతర ఆస్తికై పరిచ్ఛేదము 2 (23)లో నిర్వచించినట్లు రసీదు. | పది నయాపైసలు |

<u>మినహాయింపులు</u>:–

(ఏ) తగురీతి స్టాంపుగల ఏదేని పత్రము లేక 3వ పరిచ్ఛేదమునకు గల వినాయింపు క్రింద మినహాయించ బడిన ఏదేని పత్రము (ప్రభుత్వము తరఫున నిష్పాదింప బడిన పత్రము) లేక అడిగిన వెంటనే చెల్లింపవలసిన ఏదేని చెక్కు, లేక వినిమయపత్రముపై పృష్ఠాంకనము చేయ బడినదై, లేక అందు ఉన్నదై, అందు అభివ్యక్తము చేయబడిన ప్రతిఫలపు డబ్బు ముట్టినదని లేక దాని ద్వారా ప్రతిభూతి కల్పించబడిన ఏదేని అసలు డబ్బు, వడ్డీ లేక వార్షికము లేక ఇతర నియతకాలిక చెల్లింపు ముట్టినదని తెలుపు రసీదు;

(బీ) ప్రతిఫలము లేకుండా చెల్లించిన ఏదేని డబ్బు కొరకు ఇచ్చిన రసీదు;

(సీ) ప్రభుత్వ శిస్తు నిర్ధారణ చేయబడిన భూమి బాబతున, లేక 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము ఉండిన మద్రాసు, బొంబాయి మరియు ఆంధ్ర రాజ్యములలో ఇనామ్ భూముల బాబతున రైతు చెల్లించిన మక్తా కొరకు ఇచ్చిన రసీదు;

(డీ) భారత సైనిక, నౌకా లేక వైమానిక బలము లకు చెందిన నాన్ కమీషన్డ్ లేక పెట్టీ ఆఫీసర్లు, సైనికులు, నావికులు, వైమానికులు లేక రౌతు పోలీసు కానిస్టేబుళ్ళ వేతనము, లేక బత్తెముల కొరకు ఇచ్చిన రసీదు;

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |

(ఈ) కుటుంబ ధ్రువపత్రముల ధారకులు ఇచ్చిన రసీదు – ఆ రసీదులో చేరియున్న పైకము ఎవరి వేతనము, లేక బత్యేముల నుండి కేటాయించబడినదో ఆ వ్యక్తి పైన తెలిపిన బలములలో దేనికైనను చెందిన ఒక నాన్ కమీషన్డ్ లేక పెట్టీ ఆఫీసరు, సైనికుడు, నావికుడు, లేక వైమానికుడుగా అట్టి హోదాలో పనిచేయుచున్న వ్యక్తి అయిన సందర్భములలో,

(యఫ్) అట్టి నాన్‌కమీషన్డ్ లేక పెట్టీ ఆఫీసర్లు, సైనికులు, నావికులు లేక వైమానికులుగా తమ సేవ లక్కై పింఛను లేక బత్యేములు పొందుచుండి, ఏదేని ఇతర హోదాలో ప్రభుత్వ సేవలో పని చేయుచుండనట్టి వ్యక్త్యులు అట్టి పింఛను లేక బత్యేముల కొరకు ఇచ్చిన రసీదు;

(జీ) తాను వసూలు చేసిన భూమి శిస్తు లేక పన్ను లకై గ్రామాణి (హెడ్‌మన్) లేక లంబార్‌దారు ఇచ్చిన రసీదు;

(హెచ్) ఎవరేని బాంకర్ వద్ద డిపాజిట్ చేయబడి, లెక్క చెప్పవలసియున్న డబ్బు లేక డబ్బుకైన ప్రతిభూతుల కొరకు ఈయబడిన రసీదు:

అయితే, అది లెక్క చెప్పబడవలసిన వ్యక్తి కానట్టి ఎవరేని వ్యక్తి నుండి లేక అట్టి వ్యక్తి చేవ్రాలునుబట్టి పొందబడినదని అభివ్యక్తము చేయబడియుండరాదు:

అయితే, ఇంకను ఏదేని నిగమిత కంపెనీ, లేక ఇతర నిగమనికాయము, లేక అట్టి ప్రతిపాదిత, లేక ఉదిష్ట కంపెనీ లేక నికాయము యొక్క లేక అందలి షేర్ల (వాటా) కేటాయింపు పత్రము బాబతున లేక అట్టి పత్రముపై లేక ఏదేని స్క్రిప్ట్ లేక (పేరు) (వాటా)కు సంబంధించి చెల్లించవలెనని కోరబడిన డబ్బు గురించి, లేక విక్రయ యోగ్య ప్రతిభూతి అయినట్టి డిబెంచరు గురించి చెల్లించిన లేక డిపాజిటు చేసిన ఏదేని పైకమునకైన రసీదుకు లేక అట్టి పైకము ముట్టినట్లు తెలుపు పత్రమునకు ఈ మినహాయింపు విస్తరించదు.

భీమా పాలసీ (సంఖ్య 47 బీ (2)) కూడ చూడుము.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
| --- | --- |
| 54. <u>తాకట్టు ఆస్తిని తిరిగి హస్తాంతరణము చేయుట</u>. | |
| (ఏ) ఎంత ప్రతిఫలమునకు ఆస్తి తాకట్టు పెట్టబడినదో అది రూ. 1000లకు మించనిచో, | తిరిగి హస్తాంతరణము చేయు పత్రములో ప్రతిఫలపు మొత్తము నకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | పది రూపాయలు. |
| 55. <u>నిర్మోచన పత్రము</u>:- అనగా, (పరిచ్ఛేదము 23-ఏ ద్వారా నిబంధింపబడిన నిర్మోచన కానట్టి) పత్రమైయుండి తద్వారా ఎవరేని వ్యక్తి ఇతర వ్యక్తిపై లేక ఏదేని నిర్దిష్ట ఆస్తిపై ఏదేని క్లెయిమును వదులుకొనునట్టి ఏదేని పత్రము- | |
| (ఏ) క్లెయిము మొత్తము లేక విలువ రూ. 1000 లకు మించనిచో | నిర్మోచన పత్రములో తెలిపినట్టి మొత్తము లేక విలువకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | అయిదు రూపాయలు. |
| 56. <u>ఓడ సరుకుల బాండు (రెస్పాన్‌డెన్షియా బాండు)</u>:- అనగా, ఒక ఓడపైకి ఎక్కించిన లేక ఎక్కించబడనున్న సరుకుపై తీసికొనిన అప్పుకు ప్రతిభూతి కల్పించుచు తిరిగి చెల్లించుటను గమ్యస్థానమైన రేవుకు సరుకు చేరుటపై ఆధారపడియుండునట్లు చేయు ఏదేని పత్రము. | ప్రతిభూతి కల్పించిన అప్పు మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |
| ఏదేని ట్రస్టు లేక వ్యవస్థాపన (సెటిల్‌మెంటు) యొక్క ప్రతిసంహరణ సెటిల్మెంటు (సంఖ్య 58) ట్రస్టు (సంఖ్య 64) చూడుము. | |
| 57. ఏదేని పదవిని తగురీతిగా నిర్వహించుటకై ప్రతిభూతిగా గాని అట్టి పదవి మూలముగా అందిన డబ్బు, లేక ఇతర ఆస్తి గురించిన లెక్క చెప్పుటకు గాని నిష్పాదించిన లేక ఒక కాంట్రాక్టు తగురీతిగా నిర్వహింపబడునని హామీగా నిష్పాదించిన ప్రతిభూతి బాండు లేక తాకట్టు పత్రము- | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (ఏ) ప్రతిభూతి కల్పించబడిన మొత్తము రూ. 1000 లకు మించనప్పుడు | ప్రతిభూతి కల్పించబడిన మొత్తమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | అయిదు రూపాయలు |

<u>మినహాయింపులు</u>:-

ఈ క్రింద తెలిపిన బాండు, లేక ఇతర పత్రము:-

(ఏ) బెంగాల్ ఇరిగేషన్ యాక్టు, 1876 లోని 99వ పరిచ్ఛేదము ననుసరించి రూపొందించబడిన నియమావళి క్రింద నామనిర్దేశితులైన గ్రామాణీలు (హెడ్‌మన్లు) ఆ చట్టము క్రింద తమ కర్తవ్యములను తగురీతిగా నిర్వర్తించుటకై నిష్పాదించినది; 1876 లోని 3వ బెంగాలు చట్టము.

(బీ) ఒక ధార్మిక ఔషధాలయము లేక ఆస్పత్రి లేక ప్రజోపయోగమైన ఏదేని ఇతర ఉద్దేశము కొరకు ప్రైవేటు చందాల నుండి లభించు స్థానిక రాబడి ప్రతి మాసము ఒక నిర్దిష్ట మొత్తమునకు తక్కువ కాకుండు నని హామీ ఇచ్చుటకు ఎవరేని వ్యక్తి నిష్పాదించినది;

(సీ) బొంబాయి ఇరిగేషను యాక్టు, 1879 యొక్క 70వ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వము చేసిన నియమావళి యొక్క సంఖ్య 36-ఏ క్రింద నిష్పాదించినది: 1879 లోని 5వ బొంబాయి చట్టము.

(డీ) భూమి అభివృద్ధి అప్పుల చట్టము, 1883 క్రింద లేక వ్యవసాయదారుల అప్పుల చట్టము, 1884 క్రింద అప్పు తీసుకున్న వ్యక్తులు లేక, అట్టి అప్పులు తిరిగి చెల్లించబడుటకు ప్రతిభూతిగా వారి హామీదారులు నిష్పాదించినది; 1883 లోని 19 1884 లోని 12

(ఈ) ఏదేని పదవిని తగురీతిగా నిర్వహించుటకై లేక అట్టి పదవి మూలముగా అందిన డబ్బు లేక ఇతర ఆస్తి గురించి తగిన లెక్క చెప్పుటకై ప్రతిభూతి కల్పించుటకు గాను ప్రభుత్వ అధికారులు లేక వారి హామీదారులు నిష్పాదించినది.

58. <u>వ్యవస్థాపన (సెటిల్మెంటు)</u>:-

| | పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|---|
| | 58. <u>వ్యవస్థాపన (సెటిల్మెంటు)</u>:- | |
| | ఏ. (డవరు పత్రముతో సహా) వ్యవస్థాపన (సెటిల్మెంటు) పత్రము. | అట్టి వ్యవస్థాపన (సెటిల్మెంటు) పత్రములో తెలిపినట్లు వ్యవస్థాపితమైన (సెటిల్‌చేసిన) ఆస్తి మొత్తము లేక విలువకు సమానమైన పైకమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము.<br><br>అయితే, వ్యవస్థాపన (సెటిల్ చేయుట)కైన కరారుకు వ్యవస్థాపన (సెటిల్మెంటు) పత్రమునకు కావలసిన స్టాంపు వేయబడియుండి ఆ తరువాత అట్టి కరారు ననుసరించి, వ్యవస్థాపన (సెటిల్మెంటు) పత్రము నిష్పాదింపబడినయెడల, అట్టి పత్రముపై సుంకము ఎనిమిది అణాలకు మించరాదు. |
| | <u>మినహాయింపు</u>:-<br><br>(ఏ) మహమ్మదీయుల మధ్య వివాహము జరిగినపుడు నిష్పాదింపబడిన డవరు పత్రము.<br><br>x x x x x x x | |
| | బీ. వ్యవస్థాపన (సెటిల్మెంటు) ప్రతిసంహరణ. | ప్రతిసంహరణ పత్రములో తెలిపిన సంబంధిత ఆస్తి మొత్తము లేక విలువకు సమానమైన పైకము కొరకు బాండు (సంఖ్య 15) వలె అంతే (సుంకము) కాని పది రూపాయలకు మించకుండ. |
| | ట్రస్టు (సంఖ్య 64) కూడ చూడుము. | |
| 1882 లోని 6. | 59. *ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1882 క్రింద బేరరుకు జారీచేయబడిన షేరు వారంట్లు. | వారెంటులో నిర్దిష్టపరచిన షేర్లలో పేర్కొనిన మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23)పై చెల్లింపదగిన దానిలో ఒకటిన్నర రెట్లు సుంకము. |

*కంపెనీల చట్టము, 1956 (1956 లోని 1) లోని సంబంధించిన నిబంధనలు చూడవలెను.

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|

<u>మినహాయింపు</u>:-

ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1882 యొక్క 30వ పరిచ్ఛేదము ననుసరించి, ఏదేని కంపెనీచే జారీ చేయ బడినదై, ఆ సుంకము యొక్క రాజీ మొత్తముగా ఈ క్రింద తెలిపినంత మొత్తము స్టాంపు-రెవెన్యూ కలెక్టరుకు చెల్లించిన మీదట మాత్రమే అమలుకలిగియుండు షేరు వారెంటు:- 1882 లోని 6.

(ఏ) కంపెనీ యొక్క మొత్తము అభిదత్త (సబ్ స్క్రైబు) మూలధనములో ఒకటిన్నర శాతము, లేక

(బీ) సదరు సుంకమును లేక రాజీ మొత్తమును పూర్తిగా చెల్లించినట్టి ఏదేని కంపెనీ, ఆ తరువాత దాని అభిదత్త మూలధనమునకు అదనముగా జారీచేసినచో, అట్లు జారీచేసిన అదనపు మూలధనములో ఒకటిన్నర శాతము.

స్క్రిప్టు సర్టిఫికెటు (సంఖ్య 19) చూడుము.

| | |
|---|---|
| 60. ఏదేని జలయానముపైనున్న సరుకులను రవాణా చేయుట కొరకైన లేక అందుకు సంబంధించిన ఓడ రవాణా ఆదేశము. | ఒక అణా |
| 61. <u>లీజు అభ్యర్పణ</u>:- | |
| (ఏ) లీజుపై విధించదగిన సుంకము అయిదు రూపాయలకు మించనప్పుడు. | లీజుపై విధించదగిన సుంకము. |
| (బీ) ఏదేని ఇతర సందర్భములో | అయిదు రూపాయలు |

<u>మినహాయింపు</u>:-

లీజు యొక్క అభ్యర్పణ, అట్టి లీజు సుంకము నుండి మినహాయింపబడినప్పుడు,

62. <u>అంతరణ</u>:-

(ప్రతిఫల సహితమైనదైనను ప్రతిఫలరహితమైన దైనను)-

| | |
|---|---|
| (ఏ) నిగమిత కంపెనీలోగాని ఇతర నిగమనికాయ ములో గాని షేర్ల (వాటాల) అంతరణ. | షేరు (వాటా) విలువ యొక్క ప్రతి వంద రూపాయలకు లేక అందలి భాగమునకు ఇరువది అయిదు నయాపైసలు. |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| (బీ) 8వ పరిచ్ఛేదములో నిబంధింపబడిన డిబెంచర్లు తప్ప, విక్రయయోగ్య ప్రతిభూతులైనట్టి డిబెంచర్ల అంతరణ ఆ డిబెంచరు సుంకమునకు లోనైనదైనను కాకున్నను సరే. | డిబెంచరు యొక్క ముద్రిత మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణ పత్రము (సంఖ్య 23)పై చెల్లింపదగు సుంకములో సగము. |
| (సీ) ఒక బాండు, తాకట్టు పత్రము లేక భీమాపాలసీ ద్వారా ప్రతిభూతి కల్పించబడిన ఏదేని హితము యొక్క అంతరణ. | |
| (i) అట్టి బాండు, తాకట్టు పత్రము లేక పాలసీపై సుంకము అయిదు రూపాయలకు మించనిచో | అట్టి బాండు, తాకట్టు పత్రము లేక భీమాపాలసీపై విధించదగిన సుంకము. |
| (ii) ఏదేని ఇతర సందర్భములో | అయిదు రూపాయలు |
| (డీ) అడ్మినిస్ట్రేటర్ జనరల్స్ యాక్టు, 1874 లోని 2. 1874 లోని 31వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ఆస్తి అంతరణ. | పది రూపాయలు |
| (ఈ) ఒక ట్రస్టీ నుండి మరియొక ట్రస్టీకి లేక ఒక ట్రస్టీ నుండి హితాధికారికి ఏదేని ట్రస్టు ఆస్తి యొక్క ప్రతిఫలరహితమైన అంతరణ. | అయిదు రూపాయలు లేక ఈ అనుచ్ఛేదములో (ఏ) నుండి (సీ) వరకు గల ఖండముల క్రింద విధించదగిన అంతకంటె తక్కువ మొత్తము. |
| <u>మినహాయింపులు</u>:- | |
| పృష్ఠాంకనము ద్వారా ఈ క్రింది వాటి అంతరణలు-- | |
| (ఏ) వినిమయ పత్రము, చెక్కు లేక ప్రామిసరీనోటు; | |
| (బీ) వహనపత్రము, అందజేయు ఉత్తరువు, సరుకుల వారంటు, లేక సరుకులపై హక్కు కలిగించు వాణిజ్యపరమైన ఇతర దస్తావేజు; | |
| (సీ) భీమా పాలసీ | |
| (డీ) కేంద్ర ప్రభుత్వపు ప్రతిభూతులు. 8వ పరిచ్ఛేదము కూడ చూడుము. | |

| పత్రము వివరణ | సరియైన స్టాంపు సుంకము |
|---|---|
| 63. అవర-లీజు ద్వారా కాక, హస్తాంతరణము ద్వారా లీజు యొక్క అంతరణ. | అంతరణకైన ప్రతిఫలపు మొత్తమునకు సమానమైన ప్రతిఫలమునకు హస్తాంతరణము (సంఖ్య 23) వలె అంతే సుంకము. |
| <u>మినహాయింపు</u>:- సుంకము నుండి మినహాయించిన ఏదేని లీజు అంతరణ. | |
| 64. <u>ట్రస్టు</u>:- | |
| (ఏ) ఒక వీలునామా కాకుండా ఏదేని వ్రాత ద్వారా చేయబడినప్పుడు ఏదేని ఆస్తి యొక్క లేక ఆస్తికి సంబంధించిన ట్రస్టు ప్రఖ్యానము. | పత్రములో తెలిపిన సంబంధించిన ఆస్తి మొత్తమునకు లేక విలువకు సమానమైన పైకమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము కాని పదునైదు రూపాయలకు మించకుండ. |
| (బీ) ఒక వీలునామా కానట్టి పత్రము ద్వారా చేయబడినప్పుడు, ఏదేని ఆస్తి యొక్క లేక ఆస్తికి సంబంధించిన ట్రస్టు ప్రతిసంహరణము.<br>సెటిల్మెంటు (సంఖ్య 58) కూడా చూడుము. | పత్రములో తెలిపిన సంబంధించిన ఆస్తి మొత్తము, లేక విలువకు సమానమైన పైకమునకు బాండు (సంఖ్య 15) వలె అంతే సుంకము, కాని పది రూపాయలకు మించకుండ. |
| <u>మదింపు</u>:- ధర నిర్ణయము (సంఖ్య 8) చూడుము.<br><u>వకీలు</u>:- వకీలుగా నమోదు (సంఖ్య 30) చూడుము. | |
| 65. సరుకుల కొరకు వారెంటు – అనగా, ఏదేని డాకు, గిడ్డంగి లేక వార్ఫ్‌లో లేక దానిపైన ఉన్న ఏవేని సరుకుల స్వామ్యమునకు దానిలో పేర్కొనిన వ్యక్తికి, లేక అతని అస్సైనీలకు లేక దాని ధార్మికునికి గల హక్కుమూలమునకు సాక్ష్యముగా నుండు ఏదైన పత్రము, అట్టి పత్రము ఆ సరుకులు ఎవరి అభిరక్షలో నున్నవో ఆ వ్యక్తిచే లేక అతని తరఫున సంతకము చేయబడినదై లేక ధ్రువీకరించబడినదైయుండవలెను. | నాలుగు అణాలు. |

అనుసూచి 2 – (రద్దయిన అనుశాసనములు) రద్దుచేయు మరియు సవరించు చట్టము, 1914 (1914 లోని 10వ చట్టము) లోని 3వ పరిచ్ఛేదము మరియు అనుసూచి 2 ద్వారా రద్దు చేయబడినది.